

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 289 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, జనవరి,23, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..

- ఆ..ఉద్యోగులందరినీసెలవుపై వెళ్లిపోవాలని ఆదేశాలు!
- ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందిని సెలవుపై వెళ్లిపోవాలని ఉత్తర్వులు
- త్వరలోనే ఆ.. ఉద్యోగులందరికీ లేఆఫ్‌లు..!



న్యూఢిల్లీ, జనవరి,22: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్(డీఈఐ) సిబ్బంది అందరినీ సెల వుపైవెళ్లిపోవాలని ఉత్తర్వులు జారీచేశారు.ఇది అమ ల్లోకి వస్తుందని తెలిపారు. త్వరలోనే వారందరికీ లేఆఫ్‌లు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.5 గంట ల్లోగావారందరినీ వేతనంతో కూడిన సెలవుపై పం పించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందా యి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా పూర్తిగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. శిక్షణకార్యాక్రమాలను తక్షణమే ముగించాలని ఏజె న్సీలకు సూచించారు. ఈవిభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా క్యాన్సిల్ చేయాలని ఆదేశించారు. దీంతో ఇప్పటికే కొన్నివెబ్ సై ట్లను అధికారులు తొలగించారు. కాగా, ట్రంప్ రెండోసా రి అధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పలు షాకింగ్ నిర్ణ యాలు తీసుకున్న విషయం తెలిసిందే.

## హైటెక్ సిటీలో హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్

**కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని రేవంత్‌ని కోరిన హెచ్‌సీఎల్ టెక్ సీఈవో..**

- దావోస్‌లో రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో భేటీ
- హైటెక్ సిటీలో కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తోన్న హెచ్‌సీఎల్ టెక్
- ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను కోరిన గ్లోబల్ సీఈవో





న్యూఢిల్లీ, జనవరి, 22 : హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో నిర్మిస్తోన్న తమ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ విజయ్ కుమార్ కోరారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎంతో ఆయనభేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు,అధికారులు పాల్గొన్నారు. హైటెక్ సిటీలో 3.2 లక్షల చదరపు అడుగుల్లో హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్‌ను నిర్వహిస్తోంది. ఈ కొత్త క్యాంపస్ నిర్మాణంతో 5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను వారు కోరారు. తెలంగాణలో హెచ్‌సీఎల్ టెక్ సంస్థ తన సేవలను విస్తరించడాన్ని సీఎం స్వాగతించారు.



### తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి...

హైదరాబాద్‌లో రూ.10వేల కోట్లభారీ పెట్టుబడికి 'కంట్రోల్ ఎస్' ముందుకు వచ్చింది. 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదిరింది. దీంతో తెలంగాణలో 3,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశముంది. మంత్రి శ్రీధర్ బాబు, 'కంట్రోల్ ఎస్' సీఈవో శ్రీధర్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ డేటా సెంటర్ రాష్ట్రంలో మరో మైలురాయి కానుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## తెలంగాణ హైకోర్టుకు నలుగురు అడిషనల్ జడ్జిలు

- నలుగురు అదనపు జడ్జిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ
- జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ రేణుక, జస్టిస్ నర్సింగ్ రావు, జస్టిస్ మధుసూదన్ నియామకం
- నలుగురు శుక్రవారం బాధ్యతలు తీసుకునే అవకాశం...



హైదరాబాద్, జనవరి,22, తెలంగాణ పత్రిక : తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయ మూర్తులు నియమితులయ్యారు. వీరిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచే శారు. జస్టిస్ తిరుమల దేవివచ్చే ఏడాది జూన్1 వరకు, జస్టిస్ రేణుకయార, జస్టిస్‌నర్సింగ్ రావునందికొండ, జస్టిస్ మధుసూదన్ రావుహైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా రెండేళ్ల పాటుకొ నసాగుతారని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు నలుగురు శుక్రవారం బాధ్యత లు తీసుకునే అవకా శం ఉంది. మరోవైపు హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సు జోయ్ పాల్ నియమితులైన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ నేతల బెదిరింపులతో గ్రామసభలు






- ఇవి గ్రామసభలా... ఖాకీల క్యాంప్‌లా.. ?: కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలయిందన్న కేటీఆర్
- కాంగ్రెస్ నేతల బెదిరింపులతో గ్రామసభలు నిర్వహించారన్న కేటీఆర్
- పోలీసుల పహారాలో గ్రామాలను నింపేశారని మండిపాటు

హైదరాబాద్,జనవరి,22, తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదల యిందని ఆయన అన్నారు. గ్యారెంటీల గారడీపై జనగర్జన షురూ అయిందని... అసమర్థ ముఖ్యమంత్రి అసలు స్వరూపం బట్టబయలైందని చెప్పారు. ఇక కాలయాపనతో కాలం సాగదని... అటెన్షన్ డైవర్షన్ ఏమాత్రం చెల్లదని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. "ఈ దరఖాస్తుల దందా నడవదు. ఈ ఆగ్రహ జ్వాల ఇక ఆగదు. నమ్మించి చేసిన నయవంచనకు నాలుగు కోట్ల సమాజం ఊరుకోదు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు గ్రామ సభలు అట్టుడికాయి. ఇవి గ్రామసభలా... ఖాకీల క్యాంప్‌లా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులతో గ్రామసభలు నిర్వహించారని కేటీఆర్ మండిప డ్డారు. పోలీసు పహారాలో గ్రామాల ను నింపేసి గ్రామసభలను నిర్వహిం చారని దుయ్యబట్టారు. 'మీరు చెప్పిన ప్రజా పాలన ఇదా? మీరు చెప్పిన ఇందిరమ్మ పాలన ఇదా? అని ప్రశ్నించారు. పోలీసుల నడుమ.. ఆంక్షల నడుమ.. పథకాలకు అర్హుల గుర్తింపట' అంటూ ఎద్దేవా చేశారు. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అనే విధంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు.

## తుర్కియే హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 76 మంది మృతి

- తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఘటన
- ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భవనంపై నుంచి దూకి కొందరి మృతి
- స్కూళ్లకు శీతాకాల సెలవులు కావడంతో .. కిక్కిరిసిన హోటల్
- ప్రమాద సమయంలో హోటల్‌లో 238 మంది
- ఘటనకు కారణమైన వారు తప్పించుకోలేరన్న మంత్రి



వాయవ్య తుర్కియే,జనవరి, 22: తుర్కియే (టర్కీ)లోని ఓ12 అంతస్తుల హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 76మంది మృతి చెందారు. ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భవనంపై నుంచి దూకి కొందరు ప్రాణాలు కోల్పోయారు. వాయవ్య తుర్కియేలోని పాప్యులర్ స్కీరిసార్ట్‌లోని హోటల్‌లో జరిగిందీ ఘటన. బోలుప్రావిన్స్ కొరొగ్లు పర్వత ప్రాంతాల్లోని కర్తల్‌కయ వద్దనున్న రిసార్టులోని గ్రాండ్ కర్తాల్ హోటల్‌లో నిన్న తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. స్కూళ్లకు శీతాకాల సెలవులు కావడంతో పర్యాటకులతో హోటళ్లు కిక్కిరిసిపోయాయి. ఈ కారణంగానే మృతుల సంఖ్య భారీగా ఉందని తుర్కియే అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి అలీ యెర్లికయే తెలిపారు. ఈ ఘటనతో తమ హృదయాలు బద్దలయ్యాయని, ఘటనకు కారణమైన వారు తప్పించుకోలేరని హెచ్చరించారు.
పైఅంతస్తుల్లో ఒక్కసారిగా గందరగోళం ఏర్పడిందని,కొందరు దుప్పట్లు ఉపయోగించి కిందికి దిగే ందుకు ప్రయత్నించారని హోటల్ మూడో అంతస్తులో ఉన్న పర్యాటకుడు యెల్కోవన్ తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన 76 మందిని గుర్తించామని,
45 మృతదేహాలను వారి బంధువులకు అప్పగించామని మంత్రి తెలిపారు. ప్రమాద సమయంలో హో టల్‌లో 238 మంది ఉన్నారు. తెల్లవారుజా మున 3.27గంటలకు ప్రమాదం సంభవిస్తే 4.15 గంటలకు అగ్నిమాపక సిబ్బంది హోటల్‌కు చేరుకున్నారు. ఈలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది..

## స్థానిక సంస్థల ఎన్నికలపై తప్పుడు ప్రచారం..!

## మరో మూడు నెలలు ఆగాల్సిందేనా..?

(తెలంగాణ పత్రిక బ్యూరో ) జనవరి22: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఫిబ్రవరిలో నోటిఫికేషన్ వెలువడుతుందనే తప్పుడు ప్రచారం అని తెలుస్తోంది. రిజర్వేషన్ ప్రతిపాదికన ఈ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.అలాగే మార్చిలో విద్యార్థుల పరీక్షలు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ లేదా మే నెలలో ఎన్నికలు జరిపించాలని రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

**మరో మూడు నెలలకు వాయిదా..?**

ఈ మేరకు పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహించబోతున్నట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. జనవరి 26 నుంచి అన్ని పథకాలు అమలు చేసి బరిలోకి దిగాలని రేవంత్ సర్కార్ భావిస్తోందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జోరందుకుంది. కానీ మరోవైపు దావోస్ పర్యటనలో ఉన్న రేవంత్ తిరిగి రాష్ట్రానికి వచ్చేలోపు కుల గణనకు సంబంధించి పూర్తి నివేదిక అధికారులు తయారు చేసి అందించనున్నారు. ఆ తర్వాత నివేదికను సీఎం రేవంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టులో సమర్పించనున్నారు. కోర్టు నివేదికను పూర్తిగా పరిశీలించి చట్టపరమైన చిక్కులున్నట్లు వెల్లడిస్తే వాటిని సవరించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి రిజర్వేషన్ ప్రతిపాదికన స్థానిక సంస్థల ఎన్నికలకు చట్టబద్ధత కల్పించనున్నారు.
ఇదంతా జరగాలంటే కనీసం నెల రోజులకు





పైగానే సమయం పట్టనుంది.
ఈలోగా మార్చిలో విద్యార్థుల పరీక్షల తేదీలు రానున్నాయి. టీచర్లు బీజీ కానుండగా ఎలక్షన్స్ ఓటింగ్ కోసం స్కూల్స్ సెలవు ఉండాల్సిన పరిస్థితి. ఇదంతా పరిగణలోకి తీసుకుంటే ఏప్రిల్ లేదా మే నెలలోనే అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## అందం తెచ్చిన ఇబ్బంది..!

**తల్లిదండ్రుల ఊహించని డెసిషన్..**

(తెలంగాణ పత్రిక బ్యూరో ) జనవరి22: ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు జనాలు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన ఈ మహా కుంభమేళా జనవరి 13 నుండి ఫిబ్రవరి26 వరకు 45రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేం దుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు పెద్దఎత్తున ఉత్తరప్రదేశ్‌కు తరలివస్తున్నారు. నిత్యంకోట్లాది మంది పాల్గొం టున్న ఈ కుంభమేళాకు సంబంధించిన ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. కొన్ని రోజులుగా మహా కుంభమేళాలో దండలు అమ్ముకుంటున్న ఓ అమ్మాయి స్పెషల్ అట్రాక్షన్ అయిన సంగతి తెలిసిందే. కాటుక పెట్టిన తేనె కళ్లు,డస్కీ స్కిన్‌తో అందరి చూపును ఆకర్షించింది. సహజ సౌందర్యంతో లక్షలాది మందిని ఫిదా చేస్తున్న ఆ అమ్మాయి పేరు మోనాలిసా. ఇంకేముందు చేతిలో ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు ఆ అమ్మాయి ఫోటోస్,వీడియోస్ తీస్తూ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. కానీ ఆమె అందమే ఆమెకు ఇబ్బందిగా మారింది. మహా కుంభమేళాలో దండలు అమ్మి తన తల్లిదండ్రులకు సాయంగా ఉండాలని వచ్చిన ఆ యువతిని నిత్యం ఫోటోస్, వీడియోస్ అంటూ తెగ ఇబ్బందిపెడుతున్నారు. తనకు ఎదురవుతున్న ఇబ్బందికర పరిస్థితిని ఆ యువతి చిరునవ్వుతోనే ఎదుర్కొంది. కానీ సోషల్ మీడియా ప్రచారం తన వృత్తికి ఇబ్బందిగా మారింది. దండలు అమ్మడానికి వీలులేకుండా పదుల సంఖ్యలో జనాలు ఆమె చుట్టూ చేరివీడియోస్, ఫోటోస్ తీస్తూ ఆమెను ఇబ్బందిపెట్టారు. దీంతో ఆ యువతి ముఖం కనిపించకుండా మాస్క్,క్యాప్ జాకెట్ వేసుకుని దండలు అమ్మడానికి ప్రయత్నించింది. అయినప్పటికీ ఆమె ఫోటోస్ తీయడానికి జనాలు ప్రయత్నిస్తూనే ఉన్నారు. దీంతో ఆమె తల్లిదండ్రులు మోనాలిసాను మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని తమ ఇంటికి పంపించారు. మోనాలిసాను దండలు అమ్మకుండా ఇంటికి పంపడంతో తమకు ఆర్థికంగా నష్టమే ఉంటుందని,అయినా చాలా మంది తమను ఇబ్బందిపెడుతున్నారని మోనాలిసా కుటుంబ సభ్యులు వాపోతున్నారు. అయితే కుంభమేళాలో మోనాలిసా కోసం యూట్యూబర్‌లు ఇంటర్వ్యూలు అంటూ ఆమెను వెతుకుతూనే ఉన్నారు.దీంతో మోనాలిసాను తన తండ్రి ఇంటికి పంపించినట్లు సమాచారం.



# ఉపాధి హామీ పథకం అంతా ఇష్టరాజ్యం !

- ప్రభుత్వ పథకాలు బంధు ప్రీతులకేనా ?-ఆత్మీయ భరోసా అంతా ఇంత అన్యాయమా !
- ఏళ్ల తరబడి ఉపాధి హామీ పనులు చేసిన ఫలితం శూన్యం ? బాధితులు
- కొందరు అధికార బంధువులకు ఆత్మీయ భరోసా మంజూరు- ప్రభుత్వం నిబంధనలను బేఖాతరు చేసిన యంత్రాంగం- ఆత్మీయ భరోసా ఎంపిక ప్రక్రియ మండల స్థాయి? జిల్లా స్థాయి ?
- ఎవరికి వారే యమునా తీరన్నట్లు అధికారులు- అసలు నిబంధనం నేటికీ తెలపని గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులు- అయ్యా జిల్లా కలెక్టర్ గారు ఈ అన్యాయం ఆపరు.




**అశ్వరావుపేట జనవరి 22. (తెలంగాణ పత్రిక)**రాష్ట్రంలో కరువును నిర్మూలించుట కొరకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఇటువంటి ఉపాధి హామీ పథకం కేవలం గ్రామాలలో నిరుపేదలు ఊర్లో వలసలు మొదలవడంతో వాటిని దృష్టిలో పెట్టుకొని కరువును నిర్మూలించుటకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేసింది ఈ పథకంలోని ముఖ్యంగా వలస కూలీల ఆకలి తీర్చేందుకు తోపాటు ఎస్సీ ఎస్టీ ఉపకులాల సంబంధించి భూములను అభివృద్ధి జరిగే విధంగా క్రమేపి విధివిధానాలను మార్చుకుంటూ తీసుకువచ్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇటువంటి ఉపాధి హామీ పనులను అనేక మార్పులు తీసుకురావడంతో పాటు పళ్ళతోటల పెంపకానికి సైతం ఉపాధి హామీ పథకంలో చేర్చడంతో రాష్ట్రంలో చాలా మంది ప్రజలు అనేక రకాల భూములు అభివృద్ధిలోకి చేరాయి. అటువంటి ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పని దినాలను కల్పించి కుటుంబ సభ్యుల్లో పూర్తిచేయాలని నిబంధనలను సైతం అమలు చేసింది. ఇటువంటి పథకాలు కొందరు నిరుపేద కుటుంబాలను వెలుగునింపాయని ఏ గ్రామానికి వెళ్లి ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సిబ్బందిని అడిగితే తెలుస్తుంది ఇటువంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆదర్శ రైతు భరోసా పథకంతో సంవత్సరానికి 12000 రూపాయలను మంజూరు చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బహిర్గంగా తెలపడంతో అప్పటికే ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అధికార యంత్రాంగం గ్రామాలలోని అధికారుల బంధువులు రాజకీయ వారసులకు ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేసే విధంగా అధికారులు పాములు కదిపినట్లు విశ్వసనీయ సమాచారం

**ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ఉద్దేశం ఏమిటి**

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకుగాను వ్యవసాయ యోగమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరానికి 6000 చొప్పున రెండో విడుదలగా 12000 రూపాయలు చొప్పున భూభారతి పోస్టల్ లోని నమోదైన వ్యవసాయ యోగమైన భూమికి మాత్రమే రైతు భరోసా కల్పిస్తుందని అలాగే ఇల్లు, కాలనీ ఇల్లుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేసిన భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్లు రప్పలు గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా ఉన్న వాటికి ఇందిరమ్మ ఆదర్శ రైతు భరోసా పథకం వర్తిస్తుంది.

**ఇటువంటి పథకానికి అర్హత ఏమి ఉండాలి**

జిల్లా యంత్రాంగం మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2022-23, 23- 24 సంవత్సరంలో పనులను కొనసాగించిన నిరుపేద కుటుంబాల దంపతులు 100 రోజులు లో భాగంగా 20 రోజుల నుండి 30 రోజుల వేరకు ఉపాధి హామీ పనులు కొనసాగించినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆదర్శ రైతు పథకం నికి అర్హులన్నట్లు అధికార యంత్రం తెలుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వీటితోపాటు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం జారీచేసిన జాబు కార్డు అలాగే భూములు కూడా కలిగి ఉంటేనే అర్హులుగా అధికారులు తెలుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.




అధికారుల బంధువులకే పథకాల

గ్రామాల నుండి జిల్లా స్థాయి పరిధి వరకు మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని కొందరు అధికారులకు సంబంధించిన బంధువులు ఉపాధి హామీ పనులలో కొనసాగుతున్నట్లు తెలుస్తుంది ఇటువంటి సందర్భంలో అధికారి యంత్రాంగం వారికి ఎటువంటి అర్హత లేకపోయినప్పటికీ బంధువుల ప్రీతితో పేర్లు నమోదు చేయించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం కింద 12 వేల రూపాయలను అందిస్తున్నట్లు తెలుస్తుంది నిజానికి ఏళ్ల తరబడి ఉపాధి హామీ పథకంలో పనులు జరుగుతున్న నిరుపేద కుటుంబాలకు ఇటువంటి పథకాలు అందటం లేదని కూడా గ్రామాలలో భారీ స్థాయిలో ప్రచారాలు సైతం కొనసాగుతున్నాయి ఇటువంటి పథకాలకు ఇప్పటికే కొందరు అధికారులతోనూ మరియు ప్రజా ప్రతినిధులతో వారి లాభం కోసం భారీ స్థాయిలో మంతనాలు జిల్లాస్థాయిలో జరిపిస్తున్నట్లు తెలుస్తుంది.

**ఏడాదికి 12,000 పథకంపై రాబందుల డేగ కన్ను**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఇప్పటికే రాజకీయం ముాడు వడిపోయింది కొందరు ప్రజాప్రతినిధులకు అతి సన్నిహితంగా ఉంటున్న నాయకులు ఇప్పటికే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులకు బంధువుల పేర్లను పంపించినట్లు తెలుస్తుంది అసలైన ఉపాధి హామీ పనులకు వెళ్లే నిరుపేద కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తించట్లేదని ఉపాధి హామీ పనులు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు పనులకు వెళ్ళిన వారికి ఎందుకు ఈ పథకం వర్తించలేదు తెలియటం లేదని కొందరు బడా బడా భూస్వాములకు మాత్రం పథకాన్ని వర్తించే విధంగా పేర్లు ప్రతిపాదన చేశారని కర్మాగారాల్లో పనిచేస్తున్న వారికి సైతం వచ్చాయే తప్ప వంద రోజులు పూర్తి చేసిన అసలైన కూలీలకు మాత్రం ఎందుకు వర్తించలేదు తెలియని పరిస్థితిలో ఉన్నట్లు గ్రామాలలో భారీ స్థాయిలో విమర్శలు చోటు చేసుకుంటున్నాయి

ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి సంవత్సరానికి 12,000 ప్రవేశపెట్టిన పథకానికి అసలైన అర్హులను గుర్తించే విధంగా యంత్రాంగం పని చేయాలని ఇప్పుడు పని చేస్తున్న అధికారులు కాసులకు కక్కుర్తి పడి రికార్డులో తప్పుడు ధృవీకరణ పత్రాలను చేసి నమోదు కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని వీటికి సుస్థి పలికే విధంగా జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అధికారులపై నిఘా పెట్టాలని అశ్వరావుపేట పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు విషయంపై అశ్వరావుపేట మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో రామచంద్రరావు చర వాణి ద్వారా వివరణ కోరగా ఎలాంటి తప్పులు జరగటకు అవకాశం లేదని గతం సంవత్సరంలో మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో 100 రోజుల్లో భాగంగా 20 రోజులు పూర్తి చేసిన వ్యక్తులను మాత్రం ప్రభుత్వం గుర్తించిందని వాటి ద్వారానే సర్వే నిర్వహిస్తున్నామని తెలపడం జరిగింది

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో

**"సే నో టు డ్రగ్స్" కార్యక్రమం విజయవంతం**

**-ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ క ఇంచార్జి ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి జనవరి 22(తెలంగాణ పత్రిక):**యువతకు మాదకద్రవ్యాల వినియోగం ప్రభావాలపై అవగాహన కల్పించి, డ్రగ్స్ లాంటి సమస్యలపై సమాజాన్ని ఏకం చెయ్యడం మనందరి బాధ్యత అన్నారు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. యువత తమ జీవితం, భవిష్యత్తు పట్ల బాధ్యత కలిగి ఉండాలని, డ్రగ్స్ వంటి మోజును పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను సమాజం ఉమ్మడిగా ఎదుర్కోవాలి అని అభిప్రాయపడ్డారు..విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్‌ను పూర్తిగా నిరాకరించాలి అనే నినాదం చేస్తూ, ప్రతిజ్ఞను ఎమ్మెల్యే చేపించారు..ప్రతిజ్ఞలో యువత తాము డ్రగ్స్‌కు నో చెప్పి, తమ జీవితాన్ని సకారాత్మక మార్గంలో నడిపించేందుకు సిద్ధమని అంగీకరించారు..పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. యువత దేశానికి మూలస్తంభం అని, వారిపై డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల ప్రభావం పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా మాత్రమే సురక్షిత సమాజం నెలకొంటుందని, విద్యా సంస్థలు మరియు కుటుంబాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. డ్రగ్స్‌కు నో చెప్పండి, జీవితానికి అవును చెప్పండి'' అనే నినాదాన్ని అనుసరిస్తూ యువతకు స్ఫూర్తినిచ్చారు..యువత సృజనాత్మకతను ప్రోత్సహించే కార్యక్రమాలు, స్పోర్ట్స్, ఆర్ట్స్ వంటి అంశాలను ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.. కిరాణా షాపు అవతారాలు ఎత్తి బెల్ట్ షాపులు తెరుస్తున్నారని, వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వాటి కట్టడికి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు..ప్రతిజ్ఞ లో ప్రతిపాదించిన విషయాలు...డ్రగ్స్‌ను పూర్తిగా నిరాకరించడం.డ్రగ్స్ పై అవగాహన కల్పించడం, తద్వారా ఇతరులను చైతన్యవంతం చేయడం.సమాజాన్ని డ్రగ్స్ నుంచి రక్షించేందుకు అధికారులకు సహకరించడం.తాము డ్రగ్స్‌కు బలవకుండా శ్రేయస్సుతో ముందుకు సాగడం.ఈ కార్యక్రమం ద్వారా, పాలకుర్తి నియోజకవర్గంలో డ్రగ్స్






వ్యతిరేక ఉద్యమం మరింత బలపడిందని చెప్పవచ్చు.యువత డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పూర్తిగా అవగాహనతో ఉండాలని, నైతికత, విలువలు కలిగి సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా ఎదగాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు, వివిధ మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు, వివిధ మండల యువజన అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు



**మఠంపల్లి, జనవరి 23,(తెలంగాణ పత్రిక)**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించటమే ప్రభుత్వ ఉద్దేశమని మఠంపల్లి మండల అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా లో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రవినాయక్,మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాలోతు బాబు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రవి నాయక్, మాజీ సర్పంచ్ లు కిషన్ నాయక్ అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి..

**- ప్రభుత్వానికి డెడ్లైన్ విధించిన దళిత బంధు సాధన సమితి:**

**- హుజురాబాద్ దళిత బంధు నిధుల సాధన సభలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్**

**- హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొలుగూరి సురేష్**

హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 5వ తారీఖు లోపు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత బంధు బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో లబ్ధిదారులు వేల మంది లబ్దారులతో బాధితులతో కలిసి చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని కోగిల మహేష్ కొలుగూరి సురేష్ హెచ్చరించారు... హుజరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణంలో దళిత బంధు బాధితుల సమావేశంలో పాల్గొన్న కోకిల మహేష్ గత 13 నెలలుగా శాంతియుత మార్గంలో నూతన ప్రభుత్వానికి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు తమ ఆకాంక్షను తెలుపుతున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు.ఇప్పటికైనా స్పందించకుంటే కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు...మండలంలో సాధ్యమైన రెండో విడత దళిత బంధు నిధుల విడుదల రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కావడం లేదో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని తెలిపారు...దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే



అదే దళితులు రాజకీయంగా ప్రభుత్వాన్ని పాతర వేయడం రాబోయే రోజుల్లో చూస్తారని వారు తీవ్రంగా మండిపడ్డారు...

కచ్చితంగా రెండో విడత దళిత బంధు నిద్ర సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని దళితులకు న్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కడుపులో పెట్టి కాపాడుకుంటామని లేకపోతే ఊరురా దండోరా వేసి అయినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతామని తెలిపారు. .దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులను విడుదల చేసి దళితులకు న్యాయం చేయాలని కోరారు లేకపోతే హైదరాబాదును వేల మంది లబ్ధిదారులతో

బాధితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో హుజురాబాద్ దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్, ఆకాష్, బిక్షపతి, రమేష్, ఉదయ్, విజయ్, శ్రీకాంత్, రీటా, సరిత, అరుణ ,ప్రవీణ్ రాష్ట్ర నాయకులు ఆరెందుల కుమారస్వామి, తదితరులు దళిత బంధు బాధితులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ పణికుమార్ జన్మదిన సందర్భంగా మొక్కను నాటించిన వన ప్రేమికుడు

**నర్సంపేట జనవరి 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ ఫణి కుమార్ జన్మదిన సందర్భంగా వారి చేతుల మీదుగా నెక్కొండ7 మండలం గుండ్రపల్లి గ్రామం వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ... నెక్కొండ మండలం కాకుండా వరంగల్ జిల్లాలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం చెట్లను పెంచడం మహా అద్భుతమైన పని అని సమ్మయ్య ను అభినందించారు. అదేవిధంగా ఇతను తీసుకున్న అవార్డులతో పాటు ఇంకెన్నో రివార్డులను కూడా అందుకోవాలని కోరారు.వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ... మానవ మనుగడకు చెట్లే మూలాధారం కనుక నాటిన ఈ మొక్క భవిష్యత్ తరాలకు ఫలవృక్షం. ఈ చెట్టు ప్రజలకు పక్ష్యాధులకు ఫలములు గాలి నీడ అందించాలని తహసీల్దార్ ఫణి కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలు నిండు నూరేళు కలిగి పిల్లాపాపలతో కలకలలాడుతూ ఉండాలని భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు సమ్మయ్య తహసిల్దార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు నాయబ్ తాసిల్దారు రజని సీనియర్ అసిస్టెంట్ కొండమల్ల రవి మండల గిరిధవారులు మహమ్మద్ రషీద్ బి. మమత మండల సర్వేయర్ జి.



విద్యా శ్రీ ఎంపీ ఎస్ఓ రవళి జూనియర్ అసిస్టెంట్ లు మహమ్మద్ అంజాద్ ఖాన్ డి. రాజు డి .సంతోష్ కె. శోభారాణి శ్రావణి రికార్డు అసిస్టెంట్లు సిహెచ్. శివకోటి పి. శ్రీనివాస్ అటెండర్లు డి. నర్సయ్య డి . నరసింహస్వామి చైర్మన్ ఎం. మొగిలి అటెండర్ కంప్యూటర్ ఆపరేటర్ బి. సామ్రాట్ ధరణి ఆపరేటర్ క్రాంతి జూనియర్ అసిస్టెంట్ మరియు జర్నలిస్ట్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్యగారు..మీరు త్వరగా కోలుకోవాలి

**-ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆకాంక్ష..**

**(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 22:** మల్లయ్య గారు మీరు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే డా.ముఖ్య మురళి నాయక్ ఆకాంక్షించారు.మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య అనారోగ్యానికి గురికాగా ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ బుధవారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు.కేషీట్ ను ఆసాంతం పరిశీలించారు. ఉల్లాసంగా,ధైర్యంగా ఉంటే జబ్బు తగ్గిపోతుందని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట జిల్లా సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు ముగులోతు బాలాజీ,మద్ది రాజేష్ సతీష్ ఆనంద్ లుఉన్నారు.



# సంపాదకీయం

## ఉద్యోగులు-మానసిక ఆరోగ్య ప్రాధాన్యత

ఆరోగ్యం అంటే పూర్తిగా శారీరక, మానసిక దృఢత్వం. సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటం. అంతే కానీ కేవలం వ్యాధి, బలహీనత లేకపోవటం కాదు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి డైరెక్టర్ జనరల్, ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త, వైద్యుడు జార్జ్ బ్రోక్ చిషోల్మ్ చెప్పారు. నేటి సమాజ పరిస్థితులకు అద్దం పట్టే వాక్యమిది. చాలా మందికి శారీరక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు, చికిత్సా ఎంపికలు తెలిసినప్పటికీ,వారి మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియదు. ప్రతి వ్యక్తీ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా పటిష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకోగలుగుతారు. ఇది ఒక అంశమైతే, మానసిక ఆరోగ్యం ప్రధాన మానవ హక్కు. మానవ మనుగడలో, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ జనాభాలో 60 శాతం మంది ఉద్యోగరంగంలో ఉన్నారు. ఈమేరకు ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య ప్రమాదా లను గుర్తించి, నివారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరినీ హెచ్చరిస్తోంది. గత సంవత్సరం, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి "జాతీయ పురోగతి" కోసం యువత వారానికి 70 గంటలు పని చేయాలని సూచించారు. అమెరికాలో టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ మనిషి తన వృత్తిలో విజయవంతం కావడానికి వారానికి 100 గంటలు పని చేయాలని సూచించారు. కానీ దీర్ఘ కాలం విశ్రాంతి లేకుండా పని చేయటం వాస్తవానికి మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతికూలమైనదని మానసిక శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది. దానికి తార్కాణం ఈ మధ్య ఎర్నెస్ట్ యంగ్ కంపెనీలో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ పెరైల్ పని ఒత్తిడి వలన మరణించటం దేశమంతా సంచలనం కలిగించింది. అదే విధంగా, మరో సంఘటనలో ఉద్యోగిని బ్యాంకులో పని చేస్తుండగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగింది. ఈ సంఘటనపై ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ తన ట్విట్టర్‌లో విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్పొరేటు విధానాలతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని విమర్శించారు. పని ఒత్తిడి గురించి ప్రభుత్వాలు, కంపెనీలు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక ఆరోగ్యం ప్రధాన మానవ హక్కు. మానవ మనుగడలో, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ జనాభాలో 60 శాతం మంది ఉద్యోగ రంగంలో ఉన్నారు. ఈ మేరకు ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య ప్రమాదాలను గుర్తించి, నిజానికి మానవ వనరులు కోల్పోవడమనేది పూడ్చలేని లోటు. దీర్ఘకాల పని గంటలు, ఉద్యోగ సంస్థలలో అభద్రతా వాతావరణం, అణచివేత లాంటి కారణాలు ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. వ్యక్తిగత, జాతీయ అభివృద్ధికి మానసిక ఆరోగ్యం ప్రధానమైన, ప్రభావవంతమైన చోదక శక్తిగా నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే (ఎన్.ఎం.హెచ్.ఎస్) భావిస్తోంది. ఎన్.ఎం.హెచ్.ఎస్ 2015-16 నివేదిక ప్రకారం, భారతదేశంలో 10.6 శాతం పెద్దలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇతర రుగ్మతలకు, మానసిక రుగ్మతలకు చికిత్స వ్యత్యాసం 70 శాతం నుండి 92 శాతం మధ్య ఉందని సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలు (6.9 శాతం), పట్టణేతర మెట్రో ప్రాంతాలు (4.3 శాతం)తో పోలిస్తే పట్టణ మెట్రో ప్రాంతాల్లో (13.5 శాతం) మానసిక రుగ్మతల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. ఒత్తిడితో కూడిన జీవన పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, ఎదిగే అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం మానసిక ఆరోగ్య ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి మానసిక క్షోభను పెంచడానికి దోహదం చేస్తాయి. మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సుకి ప్రాథమిక అంశం వంటిది. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, క్షేత్ర స్థాయిలో మానసిక ఆరోగ్య సంరక్షణలో చేసిన మెరుగుదలలను వేగవంతం చేయడానికి, వాటి ప్రభావాన్ని పెంచడానికి ప్రస్తుత కార్యక్రమంలో అంతరాలను పరిష్కరించడానికి పూనుకోవాలని సర్వే నొక్కి చెప్పింది. విధానపరమైన కొన్ని ముఖ్యమైన సిఫార్సులు కింది విధంగా ఉన్నాయి. ప్రతి లక్ష జనాభాకు 0.75 మంది సైకియాట్రిస్టుల నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణానికి అనుగుణంగా లక్ష జనాభాకు మానసిక వైద్యుల సంఖ్యను మూడుకు పెంచే ప్రయత్నాలను రెట్టింపు చేయాలి. ఎక్సలెన్స్ సెంటర్ల సేవలతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణ నిపుణులు, యూజర్లు తమ అవసరాలను అర్థం చేసుకోవడానికి సమగ్ర మార్గదర్శకాలను రూపొందించాలి. పీర్ సపోర్ట్ నెట్‌వర్క్‌లు, స్వయం సహాయక బృందాలు, కమ్యూనిటీ ఆధారిత పునరావాస కార్యక్రమాలను పెంపొందించడం మొదలైనవి మానసిక రుగ్మతల కుంగుబాటును తగ్గించడానికి, తమదనే భావనను పెంపొందించడానికి సహాయపడతా యి. నిర్ణయాలు తీసుకోవడం, సేవా ప్రణాళికలు, సలహా ప్రయత్నాలలో మానసిక ఆరోగ్య సమస్యలతో వ్యక్తిగత అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయడం ద్వారా మానసిక ఆరోగ్య సేవల వ్యక్తి-కేంద్రీకృత, రికవరీ ఓరియెంటేషన్‌ను మెరుగుపరచవచ్చు. మానసిక ఆరోగ్యం, పని దగ్గర సంబంధం కలిగి ఉండటం వలన సహాయక పని వాతావరణం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ప్రయోజ నం, స్థిరత్వాన్ని అందిస్తుంది. మానసిక అనారోగ్యంతో వున్న వారికి సరైన మద్దతు లేకపోవడం వలన వారి ఆత్మవిశ్వాసం, పనిలో ఆనందం, పని సామర్థ్యం, ఉపాధి పొందే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం, కుంగుబాటు, ఆందోళన అనేవిపని తీరు తగ్గడానికి, పనికి దూరంగా ఉంటానికి కారణమౌతాయి. సిబ్బంది టర్నోవర్‌పై ప్రభావం వేస్తాయి. కార్యాలయంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవటం, అవగాహన కార్యక్రమాలు రూపొందించటం, సహేతుకమైన వసతిని, సాధారణ సహాయక సమావేశాలను నిర్వహించటం, తరచుగా విరామాలను షెడ్యూల్ చేయడం, లాంటి చర్యలు యాజమాన్యం తీసుకోవాలి. కార్యాలయంలోని ఒత్తిడిని గుర్తించి వాటిని పరిష్కరించేందుకు యజమానులు నిర్వాహకులకు శిక్షణ అందించాలి. శిక్షణ పొందిన నిర్వాహకులు తమ బృందాలకు సమర్థవంతంగా మద్దతు ఇవ్వగలరు. మానసిక ఆరోగ్య ప్రమాదాలను నిరోధించే విధానాలను రూపొందించడానికి, శ్రేయస్సును ప్రోత్సహించడానికి, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే సహాయక కార్యాలయాలను రూపొందించడానికి ప్రభుత్వాలు, యజమానులు, ప్రతినిధి సంస్థలు కలిసి పని చేయాలి. ప్రతిఉద్యోగి తామ స్వంత శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి చర్యలు తీసుకోవచ్చు. ఒత్తిడిని నిర్వహించడానికి, మానసిక ఆరోగ్యంలో మార్పులను గుర్తుంచుకోవడానికి పద్ధతులను నేర్చుకోవాలి. విశ్వసనీయ స్నేహితుడు, అవసరమైతే కుటుంబ సభ్యుడు, సహోద్యోగి, సూపర్‌వైజర్, ఆరోగ్య నిపుణుల నుండి మద్దతు కోసం సంప్రదించాలి. పని ప్రదేశం ఎప్పుడు నిశ్శబ్దాన్ని ఛేదించి, ఉద్యోగులకు మద్దతుఇచ్చే పవిత్ర క్షేత్రం అవుతుందో, మానసిక ఆరోగ్యం గురించి సంభాషణలు జరుగుతాయో, అప్పుడు ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య వారు నినదించిన "పని ప్రదేశంలో మానసిక ఆరోగ్య ప్రాధాన్యత" సందేశానికి సార్థకత చేకూరుతుంది.

# నాయకత్వం వహించాల్సిన శాసనసభ్యుడు పారిపోయిన ప్రశాంత్ రెడ్డి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22**గ్రామ సభల్లో కార్యకర్తలతో అల్లర్లు చేయించాలనుకోవడం ప్రశాంత్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం.రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న సందర్భంలో బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి తన కార్యకర్తలతో గ్రామసభల్లో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇవ్వాలనే ఆలోచనతో అధికారులతో కలిసి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. కావున గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ గ్రామసభల్లో పాల్గొని నిజమైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రజల తరఫున అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో చేర్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉంది. తద్వారా ప్రజలకు మనము సేవ చేసిన వారం అవుతామని మానాల మోహన్ రెడ్డి అన్నారు. బాల్కొండ శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి ప్రజల మధ్యకు రాకుండా నాయకత్వం వహించకుండా పక్కన దాక్కొని కార్యకర్తలను ముందుకు పంపి గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ చేసిన పాపాలు బయటపడకుండా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభల్లో అల్లర్లు చేయించే ప్రయత్నం చూస్తుంటే ప్రశాంత్ రెడ్డి పిరికితనం బయటపడుతుందని, కాంగ్రెస్ పార్టీ కూడా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామసభల్లోకి రావాలని చూస్తున్నామని అందరం కలిసి అర్హులైన పేదవారికి పథకాలు అందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, అంతేకానీ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రశాంత్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన వారికే సీఎంఆర్ అఫ్ గాని కల్యాణ లక్ష్మి చెక్కులు గాని అందించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదు అని, గతంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పైసలు తీసుకొని ప్రశాంత్ రెడ్డి వద్దకు తీసుకువచ్చిన వారికే సీఎంఆర్ఆఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కులు వచ్చేవి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర కాలంలో అలాంటి అవినీతి జరగలేదు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు.గతంలో 10 సంవత్సరాలలో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆపిన పథకాలు ఎన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో చేసిన పథకాల అమలు ఏంతో ప్రజలకు వివరిస్తామని, ఇవన్నీ తెలుసుకోవడానికి టీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామసభల్లోకి రావాలని మేమే వారిని ఆహ్వానిస్తున్నామని మానాల మోహన్ రెడ్డి అన్నారు .



ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన ఉంటే గ్రామసభల్లోకి రావాలని వచ్చి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని, అంతేకానీ నాయకత్వం వహించాల్సిన ప్రశాంత్ రెడ్డి పక్కకు పారిపోయి కార్యకర్తలను ముందుకు నెట్టడం మంచిది కాదని, తమ మన వ్యక్తులు అనే భేదాలు లేకుండా నిజమైన పేదవారికి పథకాలు అందాలని ముఖ్యమంత్రి చెప్తున్నా కూడా ప్రశాంత్ రెడ్డి పట్టించుకోకుండా గ్రామ సభల్లో అల్లర్లు చేయించాలని కార్యకర్తలను రెచ్చగొట్టడం ప్రశాంత్ రెడ్డికి మంచిది కాదు అని మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు.

# అలకనంద కాదు... అలక దందా ఆసుపత్రి,

**నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ మార్పిడి, ఆపరేషన్లకు పాల్పడిన అలకనంద ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలి,ఏఐవైఎఫ్ డిమాండ్,**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 22( తెలంగాణ పత్రిక)**ప్రజల ప్రాణాలను సొమ్ము చేసుకుంటున్న ఆస్పత్రులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలి జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు లేని ఆస్పత్రులపై డ్రైవ్ చేసి సీజ్ చేయాలి,నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లకు పాల్పడిన సరూర్ నగర్ డాక్టర్స్ కాలనీ లోని అలకనంద మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని, ప్రజల ప్రాణాలను సొమ్ము చేసుకుంటున్న ఆస్పత్రులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్ ) రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో అలకనంద ఆసుపత్రి వద్ద నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలకనంద మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం 9 పడకలకు మాత్రమే అనుమతి పొంది, 30 పడకలను అక్రమంగా నిర్వహిస్తున్నా రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నిన్న బాధిత పేషెంట్ లకు కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేస్తే కానీ స్పందించని అధికారుల వైఖరి చూస్తుంటే ఏ స్థాయిలో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో పరోక్షంగా కుమ్మక్కు అవుతున్నారో అర్థం చేసుకోవాలని వారు అన్నారు. ఇతర రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక నుండి లైసెన్స్ లేని జూనియర్ వైద్యులతో ఈ సర్జరీలు చేస్తున్నారని, ప్రజల ప్రాణాలతో దందా చేస్తున్న ఇలాంటి ఆసుపత్రులపై ఉక్కు పాదం మోపాలని వారు డిమాండ్ చేశారు.అలకనంద ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యంను కఠిన సెక్షన్ లు విధించి, రిమాండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విభాగం




ద్వారా రాష్ట్ర మంతటా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిలపై దాడులు చేపట్టాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న వాటిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ,ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, పి. శివ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి వీరేశ్, వెంకటేష్, సందీప్, హరి కృష్ణ, గణేశ్, భాను, ప్రకాష్,పాండు, భగత్ సింగ్, సైదులు, శ్రవణ్, కళ్యాణ్, అనీల్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. జిహెచ్ఎంసి నిబంధనలు ఉల్లంఘించి యథేచ్ఛగా నడుస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకునేలా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమి పూజ

**మందమరి టౌన్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)**మందమర్రి ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంతిటి కలను సహకారం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టింది.అరులైన లబ్దిదారులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం.ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,రేషన్ కార్డులు అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.కేసీఆర్ లక్ష 25 వేల కోట్ల రూపాయలను కాళేశ్వరం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడుఆ నిధులతో రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది.కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది.తెలంగాణ రాష్ట్ర సాధన తో తమ ఆశలన్నీ నెరవేరుతాయని ప్రజలు భావిస్తే కేసీఆర్ ఓటేంద్దు పోకడల వాళ్ళ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో గత ప్రభుత్వ తప్పిదాలు కనబడుతున్నాయి రైతు భరోసా కోసం చేస్తున్న ఫీల్డ్ సర్వేలో సాగుకు యోగ్యంగాలేని భూములకు రియల్ ఎస్టేట్ వెంచర్లు, సినిమా థియేటర్లు ఇటుక బట్టీలకు రైతు బంధు ఇచ్చారుఈ విషయాలు అన్ని రైతు సదస్సులో రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే చేసి అసలైన లబ్ధిదారులను గుర్తించి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం సర్వే పూర్తి అయ్యాక అసలైన లబ్ధిదారులకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కల్పిస్తుంది కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం



చేశాడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదు.. అయినా కూడా కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేస్తుంది

# ప్రభుత్వ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి. తాసిల్దార్ నరేష్



**:తెలంగాణ పత్రిక రేగోడు:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని దోసపల్లి, జగిర్యాల, గజవాడ, తాటిపల్లి ఇటిక్యాల పోచారం గ్రామలలో గ్రామ సభ నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, ఏవో జావిద్, ఎంపీ ఓ విటల్ రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఇద్దరికీ కోర్టు జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. నగరంలో గాంధీచౌక్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపటగా శంకర్, రాజేష్ అనే వ్యక్తులు మద్యం సేవించి పట్టు బడ్డారన్నారు. వీరికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరచగా న్యాయమూర్తి వారికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# రసాభాసగా మారిన చంద్లాపూర్, ప్రజా పాలన గ్రామసభ

**తీవ్ర ఉద్రిక్తతల మధ్య సాగిన గ్రామసభ....**




చిన్నకోడూర్. జనవరి. 22. ( తెలంగాణ పత్రిక)సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు మండలం, చంద్లాపూర్ గ్రామంలో, తీవ్ర ఆందోళనల మధ్య ప్రజా పాలన గ్రామసభ అన్ని అర్హతలు ఉన్న వారికి కూడా , ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు పెట్టుకున్న నిరుపేదలకు, అందని సంక్షేమ ఫలాలు. అధికారుల తీవ్ర నిర్లక్ష్యంతో నిరుపేదలకు అందని సంక్షేమ పథకాలు పైరవీ కార్ల అండదండలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు. నిరుపేదలను విస్మరించి అనర్హులకు పథకాలను అందించిన అధికారులు. అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ చంద్లాపూర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ కనకయ్య అధికారులపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.



ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిజమైన అర్హులకే అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ కనకయ్య అన్నారు. ప్రజా పాలనలో భాగంగా జాబితాలో పేర్లు రానివారు కూడా దరఖాస్తు లబ్ధిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని కనకయ్య అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిజమైన అర్హులకే అందేలా చూస్తామని చంద్రాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ కనకయ్య ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జనార్ధన్, అసిస్టెంట్ తాసిల్దార్ రమ్య, గ్రామ సెక్రటరీ మల్లేశం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పలు పార్టీల ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భక్తి మార్గంలో నడుచుకోవాలి

## అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. :



**తెలంగాణ పత్రిక: రేగోడు:** ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ సద్గురు శాంతప్ప మహారాజు 68వ వార్షికోత్సవ మహోత్సవనికి ఆయన ముఖ్య అతిథి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, మాజీ ఎంపిటిసి గొల్ల నరసింహులు, నాయకులు వీరారెడ్డి, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలలో చదువుతున్న జాబితాలు ఖరారైన జాబితాలు కాదు

### -ప్రజలు అపోహాలు నమ్మవద్దు
### అధికారులకు సహకరించాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 22:**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం గ్రామ సభలలో చదువుతున్న జాబితాలు ఖరారైన జాబితాలు కాదు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఏ ఒక్క రేషన్ కార్డు మంజూరు కాలేదని, గ్రామసభలలో కేవలం ఆయా పథకాల కింద వచ్చిన దరఖాస్తుల పేర్లను మాత్రమే చదవడం జరుగుతున్నదని, అవి ఏ పథకం కింద ఖరారైన జాబితాలు కాదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా ,చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభకు హాజరై వార్డు సభ ప్రక్రియను పరిశీలించారు.ఆయా పథకాల కింద తుది జాబితాలు, ఖరారైన జాబితాలను గ్రామసభలు, వార్డు సభలలో అధికారులు చదువుతున్నారని కొంతమంది అపోహాలు సృష్టిస్తున్నారని, వీటిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులు,ఇండ్లు తదితర పథకాల కోసం గతంలో మీ-సేవ ,ప్రజా పాలన, కుల గణన సందర్భంగా, అలాగే ప్రస్తుతం గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకుని పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి మాత్రమే ఆయా పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా దరఖాస్తు సమర్పించలేక పోతే, లేదా గ్రామ సభల్లో చదివే జాబితాలలో పేర్లు లేని వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామసభలలోదరఖాస్తు చేయలేకపోయిన వారు ప్రజా పాలన సేవ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి 5 గంటలలోపు దరఖాస్తు సమర్పించవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆర్ సి సి రెంటు ఇండ్లలో ఉండి దరఖాస్తు చేసుకున్నవారు వారికి ఎక్కడైతే స్థలం ఉంటుందో అక్కడ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, అలాంటి వాటిని బుధవారం లోపు బదలాయించాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ను ఆదేశించారు. ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని చెప్పారు .ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలకు పారదర్శకంగా గ్రామసభలను నిర్వహించడం జరుగుతున్నదని, అందువల్ల ప్రజలు అపోహాలు నమ్మకుండా పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గడచిన పది సంవత్సరాలు నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఇండ్లు లేక ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యాన్ని ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, అలాగే నిజమైన, అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ రెండు పథకాలతో పాటు, రైతుబంధు కింద రైతుకు సహాయం చేసేందుకు ,వ్యవసాయ కూలీలకు ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో చిట్యాలలో 246 ఇండ్లను చేపట్టడం జరిగిందని, అవి దాదాపు



పూర్తయ్యే దశలో ఉన్నాయని, వాటిని అన్ని వర్గాలతో కలిసి ఆలోచించి ఎంపిక చేసి నిజమైన, అర్హత ఉన్న లబ్ధిదారుడికి అందజేసేలా చూద్దామని చెప్పారు. సొంత జాగా ఉన్నవారికి సొంత జాగాలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రాగా,
మరో 700 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయని, వీటితోపాటు ,మరికొన్ని మంత్రుల సహకారంతో తీసుకొచ్చి మొత్తం 5 వేల ఇండ్లను నియోజకవర్గంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇల్లు నిర్మించుకునేందుకు జాగా లేని వారికి ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన స్థలం ఉందని, అక్కడ ఇండ్లు నిర్మించుకునే విషయంలో మంత్రులతో పాటు, జిల్లా కలెక్టర్ సహకరించాలని కోరారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తదితరులు ఈ వార్డ్ సభకు హాజరయ్యారు.

## ఈటలను కలిసిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 22 ( తెలంగాణ పత్రిక)**అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నా మీద నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ నేమ్ జీ ప్రేమి జి, రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జి చంద్రయ్య సౌత్ చైర్మన్ సయ్యద్ ఖాజీం అలీ హాశిమి కి పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, అనంతరం మల్కాజ్గిరి ఎంపీ ప్రజల కోసం పోరాడే యోధుడు నిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ఈటల రాజేందర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ మాజీ అధ్యక్షులు అగిరప్ప, ఆఫ్రిన్, మొహమీమ్మత్, రాజేందర్ రెడ్డి, రామ్ గోపగోని ఎస్సీ ఎస్సీ టీం సైబరాబాద్ సర్దార్ సర్వాయి పాపన్న సేన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కన్న కిషోర్ గౌడ్, యాదగిరి.

# అర్హులైన వారి అందరికీ పథకాలు అందజేయాలి

### కౌన్సిలర్ చింతలపాటి భరత మహాజన్



**సూర్యాపేట జిల్లా బీరు తెలంగాణ పత్రిక జనవరి 22**సూర్యాపేట పట్టణం 17వ వార్డు చింతలచెరువు ప్రాథమిక పాఠశాల వద్ద ప్రభుత్వం నూతన ఆహార భద్రత వార్డు(రేషన్ కార్డు)మంజూరి ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం కొరకు ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ. ప్రభుత్వం బుధవారం రోజున నిర్వహించిన వార్డు సభలో రేషన్ కార్డు రేషన్ కార్డుల కొరకు ప్రవేశపెట్టిన జాబితా లో 350 వరకు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు రెండు జాబితాలుగా ఒకటి ఇంటి స్థలం కలిగిన వారు సుమారు 207 దరఖాస్తులు , ఇంటి స్థలం లేని వారు 320 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ జాబితాలో ఇంకా చాలామంది అర్హులైన



వారి పేర్లు రాలేదని కొంతమంది అనర్హుల పేర్లు కూడా రావడం జరిగిందని తెలియజేస్తూ ప్రజలందరికీ ఇది దరఖాస్తుల జాబితాగానే చూడవలసిందిగా దీని తదనంతరం తుది అర్హుల జాబితాను మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఎంక్వైరీ చేసిన తర్వాత అర్హులైన లబ్ధిదారుల జాబితా వస్తుందని తెలియజేశారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ మళ్ళీ అప్లై చేసుకునే అవకాశం ఇవ్వాలని, మొత్తం దరఖాస్తుల నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు. తుది జాబితాలో అనర్హులకి చోటు కల్పించవద్దని అన్నారు. వారికి వ్యతిరేకంగా అర్హులైన ప్రజల తరఫున పోరాటం చేస్తామని అన్నారు. అధికారులు ఇచ్చిన జాబితాలో అనర్హుల పేర్లు కూడ వున్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్ , వార్డు ఆఫీసర్ ఖాదర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, తదితర వార్డు పెద్దలు ,యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# అసలైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రజా పాలన గ్రామసభలు

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి22 తెలంగాణ పత్రికతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసలైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనవరి 26న నూతనంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల మంజూరు కోసం తెలంగాణ ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా జాబితాలో పేర్లు లేని వారు ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారుఈరోజు మండలంలోని ఏడు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని



ప్రవేశపెట్టిందని ఆత్మీయ భరోసాలో సంవత్సరానికి 12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఎవరికైతే జాబ్ కార్డులో 23 ,24 సంవత్సరంలో 20 రోజులు పని దినములు చేసినవారికి సంవత్సరానికి 12000 రెండు విడతలుగా ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా రేషన్ కార్డులు కూడా ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని ఈరోజు గ్రామ సభలో లీస్ట్ చదివి వినిపించడం జరిగిందని లిస్టులో పేరు రాణి వాళ్ళ దగ్గర నుండి అప్లికేషన్లు తీసుకొని నిరుపేదలైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు మరియు రైతు భరోసా కింద 26 తారీకు నుండి రైతు అకౌంట్లో డబ్బులు వేయడానికి ప్రభుత్వం సంకల్పంతో ఉ ఒదని ఆమోదమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతగా లీస్ట్ విడుదల చేయడం జరిగింది పూరి గుడిసెలో ఉన్నవాళ్లు, రేకులేసుకున్న ఇండ్లకు, నిరుపేదలైన లబ్ధిదారులకు, నిజమైన లబ్దదారులను ఎంపిక చేసి ఇవ్వడం జరుగుతుందని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి తెలిపారు

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మహర్షి విద్యార్థుల ప్రతిభ

### డిగ్రీ 3వ సెమిస్టర్ లో 10 జీపీఏ సాధించిన బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ యాకమ్మ
### విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22** సూర్యాపేట బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ ఇస్లావత్ యాకమ్మ 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు చెప్పారు.డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ షేక్ అఫ్షా 9.20 జీపీఏ సాధించినట్లు తెలిపారు. డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్లో బీఎస్సీ (ఎంపీసీఎస్) స్టూడెంట్స్ కీసర వర్షిత, అక్కినపల్లి శ్రీవాణి 9.04 జీపీఏ, బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ శివరాత్రి రాజేశ్వరి 9.04 జీపీఏ సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు.తాము కళాశాలను ప్రారంభించిన రెండవ సంవత్సరంలోనే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను తమ కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధించేలా పట్టుదలతో చదవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు

### - కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం,6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంకం రాజ్ కుమార్

**చెన్నూర్/జనవరి 22(తెలంగాణ పత్రిక):** రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని దీనిలో భాగంగానే గ్రామసభలు నిర్వహించి నాలుగు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంకం రాజ్ కుమార్ స్పష్టం చేశారు బుధవారం పట్టణంలోని 6వ వార్డ్ నార్లపూర్ గ్రామం లో వార్డ్ సభను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారుల జాబితాలో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అర్హులైన లబ్ధిదారులకు ప్రతి



సంక్షేమ పథకం అందేలా కృషి చేస్తానన్నారు.అనంతరం నూతనంగా రేషన్ కార్డు అప్లికేషన్స్ , రేషన్ కార్డులో నూతన పేర్లను చేర్చడం ఇందిరమ్మ ఇండ్లుకు దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంకం రాజ్ కుమార్, సీనియర్ నాయకులు గోపతి శ్రీనివాస్, చేగొండ శంకరయ్య, బోలిశెట్టి వేణు, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల బీరయ్య,కోరే చిన్నగట్టు,యూత్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు (సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ ) మిషన్ ప్రారంభోత్సవం,





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 22( తెలంగాణ పత్రిక)**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఐటిసిసంస్థ సహకారముతో ఎస్ డబ్ల్యూ ఎం ( సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ) మిషన్ ప్రారంభోత్సవము నగరపాలక సంస్థ మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరీ అనసూయ సీతక్క) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ,పెరుగుతున్న జనాభా పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని చెత్త నిర్వహణలో ఆధునిక పద్ధతులు అనుసరించాలి అని సూచించారు. ఇంటింటి నుండి వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి, పునర్వినియోగం చేయగలిగే విధంగా వర్గీకరించడం అత్యవసరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి
### నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ

**తెలంగాణ పత్రిక జనవరి 22.**నూతనకల్ మండలంలోని మిర్యాల గ్రామంలో జరిగిన గ్రామసభ పాల్గొని వారు మాట్లాడుతూఅర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.కాంగ్రెస్ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఏపీఓ శ్రీరాములు, ఆర్ఐ సీసీ ముత్తయ్య, కార్యదర్శి రమేష్, ఏఈఓ భవ్య , జిల్లా కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



పసుల అశోక్ యాదవ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, కనకటి పల్ల వెంకన్న, గుణగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య, కోటి రెడ్డి, అనంతుల మధు, మరికంటి అశోక్, అంగన్వాడి సిబ్బంది, గ్రామ సిబ్బంది, ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభలను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మందమర్రి టౌన్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 4 పథకాలలో భాగంగా ఈరోజు చెన్నూరు నియోజకవర్గం లోని మందమర్రి పట్టణం 8,10 వ వార్డులలో ఏర్పాటు చేసిన వార్డు సభలను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వారితో పాటు కార్యక్రమంలో
పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, ఎం ఆర్ ఓ, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులుఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు



## 57వ సారీ రక్తదానం చేసిన జీడిపల్లి శ్రీనివాసరెడ్డి..



**-అనీమియా వ్యాధితో బాధపడుతున్న బాలికకు సకాలంలో రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అందజేత.**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో సాత్విక (13 ) అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో అత్యవసరంగా రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు సంప్రదించడంతో వారికి కావాల్సిన రక్తాన్ని జీడిపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మానవతా దృక్పథంతో రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని,మనం ఎప్పుడైతే ఇతరులకు సహాయం చేస్తామో మనకు ఆపద ఎదురైనప్పుడు ఎవరో ఒకరు ఒకరు సహాయం చేయడానికి రావడం జరుగుతుందన్నారు.సకాలంలో రక్తాన్ని అందజేయకపోతే ప్రాణాలను కూడా కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు,గతంలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయడమే కాకుండా ఈ రోజు ఆపదలో ఉన్న బాలికకు సకాలంలో రక్తాన్ని అందజేసిన జీడిపల్లి శ్రీనివాస్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారి తరపున అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తాం



**- మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22అధైర్యపడవద్దు రైతన్నలకు అండగా ఉంటాం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ నేను కూడా రైతు బిడ్డని నా వంతు రైతన్నలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ యొక్క మాస్టర్ ప్లాన్ రద్దు విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు వారి వద్దకు వెళ్లి మాస్టారు ప్లాన్ రద్దు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ స్పందన,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 16,వ వార్డులోని నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22. బుధవారం కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ.చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, మున్సిపల్ కమిషనర్ స్పందన,వార్డు కౌన్సిలర్, చాట్ల వంశీకృష్ణ, జమీల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

### -రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22. పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దుదరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహాలు, తప్పుడు వార్తలు నమ్మవద్దుగ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేగ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు.గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తు ను విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి ఉత్తం తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు



చేయడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 145 గ్రామ సభలు, 23 వార్డు సభలు జరిగాయని తెలిపారు. ఆయా సభల్లో 293 రైతు భరోసా, 2407 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 7546 రేషన్ కార్డులు, 3541 ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ పణికుమార్ జన్మదిన సందర్భంగా మొక్కను నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య

నర్సంపేట జనవరి 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ ఫణి కుమార్ జన్మదిన సందర్భంగా వారి చేతుల మీదుగా నెక్కొండ7 మండలం గుండ్రపల్లి గ్రామం వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ... నెక్కొండ మండలం కాకుండా వరంగల్ జిల్లాలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం చెట్లను పెంచడం మహా అద్భుతమైన పని అని సమ్మయ్య ను అభినందించారు. అదేవిధంగా ఇతను తీసుకున్న అవార్డులతో పాటు ఇంకెన్నో రివార్డులను కూడా అందుకోవాలని కోరారు.వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ... మానవ మనుగడకు చెట్లే మూలాధారం కనుక నాటిన ఈ మొక్క భవిష్యత్ తరాలకు ఫలవృక్షం. ఈ చెట్టు ప్రజలకు పక్ష్యాధులకు ఫలములు గాలి నీడ అందించాలని తహసీల్దార్ ఫణి కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలు నిండు నూరేళ్లు కలిగి పిల్లాపాపలతో కలకలలాడుతూ ఉండాలని భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు సమ్మయ్య తహసిల్దార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు నాయబ్ తాసిల్దారు రజని సీనియర్ అసిస్టెంట్ కొండమల్ల రవి మండల గిరిధవారులు మహమ్మద్ రషీద్ బి. మమత మండల సర్వేయర్ జి. విద్యా శ్రీ ఎంపీ ఎస్ఓ రవళి జూనియర్ అసిస్టెంట్ లు మహమ్మద్ అంజాద్ ఖాన్ డి. రాజు డి .సంతోష్ కె. శోభారాణి శ్రావణి రికార్డు అసిస్టెంట్లు సిహెచ్.



శివకోటి పి. శ్రీనివాస్ అటెండర్లు డి. నర్సయ్య డి . నరసింహస్వామి చైర్మన్ ఎం. మొగిలి అటెండర్ కంప్యూటర్ ఆపరేటర్ బి. సామ్రాట్ ధరణి ఆపరేటర్ క్రాంతి జూనియర్ అసిస్టెంట్ మరియు జర్నలిస్ట్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

**- మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం లో, గూడూరు మండలానికి సంబందించిన, 34 మంది లబ్ధిదారులకు రూ 3,403,944/- విలువగల చెక్కులను లబ్ధిదారులకు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాల నాయకులు, రాజకీయ కక్షసాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను చేరకుండా అడ్డుకున్నారని అన్నారు. రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో, తులం బంగారం అందించలేక పోతున్నామని, వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకన్న, జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ




ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు , యూత్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం...

హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక) సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో ఎస్సీ బస్తీలలో సమావేశం నిర్వహించారు. ఇప్పల నర్సింగాపూర్ గాంధీనగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ గొప్పతనాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలియజేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అనగారిన వర్గాల ఆశదీపం, దళితొద్ధారకుడు, బహు ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2017 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో మాట్లాడుతూ రాజ్యాంగం వర్తమానం మరియు భవిష్యత్తుకు మార్గదర్శి అని ప్రతి పౌరుడు ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశము నిర్మించడమే అని గుర్తు చేశారు.ప్రధాని మోదీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్ధం పంచ తీర్థాలను అభివృద్ధి చేసింది.అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా చారిత్రాత్మక కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతుందని అందులో భాగంగా మహిళలకు రాజకీయంగా ఎదగాలని 33 శాతం రిజర్వేషన్ కేటాయించిందని తెలియజేసారు. భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజలతో మమేకమై రాజ్యాంగం మరియు డాక్టర్ బాబాఅంబేద్కర్ గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ బొరగాల్ల సారయ్య, కొలిపాక శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బొడ్డు మహేష్, బిజెపి సీనియర్ నాయకులు పోతుల సంజీవ్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల



సంజీవరెడ్డి, పడారి కొమురయ్య, దండ సమ్మి రెడ్డి, తాళ్ల పెల్లి హరీష్, మొలుగూరి రాజు, హృతిక్, పల్లె వీరయ్య, దండ సమ్మిరెడ్డి, అనిల్, గూడూరి రామ్ రెడ్డి, గూడూరు మల్లారెడ్డి, బోరగాల అజయ్, మాడుగుల అజయ్, కుమ్మరి సంపత్, కలగోని సంపత్, గంధం అనిల్, పర్ధం రాము సాయి, గంగరాజు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అమలు...

**- రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- త్వరలో రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల సన్నబియ్యం సరఫరా**

**- పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు**

సిరిసిల్ల, జనవరి22,(తెలంగాణ పత్రిక)రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్దతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ 100 శాతం అర్హులకు మొదటి దఫా లోనే ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి 6 లక్షల సహాయం అందజేయ బోతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందే సహాయం 20 శాతం పెంచి ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యమైన భూమికి పంట వేసిన వేయకుండా రైతు భరోసా అందుతుందని అన్నారు.భూమిలేని కూలీలకు స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు పథకాలను గ్రామసభలు నిర్వహించే ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి జనవరి 26 నుంచి అమలు చేస్తామని, అర్హులైన చివరి వ్యక్తి వరకు లబ్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే రుద్రమ్మ ప్రాజెక్టు ను మొదటి ప్రాధాన్యత లో











పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ప్యాకేజీ 9 లో మలక్ పేట్ రిజర్వాయర్ లో టీఎంసి నీళ్లు నింపామని, 25 కోట్లు విడుదల చేస్తే అప్పర్ మానేరు కు నీళు తీసుకుని వెళ్ళవచ్చని , ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. వేములవాడ, తిప్పా పూర్, కథలాపూర్ బస్టాండ్ ఆధునికరణ కు నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 , రైతు భరోసా క్రింద 1927 , నూతన రేషన్ కార్డుల కోసం 802, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గతంలో సాంకేతిక కారణాల వల్ల వివరాలు, దరఖాస్తుల సమర్పించని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హత మేరకు పథకాలు అమలుకు చర్యలు చేపట్టామని అన్నారు.అనంతరం మంత్రులు కలికోట - సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, కో ఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర లింగాపూర్ లో ప్రతిమ ఫౌండేషన్ మెగా వైద్య శిబిరం

**- స్నేహ సోషల్ సేవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాజీ పూజ భూమరాజు ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో బుధవారం రోజున హనుమాన్ రెడ్డి సంఘం భవనంలో ప్రతిమ ఫౌండేషన్ వారిచే ఒక రోజు మెగా వైద్యా శిబిరంను స్నేహ సోషల్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాజీ సర్పంచ్ పూజం భూమరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది కొన్ని రకాల వ్యాధులను గుర్తించి ప్రతిమ దవాఖానకు రెఫర్ చేశారు వైద్యా శిబిరానికి పూర్తి స్థాయిలో ఫ్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి గంజి ప్రసాద్ కొలకాని సతీష్ లు సహకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీమతి కోమిరిశెట్టి విజయ తిరుపతి తో పాటు మాజీ ఎంపీటీసీ మేర్గు



నాగభూషణం కామిడి సదశివరెడ్డి వాజీద్ హుస్సేన్ రాజయ్య గద్దల గణేష్ బిట్ల దేవయ్య లక్ష్మీ నర్సింలు దేవేంద్రం తిరుపతి వివో అధ్యక్షురాలు పరుకాల సంధ్య బిజిలి స్వాతి ప్రతిమ మార్కెటింగ్ చైర్మన్ కౌశిక్ రెడ్డి ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ గీతారెడ్డి మరియు వైద్య బృందం తోపాటు రాజిరెడ్డి బాల్ శంకర్ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెంట్రాజ్ పల్లి గ్రామం లో గ్రామ సభ నిర్వహించారు..






నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెంట్రాజ్ పల్లి గ్రామం లో గ్రామ సభ నిర్వహించారు" నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామం లో గ్రామసభ నిర్వహించారు.దరఖాస్తులు చేసుకొని జాబితాలు సరిచేసి లబ్ధిదారులకు పేర్లను ప్రకటించారు.కార్యక్రమంలో మోహన్ గ్రామ సెక్రెటరీ.శ్రావణ్ కుమార్,ఏపీవో.మంజుల,ఏ ఈ ఓ.వంశీకృష్ణ,రెవెన్యూ కిరణ్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రతీ బుధవారం బైంసాలో ప్రజావాణి కార్యక్రమం..

**- అందుబాటులో ఉండనున్న ఎస్పీ జానకి షర్మిల**

నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) జనవరి 22 (తెలంగాణ పత్రిక): ప్రతీ బుధవారం బైంసాలోని పాత ఎస్పీ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడుతూ 'నిర్మల్ పోలీస్ – మీ పోలీసు' లో భాగంగా బైంసా డివిజన్ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతోనే బైంసాలో ప్రతీ బుధవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి బుధవారం ఉదయం 10:30 గంటల నుండి 1 గంట వరకు తాను అందుబాటులో ఉంటానని



డివిజన్ పరిధిలోని ఫిర్యాదుదారులు స్వయంగా తనకు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేసారు.

# రజక వృత్తిదారుల నూతన సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరణ..

నర్సంపేట జనవరి 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు ఈరోజు చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర తెలంగాణ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సాంబయ్య మాట్లాడుతూ... రజకులను ఎస్సి జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం శాఖ పరమైన అన్ని చర్యలు చేపట్టాలి, రజక ఫెడరేషన్ కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించాలి, రజక వృత్తిదారులకు ఉన్న అన్ని ప్రభుత్వ జీవోలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల ద్వారా పూర్తిగా అమలయ్యేలా చూడాలి, రజకుల సాంఘిక భద్రత చట్టాన్ని రూపొందించి అమలు జరపాలి, 50 సంవత్సరాలునిండిన ప్రతి రజక వృత్తిదారుడికి 4 వేల నగదు రూపాయలు పింఛను మంజూరు చేయాలి దోబీ ఘాట్ల పరిరక్షణ మౌలిక వసతుల కల్పన నూతన కేటాయింపులు ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని



ప్రతిష్టించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఇల్లందుల సాంబయ్య ఆరెల్లి ప్రభాకర్ మామిడాల నరసయ్య కొల్లూరు లక్ష్మీ నారాయణ గడ్డమీద బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఎవరి లోపం...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో తెలంగాణ ఉద్యమ కారులు ఎవరైతే ఉన్నారో వారు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి 250గజాల ఇంటి స్థలంతో పాటు వారికి పెన్షన్ కూడా ఇస్తానని చెప్పడం జరిగింది.ఈ సందర్భంలో.. చామకూర విశాలిని రెడ్డి అను నేను తెలంగాణ ఉద్యమకాలంలో నాపై పోలీసు కేసులు కూడా అయినాయి కాబట్టి ఒక తెలంగాణ ఉద్యమ కారిణిగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నాను.లి ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరిగేటపుడు సర్వే సిబ్బంది మా ఇంటికి వచ్చినపుడు నేను ఇందిరమ్మ ఇళ్లు నాకు వద్దని తిప్పి పంపించడం జరిగింది. కానీ ఇంతలో నా పేరిట ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనట్టు చెబుతున్నారు.



# క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన యువ క్రీడాకారులు మారుపాక శ్రీకర్ మరియు సాయిబు గారి కాంత్ గౌడ్ లు ఈ మధ్యనే జరిగిన యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ట్రయల్స్ లో సెలెక్ట్ అయి హైదరాబాదులో జరిగే లీగ్ లో పాల్గొనడానికి వెళుతున్న సందర్భంగా వారికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు 5000 రూపాయలను ప్రోత్సాహకంగా అందించారు హమీద్ మాట్లాడుతూ క్రీడాకారులను అన్ని రకాల అండదండలుగా ఉంటామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు అజ్మీర భాస్కర్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గౌరనేని ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు



# గ్రామ సభను పరిశీలించిన కలెక్టర్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 మోర్తాడ్ మండలం సింగిడి గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమాని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. ఈనెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.



# కెవికె ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం..

## - మన ఇంటి మందం..మన పంట..



హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)గ్రామ నవ నిర్మాణ సమితి "(జి ఎన్ ఎన్ యస్ కేవీకే )" ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా "మన ఇంటి మందం మన పంట"(ప్రకృతి వ్యవసాయం) అనే సంకల్పంతో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి లో లభించే సహజ వనరులతో వ్యవసాయం చేయాలనీదే ముఖ్య ఉద్దేశం అని ప్రకృతి వ్యవసాయ జమ్మికుంట క్లస్టర్ కోఆర్డినేటర్ దేవునూరి రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవాలని, మన ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని దీని ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ప్రకృతి లో కాలుష్యం నివారించవచ్చు,ఇందులో భాగంగా జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రామడుగు లక్ష్మి సంపత్ రావు ,ఇంటి వద్దా వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రామడుగు లక్ష్మి సంపత్ రావు అనే రైతులు ముందుకు వచ్చి ప్రకృతి వ్యవసాయంలో భాగమైనారు.అని తెలిపారు.దీనిలో భాగంగా ఒక ఎకరం వ్యవసాయ భూమిలో జీవామృతం (ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం, పప్పుల పిండి ,రసాయనాలు కల పని మట్టి లేదా పుట్ట మట్టి ) తయారు చేసి వాళ్ళ 1 ఎకరం భూమికి పారించడం జరిగింది, అన్నారు.దీనివల్ల భూమిలో ఉన్న మేలుచేసే సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి భూసారం పెరుగుతుంది.అని తెలిపారు.తద్వారా ఆరోగ్య కరమైన మరియు నాణ్యమైన పంట వస్తుందని, వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జమ్మికుంట క్లస్టర్ కో ఆర్డినేటర్ దేవునూరి రవీందర్,ఫీల్డ్ ఫెసిలెటర్ గిరవేన అభిషేక్ యాదవ్, మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# బి.సి.రాజ్యాధికార సమితి

## - సహాయ కార్యదర్శిగా"సారంగం"



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 22:బిసి రాజ్యాధికార సమితి మండల సహాయ కార్యదర్శిగా మండలకేంద్రం నెల్లికుదురుకు చెందిన బండారు సారంగం ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ మేరకు ఆ సమితి మండల అధ్యక్షులు వరిపల్లి ఉప్పలయ్య బుధవారం నియామక పత్రాలు అందజేసినట్లు సారంగం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాల సహకారంతో వెనకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన పదవికి సహకరించిన జిల్లా, మండల అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్,వరిపల్లి ఉప్పలయ్య మండల నాయకులకు బిసి కులాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ గా రహమాన్ నామినేషన్...



## - ప్రవేట్ టీచర్స్,లెక్చరర్స్ సమస్యల కోసం పోరాడుతా..

హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (టీ పి టీ ఎల్ ఏ ) జమ్మికుంట మండల అధ్యక్షులుగా స్రవంతి జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న మహమ్మద్ రహమాన్ బుధవారం ఎలక్షన్ కమిటి గా వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లూరి సంపత్ రావు కి తమ అనుచరులతో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ప్రెసిడెంట్ గా పోటీకి నిలుస్తున్న రహమాన్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు, లెక్చరర్స్ తమ సమస్యల కోసం పోరాడుతానని, అందరికీ హెల్త్ కార్డులు, పిఎఫ్ లు కట్టించడం కోసం యాజమాన్యాలతో పోరాటం చేస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేస్తున్న వారికి సెలవు దినాలు వర్తించేలా కృషి చేస్తానని విద్యావంతులైన ఉపాధ్యాయులు మా విన్నపాన్ని మన్నించి ఈనెల 26న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు చుక్క భాస్కర్, కొండ విజయ్, అంజిబాబు, శ్రీనివాస్, కిషన్,రాజేందర్, తబస్సుమ్, స్వప్న, మమత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో కాంప్లెక్స్ సమావేశాల పరిశీలన...

(తెలంగాణ పత్రిక ప్రతినిది సదాశివపేట జనవరి 22 )మండల స్థాయిలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించి జరిగిందని పాఠశాలల వారీగా హెచ్.ఎంలు, టీచర్లులలో ప్రతిరోజూ 50% పాల్గొనే విధంగా 2 రోజులు ఈ సమావేశాలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సమావేశాలలో ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయడం జరిగిందని,చర్చించిన అంశాలుబేస్‌లైన్‌పై పాఠశాల వారీగా సమీక్షించి మరియు ఫలితాన్ని మిడ్ లైన్ పరీక్షతో సరి పోల్చడం జరిగిందని, ఎఫ్.ఎల్.ఎన్ అమలుపై వివరణాత్మక చేర్చిడం జరిగిందని,ఆన్‌లైన్ ఎఫ్.ఎల్.ఎన్ మరియు సిసిఇ మార్కుల ఎంట్రీ, ప్రతి పాఠశాలకు నెలలో ఒక్కసారైనా సందర్శించే మండల విద్యాధికారి, మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలను సందర్శించినప్పుడు వారు పరిశీలించి అంశాలను చెప్పారని,లెర్నింగ్ అవుట్ కంస్ అనగా సబ్జెక్ట్ వారీగా,క్లాస్ వారీగా వాటి సాధనకు ఏ



విధంగా కృషి చేయాలని,విద్యార్థుల గైర్హాజరు తగ్గించే విధంగా తీసుకోవాల్సిన చర్యలు,విద్యార్థులు చదవడం, రాయడం ఏ విధంగా మెరుగుపరచడానికి మరియు స్కూల్ అసెంబ్లీలో, ప్రతి తల్లిదండ్రుల సమావేశంలో పఠన కార్యకలాపాలను నిర్వహించడానికి,లైబ్రరీ వ్యవధి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ,టెక్స్ట్ బుక్స్,పీరియడ్ ప్లాన్స్,వర్క్ బుక్స్ అలైన్‌మెంట్,పీరియడ్ ప్లాన్‌ల తయారీ వాటి ప్రదర్శన,స్టూడెంట్ ట్రాకర్ యాప్ మరియు ఇతర యాప్‌లపై సందేహాల నివృత్తి, ఎఫ్.ఎల్.ఎన్ మరింత విజయవంతం చేసేందుకు తీసుకున్న చర్యలపై చర్చించి టిఎల్ఎం వినియోగంపై ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం, వర్క్‌బుక్‌లు మరియు వర్క్‌బుక్‌ల సాధారణ ప్రతి అంశాన్ని కూలంకశంగా వివరించడం జరిగిందని, అదేవిధంగా ప్రతి పాఠశాల హెచ్.ఎంల మరియు టీచర్ల సందేహాలను ఆర్పీలు నివృత్తి చేశారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.ఓ, సి.హెచ్.ఎంలు,ఆర్పిలు, సిఆర్పిలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

## - ఎంపీడీవో ఆనంద్

నార్సింగి జనవరి 22 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కు అర్హుల జాబితాలను గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామస్థులకు వెల్లడిస్తున్నారు. బుదవారంగ్రామ సభలను ఇందిరమ్మ కమిటీల సమక్షంలో నిర్వహిస్తున్నామని, నిర్వహించిన గ్రామ సభ వివరాలను స్థానిక ఎంపిడిఓ ఆనంద్ మీడియా కు వెల్లడించారు. మండల పరిధిలోని వివరాలను తెలుపుతూ తహశీల్దార్ కరీం,ఇరిగేషన్ ఏ.ఈ స్వప్న,వ్యవసాయ అధికారి యాదగిరి,ఆర్.ఐ శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ అనుష రెడ్డి, ఎంపీవో సయ్యద్,ఏపీఓ రాజేశ్వర్, కార్యదర్శి నాగభూషణం ల సమక్షంలో అర్హుల జాబితా ను ప్రకటించారన్నారు. రైతు భరోసా కోసం 5580, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 359, కొత్త రేషన్ కార్డులు 538, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 905 జాబితాను ప్రకటించామని వివరించారు. నర్సంపల్లి లో తహసీల్దార్ షేక్ కరీం,మండల వ్యవసాయ అధికారి యాదగిరి,స్వప్న సమక్షంలో రైతు భరోసా 575, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 78, కొత్త రేషన్ కార్డులు 114, ఇందిరమ్మ ఇండ్ల కోసం 242 ల జాబితాను వెల్లడించామని అన్నారు. శేరిపల్లి లో ఎంపీఓ సయీద్, ఎంపిడిఓ ఆనంద్, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లో సమక్షంలో రైతు భరోసా 2046, ఆత్మీయ భరోసా 24, కొత్త రేషన్ కార్డులు 157, ఇండ్లు 284 మంది జాబితాను గ్రామ ప్రజలకు తెలియ జేశామని తెలిపారు. వల్లూరులో తహసిల్దార్ షేక్ కరీం,వ్యవసాయ విస్తీర్ణ అధికారురి విజృంభణ,పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి సమక్షంలో రైతుభరోసా 1489,ఆత్మీయ భరోసా 51,రేషన్ కార్డు 51, ఇంద్రమ్మ ఇళ్లు 139 జాబితాను గ్రామ ప్రజలకు తెలియజేశామన్నారు. బుదవారం జరిపిన గ్రామ సభలలో కొత్తగా ఆత్మీయ భరోసా కోసం 24, రేషన్ కార్డుల కోసం 227, ఇండ్ల కోసం 99 దరఖాస్తులు వచ్చాయని, రైతు భరోసా కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, పేర్లు రాని వారు అధైర్య పడవద్దని, మళ్ళీ దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో అధికారుల తీరుపై గ్రామస్తులు తో బిఆర్ఎస్




పార్టీ బిజెపి పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్హులైన వారి పేర్లు లిస్ట్ లో లేవని అధికారులు అడిగితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారని స్థానిక సంస్థల కోసమే ఈ సభలు పెడుతూ టైం పాస్ చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారిని స్థానిక ఎస్సై,అధికారులు శాంతింపజేశారు.

# ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటల ఉచ్చులో పడకండి...

- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం యొక్క లక్ష్యం.
- యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్.

హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)మండల మరియు పట్టణ కేంద్రాలలో జరిగే గ్రామ సభలలో పాల్గొన్న జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ గ్రామ సభలలో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిజమైన



లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందనీ ప్రజలకు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి! తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ సంక్షేమ ప్రజా పాలనలో, వచ్చిన సంవత్సరంలోనే అనేకమైన ప్రజారంజక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అర్హులైన కుటుంబాలకు ప్రతి పేద ఇంటికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వకుండా నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాలం వెల్లదీసిందని అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికీ రేషన్ కార్డులతో పాటు లబ్ధిదారులకు ప్రతి పథకాన్ని అందజేయడానికి, పారదర్శకంగా అమలు చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి అధైర్యపడవద్దని బుడిగె శ్రీకాంత్ ప్రజలకు భరోసా కల్పించారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి అజయ్, భాను, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి అయ్యేది ఎప్పుడు....??

## -పట్టించుకోని పాలకవర్గం
## - సింగారం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

పాలకుర్తి జనవరి 22(తెలంగాణ పత్రిక):రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పాలకుర్తి మండలం నందు చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి ఏళ్ళు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే మిగిలాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. బుధవారం సిపిఎం ప్రతినిధుల బృందం పాలకుర్తి మండలంలోని చెన్నూర్ రిజర్వాయర్ ను సందర్శించి నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించారు . ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కొంత నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే పబ్బం గడుపుతోందని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా అనేక బహిరంగ సభలో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసి పాలకుర్తి ప్రాంతాన్ని సశ్యశ్యామల%శీ% చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే చెప్పారని గుర్తు చేశారు. ఎం ఎల్ ఎ. గా గెలిచి సంవత్సర కాలం దాటుతున్నను స్థానిక ఎమ్మెల్యే పట్టించు కోక పోవడం విచారకరమన్నారు. రిజర్వాయర్ల నిర్మాణం పనులు నత్తనడక నడవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే అని విమర్శించారు. రైతాంగానికి సాగునీరు ప్రజలకు తాగునీరు కోసం అని రిజర్వాయర్ల నిర్మాణము చేపట్టి నా ప్రభుత్వం కాంట్రాక్టర్లను బదిలీ చేస్తూ రిజర్వాయర్ల నిర్మాణమును ఓట్ల రాజకీయంగా మార్చుతూ గత ప్రభుత్వం కొన సాగిందని తెలిపారు. పనులకు నాసిరకం ఇసుక వాడుతున్నారని రిజర్వాయర్ లోకి నిండుగా నీరు వచ్చిన సందర్భంలో కొట్టుకపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే వర్షాకాలం నాటికి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుటకు కృషి చేయాలని అన్నారు. రిజర్వాయర్ లోపల ముళ్ళకంప, రాతి గుండ్ల తో నిండి వుంది. ప్రస్తుతం చెరువులో వర్షానికి వచ్చిన నీరు తప్ప ప్రాజెక్టు నుండి వచ్చినది లేదు. వెంటనే రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టక పోయినట్లయితే స్థానిక రైతులందరినీ సమీకరించి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని



వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి, నాగయ్య, ఏదునూరి మదార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ఎవరిని శాసిస్తున్నారు..!?

## - దరఖాస్తుల ప్రక్రియ ఇంత ఘోరంగాణా
## - పారిశుధ్య కార్మికులతో దరఖాస్తుల స్వీకార చేయిస్తున్న అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 22:- ముధోల్ మండలం ఎడ్ బిడ్ గ్రామంలో ఈ నెల 21 న కొన్ని అనివార్య కారణాల వల్ల గ్రామసభ సజావుగా జరగలేదు. ఇరు వర్గాల ఘర్షణలో అమాయక ప్రజల దరఖాస్తులు స్వీకరించే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ నెల 24 వరకు ఆయా సంక్షేమ పథకాల కొరకు పేరు రాని వారు దరఖాస్తులు స్థానిక గ్రామ సెక్రటరీ కి ఇవ్వొచ్చని తెలిపారు. ఇక్కడివరకు బాగానే ఉన్నా.. దరఖాస్తుల స్వీకారం గ్రామ పారిశుద్ధ్య కార్మికులు పేదల నుండి పేపర్లు తీసుకుని కోడి గెలికినట్లు ఎవరికి పడితే వారు రాస్తూ. స్థానికంగా ఉన్నా మల్టీపర్పస్ ఉద్యోగికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం చిత్రంగా అనిపించింది. ఒకానొక సమయంలో మాత్రం దరఖాస్తు దారులే స్వయంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నింపి వారికి అందిస్తున్నారు. ఇలా ఎందుకని "తెలంగాణ పత్రిక" ప్రతినిధి అడగగా సెక్రటరీ పక్క ఊరికి వెళ్లడం, మరియు అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల ఆ పని మేమే చేస్తున్నాం అన్నారు. ఒకరైతే ఏకంగా తన ఇంటికి తీసుకెళ్లి పూర్తి చేసుకొస్తానని అనడం విడ్డూరంగా అనిపించింది. కేవలం అది గ్రామ పంచాయతీ కార్యాలయం అయినా సెంట్రల్ జైల్ లోకి ఎవరైనా వస్తారేమో అన్నట్టు కార్యాలయ తలుపుల వద్ద అడ్డంగా టేబుల్ పెట్టేసారు. అదే సమయంలో వచ్చిన ఓ వ్యక్తి పార్టీల పరంగా, రాగద్వేషాలతో తప్పుల తడకగా తమ దరఖాస్తు నింపవద్దు అంటూ కరౌబారిగా పనులు చేసే వ్యక్తికి ముక్కుసూటిగా చెప్పేసాడు. ఏది ఏమైనా ఇచ్చిన దరఖాస్తు ల్లో




సగానికి పైగా తిరస్కరణకు గురయ్యే ప్రమాదం లేకపోలేదు అని దరఖాస్తు దారులు కార్యాలయ సిబ్బందిని చూసి అన్న మాటలివి.

# రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ జనవరి 22 (తెలంగాణ పత్రిక) : కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.



## గుమ్మడవెల్లి గ్రామ సభలో పాల్గొన్న చెవిటి వెంకన్న యాదవ్



తుంగతుర్తి నియోజకవర్గం : ప్రతినిధి : షేక్. జానీ. తెలంగాణ పత్రిక జనవరి 22.సూర్యాపేట జిల్లా : మద్దిరాల మండలంలోని తన సొంత గ్రామమైన గుమ్మడవెల్లి గ్రామంలో బుధవారం రోజున ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ుచ% రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ గ్రామ సభలు

- మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చు
- వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంనేలకొండపల్లి : నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్ధారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు ఇచ్చి ప్రస్తుతం ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో ఇప్పటికే దాదాపుగా అన్ని రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, ఆర్డీవో నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అదనపు కలెక్టర్ తనిఖీ



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. బుధవారం పిట్లం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్ , కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు.

# రెండవరోజు ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 22యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ధర్మారం,ఇబ్రహీంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఆలేరు మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, మండల తహశీల్దార్ దేశ్యా నాయక్,ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉద్దేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు.మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి.జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిచేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము.





## 19 వార్డులో ప్రారంభమైన వార్డు సభ...



నిజామాబాద్ (తెలంగాణ ప్రతిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 ఆర్మూర్ పట్టణంలోని 19 వ వార్డ్ జర్నలిస్ట్ కాలనీలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభను ప్రారంభించిన కౌన్సిలర్ నరసింహారెడ్డి, ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారుల ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్ లావణ్య, 19వ వార్డ్ ఇంచార్జ్ విజయ్ అగర్వాల్ కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 22 (తెలంగాణ ప్రతిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 10,25,26,27,39 వార్డులలో టియుఎఫ్ఐడిసి నిధులు 80 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల బీట్ బజార్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ లో 35 లక్షలతో మరుగుదొడ్లు,మిగులు పనులు పూర్తి కి శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు భారతి రాజయ్య,ఆరుముళ్ళ నరసమ్మ%ాజు% శరన్ నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలి



నిజామాబాద్ (తెలంగాణ ప్రతిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను, ప్రత్యేకించి అద్దె ఇంట్లో ఉంటున్నామని వచ్చే దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్, బులోరో పట్టివేత...



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి22. పోతంగల్ మండలంలోని మంజీరా నది నుండి ఎలాంటి అనుమతి లేకుండా హంగర్గ జల్లపల్లి గ్రామాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను, బొలేరో వాహనం ను పోతంగల్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు సమాచారం పంపించామన్నారు. అక్రమంగా ఇసుక తరలించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఉత్సహంగా జర్నలిస్టుల క్రీడలు. జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ లో ఇందూర్ లెవెన్ జట్టు విజయం

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఇందూర్ లెవెన్ జట్టు విజయం సాధించింది. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను డిసిపి (అడ్మిన్) బసవ రెడ్డి, బాపూజీ వచనాలయం చైర్మన్ భక్తవత్సలం (డిల్లీ) హాజరై పోటీలను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన హిందువులు లెవెన్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేశారు. తదుపరి బ్యాటింగ్ లక్ష్య చేదనలో తడబడి నిజామాబాద్ లెవెన్ జట్టు నిర్ణీత16 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 86 పరుగులు చేసి ఓటమి చెందారు. గెలిచిన టీం ను అభినందించిన ముఖ్య అతిథులు.



## ఇవాళ రేపు జాగ్రత్త..



నిజామాబాద్ (తెలంగాణ ప్రతిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 తెలంగాణను చలి వణికిస్తోంది. ఇవ్వాలా రేపు కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గి, చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలో10 డిగ్రీలలోపే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తూ, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతాయని, ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ప్రజా పాలన గ్రామసభలో నుండే అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**-బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కైన అధికార యంత్రాంగం అంటూ మండిపాటు**
**-పార్టీలకు అతీతంగా అర్హుల ఎంపిక చేపట్టాలి**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో, ప్రజా పాలన గ్రామసభల నుండే, ఎమ్మెల్యే మురళి నాయక్ గూడూరు మండల అధికారుల అందరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ సంవత్సరంలో అడుగుపెట్టి, రెండవ దఫాలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మొదలగు నాలుగు గ్యారంటీల అమలులో, ప్రత్యక్షంగా అధికారులు ప్రతి గ్రామపంచాయతీ లోని ఇంటింటికి తిరిగి సర్వేను చేపట్టి, అర్హులను గుర్తించాలని, గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం హయాములో చేసినట్టుగా కార్యాలయాలలోనే ఉండి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కుమ్మక్కై, అర్హుల స్థానంలో అనార్హులను ఎంపిక చేసినట్లయితే, అట్టి అధికారులను ఉపేక్షించేది లేదని అన్నారు. వారిని రిమిటేషన్ చేసి, వారిని ఇంటికే పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికీ అధికారులు ఎంపిక చేసిన 50%లో ధనికులను, బంగ్లాలను కలిగి ఉన్న వారిని, భూములు కలిగి ఉన్న వారిని, ఉద్యోగాలు చేస్తున్న కుటుంబాలను ఇందిరమ్మ ఇళ్లకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, కొంతమంది బిహారీస్ నాయకులతో అధికారుల కుమ్మక్కై ఈ ఎంపిక చేసినట్టు తనకు సమాచారం ఉందన్నారు. అలాంటివారు ఎవరైనా ఉంటే, అట్టివారిని జాబితా నుండి తక్షణమే తొలగించాలని హెచ్చరించారు. అంతేకాకుండా వ్యవసాయ భూములను కాకుండా, వ్యవసాయేతర భూములను కలిగి ఉన్న వారిని రైతు భరోసా కు ఎంపిక చేసినట్లయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని, దీనివల్ల అధికారులు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, అలాంటివి ఏమైనా ఉంటే తక్షణమే సవరించుకోవాలని, గ్రామసభ సాక్షిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అధికారులను హెచ్చరించారు.

# కామారెడ్డి రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు కటిపల్లి వెంకట రమణ రెడ్డి





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల కామారెడ్డి సబ్ రిజిస్ట్రార్, మరియు కార్యాలయ సిబ్బంది , స్టాంప్ వెండర్లు తనని కలిశారని స్వంత భవనం లేక పాత రాజంపేట లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లు జరగటం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ప్రజలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని, స్థానికంగా వచ్చే ఫిబ్రవరి నెలలో స్వంత భవనంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలై ప్రజలకి ఇబ్బందులు తప్పుతాయని అన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు



లి మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని కోటి స్వప్న..హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వ హయాంలో ఇవ్వనటువంటి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు మరియు గత ప్రభుత్వ హయాంలో మీ సేవ కేంద్రాలలో పెట్టుకున్నటువంటి రేషన్ కార్డులో పేర్ల తొలగింపు మరియు పేర్ల జమచేయుట వంటి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి స్వప్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టినటువంటి ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు పేర్ల మార్పు చేర్పులు ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. సోషల్ మీడియాలో ప్రభుత్వం మీద బురదజల్లే విధంగా వస్తున్నటువంటి వార్తలు ఎవరు పట్టించుకోవద్దు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులు తప్పకుండా ఈ ప్రభుత్వం అందిస్తుంది. అర్హులందరికీ అన్ని పథకాలు అందేలా చూస్తామని దేశిని స్వప్న కోటి తెలిపారు.కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శేఖర్ %డ% శ్రీకాంత్, ఆర్పీ జేరిపోతుల సృజన, సిబ్బంది ఉద్యోగులు కోడెం రాజు, దూడపాక స్వామి, అంగన్వాడి టీచర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు దేశిని శ్రీనివాస్, ఎండి సజ్జు, ఉడత వెంకటేష్, ఆడెపు దేవరాజ్, ఎండి ఖలీల్, మంద సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు అభివృద్ధి : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**-ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ**



నర్సంపేట జనవరి 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో నేడు నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారనీ మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా సాగు చేసే భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నాము.మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా కోనసాగుతాయనీ,ఈ జనవరి 26 న కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్ ముందు మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచితవిద్యుత్తుఅర్హులందరికీఅందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 లకే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు వస్తాయి ఎవరు ఆందోళన చెందవద్దు





**-మండల అధికార్లులు తాసిల్దార్ వివి శకుంతల,ఎం పీ డీ వో ధారావత్ శ్రీను**

తెలంగాణ పత్రిక:జనవరి 22:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోనినాలుగుగ్రామపంచాయతీలురాయపాడు,రామంజగూడెం, పాతూరు,రాఘవపురం,పంచాయతీలలో ఈనెల 26 నుంచి కొత్త రేషన్ కార్డు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, నాలుగు పథకాలను ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుట గురించి ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల తాసిల్దార్ వి వి శకుంతల,ఎం పీ డీ వో ధారావత్ శ్రీను మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన నాలుగు గ్యారెంటీలు ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందుతాయని తెలిపారు అర్హులై రాకుండా ఎవరైనా ఉంటే గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని మండలంలోని అధికారులు పంచాయతీల కార్యదర్శులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి పనిచేయాలని తెలిపారు ఇందిరమ్మ ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇల్లు లేకుండా ఇంటి స్థలం లేకుండా ఉంటే వారికి ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు ప్రజా పాలన గ్రామసభల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆళ్లపల్లి పోలీస్ శాఖ సహకారంతో ముందుకు పోతున్నామని సూచించారు మన మండలంలో ప్రజా పాలన గ్రామ సభలకు అధిక సంఖ్యలో హాజరైన ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తూ అర్హులైన లబ్ధిదారులకు అందరికీ పథకాలు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సీతారామరాజు,ఈజీఎస్ ఈసీ,ఆర్ ఐ బుల్లి బాబు,ఏ ఈ ఓ విజయ్,ఏ పీ ఓ రఘునాథ్,పంచాయతీల కార్యదర్శులు,అన్ని పార్టీల నాయకులు, రైతులు,ప్రజలు,పాల్గొన్నారు.

# మెగా ఉచిత గుండె,- కిడ్నీ ఎముకల వైద్య శిబిరం...





సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం టౌన్ హాల్ లో చేయూత పాస్టర్స్ ఫెలోషిప్, హుజూర్ నగర్ నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు సౌజన్యంతో ఏర్పాటుచేసిన మెగా వైద్య ఉచిత శిబిరంలో అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్స్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కరుణాకర్ రాపోల్, ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ జి సత్యనారాయణ, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ వర్మ ఉద్దరాజు మరియు హైదరాబాద్ నుండి వచ్చిన మహిళ వైద్యులు వైద్య శిబిరానికి ఆరోగ్య సంబంధిత ఇబ్బందులతో పాల్గొన్న 300 మందిలో అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఎకో, యూరిన్ ఎగ్జామినేషన్, క్రియాటినం పరీక్షలు ఉచితంగా నిర్వహించి హాజరైన ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి సంబంధించిన ఇబ్బందులను పరిశీలించి ఉచితంగా వైద్య సహాయం అందించడం జరిగింది.. కార్యక్రమ నిర్వాణ పాస్టర్ కె. జె ఉదయ బాబు, టి కృపానందం, కే సతీష్, ఆర్ ఫిలిప్స్, యోహాన, పి సుందర్ రావు, జి సామేలు, ఎల్ జాన్ వెస్లీ పరిశీలించగా అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ నేరేడుచర్ల ఎక్స్ జడ్పీటీసీ రాపోలు నరసయ్య హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ ఎస్సై ముత్తయ్య, కోడి ఉపేందర్ యాదవ్, మేళ్లచెరువు ముక్కంటి. వైద్య శిబిరాన్ని ప్రారంభించి,ప్రజలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి. వైద్య శిబిరానికి ఉచితంగా సేవలందించడానికి హైదరాబాద్ నుంచి వచ్చినటువంటి డాక్టర్స్ బృందానికి శాలువా పూలబుకేలతో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్స్ డేవిడ్, పాల్, సుధాకర్,గండు సామెల్, దేవ సాయం, రవికాంత్, రాజు, అనొక్, తదితరులు పాల్గొన్నారు వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉచితంగా వైద్య సాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు.

# అర్హులైన వారందరికీ ప్రజాపాలన కార్యక్రమం క్రింద లబ్ధిచేకూర్చడం జరుగుతుంది

**-బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.బుధవారం బాన్సువాడ మున్సిపల్ వార్డ్ నెం. 8,9,10,11 లలో జరిగిన వార్డు సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను వార్డు, గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి జాబితాలో పేర్లు లేనటువంటి వారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు వార్డు, గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో సమర్పించవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం దరఖాస్తు సమర్పించనీ వారు ఆ తదుపరి మున్సిపల్ కార్యాలయంలో గానీ, ఎంపీడీఓ కార్యాలయంలో గాని సమర్పించవచ్చు అని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. వార్డు, గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో అనర్హులు ఉంటే తెలియజేయాలని, అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే పూర్తి వివరాలు తెలియజేయాలని తెలిపారు.అనంతరం నసురుల్లాబాద్, బిర్కూర్ మండలం తిమ్మాపూర్ లలో జరిగిన గ్రామ సభలలో సబ్ కలెక్టర్ పాల్గొని, గ్రామ సభల్లో నిర్వహిస్తున్న వాటిని పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్తులు, పట్టణ వాసులు తెలిపిన అభ్యంతరాలను అధికారులకు తెలియపరుస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయా సభల్లో మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీ నియామకం



వీర్నపల్లి, జనవరి 22,(తెలంగాణ పత్రిక)జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.వీర్నపల్లి మండల అధ్యక్షుడుగా పరమల్ల మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులుగా శీర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల సంతోష్, నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్, అర్బన్ మండల కార్యదర్శి సామల రమేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా అన్నారు ఇప్పుడు ఉగాది తరువాతన



సంగారెడ్డి జిల్లా స్టాపర్ తెలంగాణ పత్రిక జనవరి22)సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్... రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలి ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి.. వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ.12వేలు ఇవ్వాలి.1 గుంట భూమి ఉన్న వారికి రూ.250 రైతు భరోసా కింద వస్తే.. భూమి లేని వారికి రూ.12వేలు వస్తున్నాయి. 1 గుంట భూమి ఉండటం వల్ల ఆ కూలి నష్టపోతున్నాడు.కాంగ్రెస్ సర్కార్ తప్పుకు దరఖాస్తుదారులకు సమాధానంచెప్పలేకఅధికారులుసతమతం..ప్రభుత్వాన్ని తిట్టించుకునే సభలుగామారినగ్రామసభలు .మంత్రులతో పాటు ఎమ్మెల్యే ను గౌరవించుకోవలసిన బాధ్యత ఉంది... ఎక్కడుంది ఆ గౌరవం..ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారు.... ఏడాదికే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం...కాంగ్రెస్నాయకులతప్పులకుఅధికారులుబలవుతున్నారు.. . గ్రామాల్లో ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు.రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలి.అక్కచెల్లమ్మలకు కెసిఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. ..తులం బంగారం సంగతి. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది...ఎలక్షన్లముందుఅందరికీపరమాన్నమన్నారు,ఇప్పుడుఅంద రికీపంగనామాలుపెడుతున్నారు...వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి... పేదలందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వాలు, ఎస్సీ ఎస్టీ లకి ఇళ్ల కోసం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..కార్యక్రమం లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.

# గ్రంథాలయం, బార్ అసోసియేషన్, జిల్లా కోర్టు సంగారెడ్డి..



(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి22)ప్రముఖ న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ సంగారెడ్డి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్లో ఉన్న గ్రంథాలయానికి నూతన క్రిమినల్ మేజర్ చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక సురక్షా సంహిత భారతీయ సాక్ష్యముల చట్టము మరియు వీటితోపాటు భారత రాజ్యాంగం యొక్క నూతన పుస్తకాలను బార్ అసోసియేషన్ గ్రంథాలయం కోరకు గ్రంథాలయ కార్యదర్శి అంజనేయులు కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ గారు మాట్లాడుతూ, గ్రంథాలయాలు మన సమాజంలో చాల ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. గ్రంథాలయాల ఏర్పాటు కొరకు ఒకప్పుడు ఉద్యమాలు జరిగాయి. మన సంగారెడ్డి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్లో ఉన్న గ్రంథాలయం చాల విశాలంగా మరియు అమూల్యమైన పుస్తకాలతో నిండి ఉంది, పుస్తకాలతోపాటు కంప్యూటర్, ఇంటర్నెట్ మరియు వైఫై సౌలభ్యం కూడా ఉంది. ప్రతి రోజు అధిక సంఖ్యలో న్యాయవాదులు తమ వృత్తి పరమైన పుస్తకాలను చదువుకుంటూ మరియు కంప్యూటర్లను ఉపయోగించుకుంటు ఉంటారు. "నా దృష్టిలో గ్రంథాలయాలు జ్ఞానప్రాప్తి భాండాగారాలు", గ్రంథాలయాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరి విరేశలింగం పంతులు చెప్పిన సూక్తి " చిరిగిన చొక్కా అయిన తోడుక్కొ కాని ఒక మంచి పుస్తకం కోనుక్కో " అని గర్తుచేశారు. గ్రంథాలయాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి అని కోరారు. నేడు మన గ్రంథాలయానికి నాకు తోచిన సహాయం చేస్తున్నాను, గతంలో కూడా చేశాను మరియు భవిష్యత్తులో కూడా మన గ్రంథాలయానికి నాకు తోచిన సహాయం చేస్తాను అని తెలిపారు. ఈ కార్యాక్రమంలో న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్, గ్రంథాలయం కార్యదర్శి అంజనేయులు, న్యాయవాదులు రంజిత్, మనోహర్, రాజశేఖర్, వెంకటేష్, శ్రీనివాస్, భాస్కర్, సుభాష్ చందర్, రవి కుమార్, దత్తాత్రి, అదిల్, శ్రీకాంత్, తులసిరాం, చందర్ నాయక్, విశ్వంబర్, రామకృష్ణ, చిత్ర, మహేశ్వరి మరియు తదితరులు పాల్గోన్నారు.

# క్యాట్ ఫలితాలలో నర్సంపేట శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట జనవరి 22(తెలంగాణపత్రికప్రతినిధి)జాతీయస్థాయిలో నిర్వహించిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) లో నర్సంపేట శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ రావు తెలిపారు. తమ పాఠశాల నుండి గత డిసెంబర్ 8వ తారీకు నిర్వహించిన క్యాట్ పరీక్షలో 34 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో క్యాష్ ప్రైస్ పొందిన విద్యార్థిని విద్యార్థులు రిషి, విహాస్ చంద్ర,, సమీక్ష, బుష్రా తెహసిన్ మరియు ప్రవస్తి లకు మెరిట్ సర్టిఫికేట్, మెడల్, క్యాష్ ప్రైస్ అవార్డు ఇవ్వడం జరిగింది.అందుకు సహకరించిన తల్లిదండ్రులని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో సాంకేతికత అనుగుణంగా విద్యా విధానాలు, పోటీ పరీక్షలు విద్యార్థిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో దోహద పడతాయని తెలియజేశారు. అందుకుగాను విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిరంతరం క్రమశిక్షణతో సాధన చేయాలని అప్పుడే వారి లక్ష్యాన్ని చేరుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జి ఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, డీన్ రాజ్ కుమార్, సి- బ్యాచ్ ఇంచార్జ్ చిరంజీవి మరియు తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో చదివి వినిపించిన జాబితా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియజేయాలి

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.బుధవారం పీట్లం మండలం మర్దండ, జోజి గావ్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను గ్రామసభల్లో చదివి వినిపించారు, అట్టి జాబితాల్లో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే వివరాలు తెలియజేయాలని అన్నారు. పథకాలకు అర్హులై ఉండి పేర్లు రానివారు ప్రస్తుత గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామసభలో దరఖాస్తు సమర్పించని వారు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించవచ్చు, నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టు ఇకలేరు..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 22నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వెలుగు దిన పత్రికలు సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ ఇవాళ గుండెపోటు తో మరణించడం చాలా బాధాకరమని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు. పేద ప్రజల కోసం అనేక సమస్యలపై వార్తలు రాసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజల సమస్యలు తీర్చిన వ్యక్తి ఇవాళ లేకపోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం తరపున వారి కుటుంబ సభ్యులకుప్రగడసానుభూతితెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

# గొట్టిపర్తి గ్రామంలో సంస్కృతిక టీం ఆధ్వర్యంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం

### -తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేర్ జానీ.



తెలంగాణ పత్రిక జనవరి 22. సూర్యాపేట జిల్లా : తుంగతుర్తి నియోజకవర్గంలోని గొట్టిపర్తి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమం సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం చే 6 గ్యారంటీలు ప్రభుత్వ పథకాల పైన అవగాహన. గొట్టిపర్తి గ్రామంలో రైతు భరోసా. ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల, పైనా అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్. ఎంపీడీవో ఆర్ ఐ పంచాయతీ కార్యదర్శి సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, కాటి నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, చిరుపంగి రాధ, నిమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన గ్రామసభలకు సుడిగాలి పర్యటనలతో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



### -జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ

### -పదేళ్లుగా రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వని బీఆర్ఎస్ ఆందోళనలు మాని ఆత్మ పరిశీలన చేసుకోవాలి..

### -పాటిమీది గుంపు పల్లె దవాఖాన కాంపౌండ్ వాల్ కు భూమి పూజ

### -అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామన్నా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, గాజులగట్టు గ్రామంలోని, పాటి మీది గుంపు పల్లె దవాఖాన కాంపౌండ్ వాల్ భూమి పూజకు ముందుగా హాజరై, తదానంతరం ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాపాలన గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో, వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు, మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి, వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల తమ పాలనలో, ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను, ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అన్నారు. ఈ విషయం లో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా, పక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. గాజుల గట్టు గ్రామ సభతో పాటుగా గోవిందాపురం దుబ్బగూడెం హరిచంద్ర తండా టిఆర్ఎస్ తండా రాముడు తండా చిరకుంట తండా దామరవంచ చక్ర తండా గ్రామ సభలకు సుడిగాలి పర్యటనలతో మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ తహసిల్దారు సంగు శ్వేతా, మండల అభివృద్ధి అధికారి ఎర్ర వీరస్వామి, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, మాజీ ఎంపిటీసీ లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



భీమారం జనవరి 22(తెలంగాణ పత్రిక ):సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్పల్లి లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ ల ఆధ్వర్యంలో బుధవారం నాడు మాజీ మంత్రి సన్నత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు.ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయ శాఖ చైర్మన్లు చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న వెంకట్ ఇజ్జగిరి మధుకర్ రాజేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదు

### -అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేయలేదు

### -"రీ సర్వే" చేసి అర్హులకు పథకాలు అందేలా చూడాలి

### -గ్రామసభలో గ్రామస్తుల ఆందోళన



భీమారం జనవరి 22(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో గందరగోళం నెలకొంది. లబ్ధిదారుల ఎంపిక కొరకై అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేయలేదని ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపికపై గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ పథకాల జాబితాలో అర్హుల పేర్లు లేవని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అర్హుల పేర్లు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా, ఆత్మీయ భరోసాలోనూ అనర్హులకే అధికారులు అవకాశం కల్పించారని గ్రామస్తులు మండిపడ్డారు. సర్వే తప్పులు తడకగా ఉందని, అర్హులకు పథకాలు అందడం లేదని గ్రామసభ వాయిదా వేసి "రీ సర్వే" నిర్వహించాలని అర్హులకు పథకాలు అందేలా చూడాలంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు అధికారులు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అర్హులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని గ్రామస్తులకు నచ్చజెప్పి గ్రామసభను కొనసాగించారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ కల్పనా, ఎం ఆర్ ఓ సదానందం, ఎం పి డి మధుసూదన్, ఎం పి ఓ సతీష్ రెడ్డి, స్థానిక ఎస్ ఐ శ్వేత,పంచాయతీ సెక్రటరీ కృష్ణమూర్తి మరియు పలు శాఖల అధికారులు సిబ్బంది, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాలొగొన్నారు.

# కేరూర్లో గ్రామ సభ...

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 22మండల కేంద్రంలోని కేరుర్ గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి ఎంపీడీవో శశి ప్రభ మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ కాంగ్రెస్ నాయకులు వినయ్ గౌడ్ వీరన్న మరియు చిన్న గౌడ్ మరియు గ్రామ ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ కార్మికులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు గ్రామ సభలో 261 ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు ఉన్నట్టు గ్రామపంచాయతీ సెక్రటరీ చెప్పుకొచ్చారు అలాగే రేషన్ కార్డులకు 31 రేషన్ కార్డులు యాడ్ అయినట్టు పంచాయతీ కార్యదర్శి చెప్పవచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎమ్మార్వో పలువురు పాల్గొన్నారు రేషన్ కార్డులో పేరు రాని వారి నుండి నూతనంగా రేషన్ కార్డుల




అప్లికేషన్లు స్వీకరించడం జరిగింది అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అందజేసే విధంగా ప్రయత్నం చేస్తామని ఎంపీడీవో శశి ప్రభ చెప్పుకొచ్చారు

# కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటాం..

నిజామాబాద్తెలంగాణపత్రిక)జిల్లాప్రతినిధిజనవరి2ఎంపీఅర్వింద్ ధర్మపురి ఆదేశాల మేరకుఅర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ ద్వారా బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కుల పంపిణీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని 33 మంది బూత్ స్థాయి కార్యకర్తలకు 13.65 లక్షల చెక్కులను అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చనిపోయిన, వివాహమైన, నూతన గృహప్రవేశం, హాస్పిటల్ బిల్లులు తదితర






కేసులకు తన ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్లు, మండలాల అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా జనసేన

### -జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 22ు01ు2025జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి లేఖ పంపించింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొంది.




# ఆధార్ సేవలకు విశేష స్పందన...

యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 22 ఆలేరు పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలకు విశేష స్పందన లభించినట్టు ఆలేరు సబ్ పోస్ట్ మాస్టర్ భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.గత వారం రోజుల నుంచి 150 మందికి పైగా వివిధ రకాలైన ఆధార్ సేవలను ఆలేరు పోస్ట్ ఆఫీస్ నందు ఉపయోగించుకొనడం జరిగిందన్నారు.దీనికి సహకరించిన ఆలేరు మీడియా సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.ఆధార్ సేవలు కావలసిన వారందరూ తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకుంటారని మరొకసారి తెలియజేస్తున్నాను.



# ఆర్మూర్లో మార్కెట్ షెడ్ల ప్రారంభోత్సవం..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22 ఆర్మూర్ పట్టణంలోని అంగడి బజార్ నిర్మించిన వెజ్ టెబుల్స్? మార్కెట్ షెడ్ బ్లాక్ -1, బ్లాక్ -2లను బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేశ్? రెడ్డి ప్రారంభించారు. వీటిని రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్?పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, కౌన్సిలర్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, సర్వసమాజ్ అధ్యక్షుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి

### - ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయం
### - పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టుకు బీఆర్ఎస్
### - ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ధర్నాకు అనుమతి

నల్గొండ బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. తమ మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో రైతు మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.అయితే పోలీసులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలు మహాధర్నాకు అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం జనవరి 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నా కార్యక్రమానికి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# తెలంగాణ ఉప ముఖ్యమంత్రిని కలిసిన అమిగోస్ ముస్కు రమణారెడ్డి

తెలంగాణ పత్రిక సంగారెడ్డి 2025 జనవరి 22 తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరగనున్న కరీం నగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ జిల్లాల పట్టా భద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలసి విజ్ఞప్తి చేశారు ముస్కు రమణా రెడ్డి . ఉదయం ప్రజా భవన్ లో డిప్యూటీ సిఎం తో మర్యాదా పూర్వకంగా సమావేశమై తాజా పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా తన వ్యక్తి గత బయోడేటా ను ఉప ముఖ్యమంత్రి కి అందచేశారు ముస్కు రమణా రెడ్డి. ఇప్పటికే తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి తనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్లను కలసి అభ్యర్థించారు రమణా రెడ్డి. తన బయోడేటా ను పరిశీలించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ యువత ను ప్రోత్సహించడం లో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు. అందరీ అభిప్రాయాలను సేకరించి పార్టీ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. రమణా రెడ్డి అభ్యర్థిత్వాన్ని



కూడా పరీశీలించాలని అధిష్టానం కు తన వంతు అభిప్రాయం గా చెబుతాను అని భట్టి విక్రమార్క చెప్పారు. తన అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.మీ ముస్కు రమణా రెడ్డి కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ జిల్లాపట్టాభద్రులనియోజక వర్గ అభ్యర్థిత్తు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్

జనవరి22(తెలంగాణ పత్రిక)జగిత్యాల రూరల్జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హుల జాబితా ఈరోజు గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోస పథకాలు గ్రామసభల ద్వారా




ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. జనవరి 26 తారీకు నుండి ఈ పథకాలు ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతినిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు.

# హాజ్రత్ ఫతే ఖాన్ సాబ్రీ మజ్జూబ్ రహేమాతుల్లాల లైహి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న





ఫోరమ్ ఫర్ బెటర్ (సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి22) నాయకులు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హాజ్రత్ ఫతే ఖాన్ సాబ్రీ మజ్జూబ్ రహేమాతుల్లాల లైహి 140వ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో పూల చాదర్ ని సమర్పించి దర్గాలో నిర్వాహకుల సమక్షంలో ప్రార్థనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు, శ్రీధర్ మహేంద్ర,ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్, మాట్లాడుతు ఆధ్యాత్మిక భక్తితో ప్రతి ఒక్కరు ప్రేమ,శాంతి, సేవ భావన్ని ఆధ్యాత్మిక ఆచరణలో పొందాలని. హాజ్రత్ ఫతే ఖాన్ సాబ్రీ మజ్జూబ్ రహేమాతుల్లాల లైహి ఉత్సవాలకు వచ్చే భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లు వైభవంగ ఉన్నాయన్నారు. దర్గాను మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూన్నాం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ నాయకులని దర్గా కమిటీ నిర్వాహకులు గులం సమద్ సందాని, వారి బృందం అడ్వకేట్ లు, మహబూబ్ అలీ, మొహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వజీర్ అలీ, జుబెర్ మీరాజ్ హష్మీ,లు పూలమాల వేసిసత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మినీ స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 22 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మన్,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్ డివైఎస్ఓ రవిబాబు, డిఇ నాగేశ్వర్,స్వామి వివేకానంద సమితి సెక్రటరీ, నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# గతంలో ఫామ్ హౌస్ లో లబ్ధిదారులను ఎంపిక చేశారు: సీతక్క

### - నిన్న 3,410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయన్న సీతక్క
### - 96 శాతం గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయని వెల్లడి
### - గ్రామసభలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వ్యాఖ్య

రాష్ట్ర వ్యాప్తంగా నిన్న 3,410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని మంత్రి సీతక్క తెలిపారు. 96 శాతం గ్రామాల్లో ప్రశాంతంగా గ్రామసభలు జరిగాయని చెప్పారు. పదేళ్ల తర్వాత గ్రామసభలు జరిగినందుకు ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గ్రామసభల ద్వారా పథకాలకు లబ్ధిదారులను గుర్తిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫామ్ హౌస్ లో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని దుయ్యబట్టారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వారికే పథకాలు అందాయని విమర్శించారు. తమ ప్రజాప్రభుత్వంలో గ్రామసభల్లో ప్రజల మధ్యే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు.


## సోషల్ మీడియా విషయంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ప్రకటన



ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడా లేని ఓకీలక చట్టం అమలు చేయబోతోంది. సోషల్ మీడియాలో 16ఏళ్ల లోపు పిల్లలను బ్యాన్ చేసే బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభ (102ఓట్లు అనుకూలం, 13వ్యతిరేకం) ఆమోదం లభించగా సెనెట్కు పంపింది. అక్కడ పాసై అమల్లోకి వస్తే టిక్టాక్, ఫేస్బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫామ్లు పిల్లల రిజిస్ట్రేషన్లను అడ్డుకోవాలి. లేకపోతే 50 మిలియన్ డాలర్ల ఫైన్ వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వం కొత్త ప్రణాళికతో ముందుకు సాగడానికి సిద్ధమవుతుండగా, కొన్ని ప్రధాన సాంకేతిక సంస్థలు దీనికి వ్యతిరేకంగా తమ స్వరాన్ని పెంచాయి, తదుపరి విచారణల కోసం బిల్లును ఆలస్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరాయి.ప్రతిపాదిత చట్టం ప్రకారం, 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆస్ట్రేలియన్ పిల్లలు **Instagram, Facebook, Snapchat** మరియు **Reddit**తో సహా సామాజిక ప్లాట్‌ఫారమ్‌లలో ఖాతాలను సృష్టించలేరు. ద్వారా హైలైట్ చేయబడింది బ్లూమ్‌బెర్గ్తక్కువ వయస్సు ఉన్న పిల్లలు తల్లిదండ్రుల అనుమతితో నిషేధాన్ని కూడా దాటలేరు. సామాజిక ప్లాట్‌ఫారమ్‌లు పరిమితిని వర్తింపజేయడానికి బాధ్యత వహిస్తాయి, అయితే ఏదైనా ఉల్లంఘన ప్లాట్‌ఫారమ్‌కు గరిష్టంగా **A$**50 మిలియన్ (**$**32.5 మిలియన్) వరకు జరిమానా విధించవచ్చు. ఇప్పుడు, **Google, Meta,** మరియు **TikTok** తమ ఆందోళనలను ఆస్ట్రేలియన్ సెనేట్‌కు సమర్పించాయి, పిల్లలపై దాని సంభావ్య ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవడానికి చట్టాన్ని ఆమోదించడంలో ఆలస్యం చేయాలని పిలుపునిచ్చారు. ఏదైనా సంభావ్య నిషేధం "వయస్సు హామీ సాంకేతికత యొక్క ఆచరణాత్మక వాస్తవికతను విస్మరిస్తుంది"

# మళ్లీ పడిపోయిన యూరప్ జీడీపీ..!

**జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్,నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది జర్మనీ ఆర్థిక వ్యవస్థ వరుసగా రెండవ సంవత్సరం క్షీణించింది. బుధవారం విడుదల చేసిన ప్రాథమిక అధికారిక డేటా నుండి ఈ సమాచారం అందింది. ఆర్థిక వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉన్న జర్మనీ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ గణాంకాలు విడుదలయ్యాయి. జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఐరోపాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2023లో తగ్గుదల తర్వాత జర్మనీ స్థూల దేశీయోత్పత్తి (ఉఆఖ) గత సంవత్సరం 0.2 శాతం తగ్గిందని ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ తెలిపింది.జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు.**




ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది. దీని కారణంగా, ఫిబ్రవరి 23న షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలు జరుగుతాయి. తదుపరి ప్రభుత్వానికి నాయకత్వం వహించే పోటీదారులు ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి విరుద్ధమైన ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎందుకు సంక్షోభంలో ఉంది?: యూరప్‌లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ ఈ రోజుల్లో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. దీనికి ప్రధాన కారణాలు ప్రపంచ ఆర్థిక మందగమనం, ఇంధన సంక్షోభం, అంతర్గత నిర్మాణ సమ స్యలు. ఇంధన సంక్షోభం: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత సహజ వాయువు సరఫరాలు తగ్గాయి. ఇంధన ధరలు పెరగడం వల్ల పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి,వాటి పోటీతత్వం తగ్గింది. ప్రపంచ డిమాండ్ తగ్గ దల: జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడి ఉంది.కానీ ప్రపంచ మందగమనం, చైనా వంటి ప్రధాన మార్కెట్లలో తక్కువ డిమాండ్ కారణంగా ఆటోమొబైల్, యంత్రాలు,ఎలక్ట్రానిక్స్ రంగాలు ప్రభావితమయ్యాయి. సరఫరాగొలుసు మహమ్మారి నుండి ముడి పదార్థాల సరఫరాలో జాప్యం, పెరుగుతున్న ఖర్చులు పరిశ్రమలను దెబ్బతీశాయి. జనాభా సంక్షోభం: వేగంగా వృద్ధాప్యం చెందుతున్న జనాభా శ్రమశక్తిని తగ్గిస్తోంది. కొత్త తరం కొరత, పెరుగుతున్న సామాజిక సంక్షేమ వ్యయం ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. ద్రవ్యోల్బణం, వినియోగదారుల వ్యయం తగ్గుదల: ఇంధనం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వినియోగదారుల డిమాండ్‌ను బలహీనపరిచింది. దీనికి పరిష్కార మార్గాలు: జర్మనీ తన ఇంధన వనరులను వైవిధ్యపరచాలి, పునరుత్పాదక ఇంధనంలో పెట్టుబడులను పెంచాలి....

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుసగా మూడు రోజుల పాటు లాభాలు చవిచూసిన సూచీలు.. ఐటీ, బ్యాంకింగ్ షేర్ల రూపంలో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. మరికొన్ని రోజుల్లో ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టనుండడం, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరుగుదల, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఓ దశలో సెన్సెక్స్ 700 పాయింట్ల మేర నష్టపోగా.. తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 23,200 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,069.19 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 76,263.29 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 423.49 పాయింట్ల నష్టంతో 76,619.33 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం108.60 పాయింట్ల నష్టంతో 23,203.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.61 వద్ద ఎ÷-లాట్‌గాము గిసింది. సెన్సెక్స్ 30 సూచీలో గురువారం ఫలితాలు ప్రకటించిన ఇన్ఫోసిస్ అత్యధికంగా 6శాతం మేర నష్టపోయింది. బలహీన త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన యాక్సిస్ బ్యాంక్ సైతం 5శాతం మేర క్షీణించింది. దీని ప్రభావం ఇతర బ్యాంక్ షేర్లపైనా పడింది. కోటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్ సైతం నష్టాల్లో ముగిశాయి. జొమాటో, రిలయన్స్,నెస్లే ఇండియా, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

## ఏం గురాయించి చూస్తున్నవ్..
# వీరమల్లు మాట వినాలి..



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ భామనిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహ రవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపం చవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ప్రోమో కూడా విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారు. ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్ట నీకా..?ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా.హే మునిమాణిక్యం చూసినవా..గురా యించిచూస్తుండు బేటా..మన లెక్క తెల్వదు. వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న లిరిక్స్ ఆకట్టుకుం టూ.. అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. పెంచల్ దాస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో పవన్ కల్యాణ్ పాడాడు. ఈ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ చిత్రంలో ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

# ఊహించని న్యూస్..?



సౌత్ ఇండస్ట్రీలో న్యాచురల్ స్టార్ సాయి పల్లవి పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, తమిళం, మలయాళం సినిమాల్లో వరుస హిట్లతో క్రేజ్ సంపాదించుకున్న ఈ టాలెంటెడ్ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం హిందీలో తెరకెక్కుతున్న 'రామాయణం' సినిమాలో సాయి పల్లవి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రణబీర్ కపూర్, యష్ వంటి స్టార్ హీరోలు కూడా ఉన్నారు.గత ఏడాది 'అమరన్' సినిమాతో సాయి పల్లవి పెద్ద విజయాన్ని అందుకున్నారు. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమాకు రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. ఇక ఇప్పుడు ఆమె అక్కినేని నాగచైతన్య సరసన 'తండేల్' అనే చిత్రంలో నటిస్తున్నారు. తమిళనాడు కోయంబత్తూరు జిల్లాలో జన్మించిన సాయి పల్లవి, జార్జియాలో వైద్య విద్యను పూర్తి చేసిన తర్వాత మలయాళంలో 'ప్రేమమ్' సినిమాతో ఎంట్రీ ఇచ్చారు. తొలి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకున్న సాయి పల్లవి, వెండితెరపైకి రాకముందు బుల్లితెరపై డ్యాన్స్ పోటీల్లో చురుగ్గా పాల్గొన్నారు.'ప్రేమమ్' సినిమా సూపర్ హిట్ కావడంతో, మలయాళంలో వరుస సినిమాల్లో అవకాశాలు అందుకున్న సాయి పల్లవి, 2018లో 'కరు' సినిమా ద్వారా కోలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగుపెట్టారు.
తెలుగు ప్రేక్షకులను మాత్రం 'ఫిదా' సినిమాతో కనువిందు చేశారు. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ హిట్లతో స్టార్ స్టేటస్‌ను దక్కించుకున్నారు.
ఇప్పటికే స్టార్ హీరోల సరసన న టించిన సాయి పల్లవి, ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ కథలపైన ఆసక్తి చూపుతున్నట్లు టాక్.
త్వరలోనే ఆమె మహిళా ప్రాధాన్య కథా చిత్రాల్లో నటించబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు ప్రేక్షకులకు కూడా అందించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సాయి పల్లవి కొత్త ప్రయాణం ఎలా ఉండబోతుందో చూడాలి.

## నలుగురితో కలవకపోవడం.. ఒంటరిగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ల ముప్పు..!



న్యూఢిల్లీ: స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసుండటం మానసిక ఆరోగ్యాన్ని చక్కగా ఉంచడంతో పాటు గుండె జబ్బులు, గుండెపోటు, టైప్ 2 డయాబెటిస్, ఇన్ఫెక్షన్ల లాంటి వ్యాధులు రాకుండా నిరోధించే అవకాశం ఉందని తాజా అధ్యయనం తేల్చింది.
యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, ఫుడాన్ యూనివర్సిటీ యూకే బయెబ్యాంక్‌లోని 42 వేల మంది డాటాను విశ్లేషించిన తర్వాత ఈ వివరాలను వెల్లడించింది. నలుగురితో కలవకపోవడం, ఒంటరిగా ఉండటం వల్ల రక్తంలో ఉండే నిర్దిష్ట ప్రొటీన్లు ఇన్ఫ్లమేషన్(నొప్పి, మంట), రోగనిరోధక శక్తి ప్రతిస్పందన, ఒత్తిడి నియంత్రణ వంటి తీవ్ర అనారోగ్య పరిస్థితులను పెంపొందిస్తాయని వారు కనుగొన్నారు.
ఆక్సిటోసిన్ లాంటి హార్మోన్లను ఏడీఎమ్ అనే కీలక ప్రోటీన్ నియంత్రిస్తున్నదని పరిశోధకులు గుర్తించారు. భావోద్వేగాలు, సామాజిక సంబంధాల ప్రాసెసింగ్‌కు బాధ్యత వహించే ఈ ప్రోటీన్ స్థాయిలు ఎక్కువైతే మరణ ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు.

# జాగ్రత్త పడండి..!





*ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు...*



**కళ్ల కింద వాపులు..:** హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమా నించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగేహార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.

**ఛాతిపై బరువు పెట్టినట్లు..:** రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై



పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది.శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.

**ఎడమ వైపు నొప్పి ఉంటే..:** చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చేగుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్‌నొప్పి వచ్చిపోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆనొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదాహార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# మానవసేవయే మాధవసేవ

## మాజీ మండల కోఆప్షన్ నెంబర్ హకీమ్



**పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 22** .పోతంగల్ మండలంలోని జల్లా పల్లి అభాది అంగన్వాడి కేంద్రంలో మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎంఏ. హకీమ్ అంగన్వాడి చిన్నారులకు 30 ప్లేట్లను, కేంద్రానికి టేబుల్ కుర్చీలు ర్యాక్ కేంద్రానికి సరిపడా సామాగ్రిని అంగన్వాడీ టీచర్ జయుకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కు విద్యార్థుల కొరకు 60 ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఏ డాక్టర్ హకీమ్ మాట్లాడుతూ... నా కన్నా ఊరుకి నా ప్రజలకు నా వంతు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నా సొంత గ్రామాలకు ఎంత సేవ చేసిన తక్కువనే అని అన్నారు. మానవసేవయే మాధవసేవ సేవ అంటూ సేవ చెయ్యడం అలవాటు చేసుకున్నానని అన్నారు. ఎల్లవేళలా నా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తాన్నారు. నాపై లేనిపోని అనుమానాలు పెట్టుకోవద్దన్నారు . గ్రామానికి చెడు చేయడానికి నా మనసు ఒప్పుకోదని అన్నారు. ఎవరొచ్చినా నా వంతు సహాయం తప్పగా ఉంటుందా అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి టీచర్ జయ ఆయనకు పూలమాల వేసి శషాలువతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్ మాజీ సర్పంచ్ లు ఏజాజ్ ఖాన్ వివేక్ ఎంపీటీసీ రాములు మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్ షేరు ఉపసర్పంచ్ బీమా ఆమాన్ యూత్ అధ్యక్షుడు ఆరీష్ సజ్జాత్ దేవిసింగ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై పోలీసుల మెరుపు దాడి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22** : నిజామాబాద్ లో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది నరేష్, అనిల్ నాలుగో టౌన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ రోడ్ నంబర్ 7 లో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఒక ఆర్గనైజర్, ఇద్దరు మహిళలు, ఇద్దరు వీటులను పట్టుకున్నారు. వారి నుండి 6 సెల్ ఫోన్లు, నగదును సీజ్ చేశారు.



# ప్రపంచంలో మొదటి ఫెర్టిలో శిశువు జననం



## ఐవీఎఫ్‌కు ప్రత్యామ్నాయ విధానం

లిమా,: 'ఫెర్టిలో' అనే సరికొత్త సంతానోత్పత్తి విధానంతో ప్రపంచంలోనే మొదటిసారి ఓ శిశువు జన్మించింది. ఫెర్టిలో పద్ధతి ద్వారా గర్భందాల్చిన ఓ మహిళ.. పెరూ దేశ రాజధాని లిమాలోని సాంటా ఇసాబెల్ క్లినిక్‌లో బిడ్డకు జన్మనిచ్చింది.

తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్టు వైద్యులు ప్రకటించారు. అమెరికాలోని గేమ్టో అనే సంస్థ ఈ కొత్త సంతానోత్పత్తి విధానాన్ని అభివృద్ధి చేసింది. ప్రస్తుతం సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులు ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్(ఐవీఎఫ్) ద్వారా పిల్లలకు జన్మనిస్తున్నారు. అయితే, ఈ ప్రక్రియ సుదీర్ఘమైనది, ఖరీదైనది కావడం, కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉండటం వంటి సవాళ్లు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నా యంగా గేమ్టో సంస్థ ఫెర్టిలో అనే విధానాన్ని అభివృద్ధి చేసింది. ఐవీఎఫ్ విధానంలో అండాలు పరిపక్వం చెందేలా ప్రేరేపించడానికి దాదాపు 90 హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో ఈ విధానం ఖరీదైనదిగా మారింది.

ఈ ఫెర్టిలో విధానంలో మహిళ నుంచి అండాన్ని సేకరించి ల్యాబ్‌లో పరిపక్వం చెందేలా చేస్తారు. ఇందుకు ఇండ్యూస్డ్ ప్లూరిపోటెంట్ స్టెమ్ సెల్స్(ఐపీఎస్‌సీ) నుంచి సేకరించే ఓవరియన్ సపోర్ట్ సెల్స్(ఓఎస్‌సీ)ను వినియోగిస్తారు. దీంతో హార్మోన్ ఇంజెక్షన్ల అవసరం గణనీయంగా తగ్గడంతో పాటు మొత్తం ప్రక్రియ వేగవంతం అవుతుందని, సైడ్ ఎఫెక్ట్స్ తగ్గుతాయని గేమ్టో సంస్థ చెప్తున్నది. అండం పరిపక్వం చెందిన తర్వాత చేసే మిగతా ప్రక్రియ మొత్తం ఐవీఎఫ్‌లానే ఉంటుంది.

# రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి

## ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్



**ఏటూరు నాగారం జనవరి22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్ .సిబ్బందితో కలిసి .ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏటూరు నాగారం గ్రామంలో వాహనదారులకు విద్యార్థులకుయువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. నిబంధన ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది. విద్యార్థిని .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 22 ( తెలంగాణ పత్రిక )**కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాప్రా డివిజన్ మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిరంతరం ప్రజా సేవలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జనవరి 22 ( తెలంగాణ పత్రిక)** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ గ్రామంలో 18 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డీజీమ్ సతీష్ ఏ ఈ సందీప్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ శివ గౌడ్, చక్రపాణి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కు వ్యాక్సిన్..



మాస్కో: మారుతున్న జీవన శైలి.. ఉరుకుల పరుగుల జీవితం.. ఆహారంలో మార్పుల కారణంగా వ్యాధులు మనల్ని చుట్టుముడుతు న్నాయి. కొత్త కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తో ంది. ఒకప్పుడు ఇంటి పంట.. ఇంట్లో వండిన వంటను మాత్రమే తినేవారు. రసాయనాలు లేని పంటలు పండించేవారు. ఎలాంటి విషతుల్యం కాని పాలుతాగేవారు. నిల్వ చేయని మాంసం తినేవా రు. దీంతో అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు తక్కువగా వచ్చేవి. కానీ, మారుతున్న కాలంతో జీవన శైలిలోనూ మార్పులు వస్తున్నాయి. వ్యవసాయంలో రసాయనాల వినియోగం విపరీతం గా పెరిగింది. పాలను రసాయనాలతో నిల్వ చేస్తున్నారు. వాటినే మనం తాగుతున్నాం. ఇక మాసం కూడా ఫ్రీజ్ చేసి అమ్ముతున్నారు. ఇలా అన్ని ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయి. దీంతో దీర్ఘకాలిక వ్యాధులు మనల్ని చుట్టుముడుతున్నాయి. ఇందులో క్యాన్సర్ ఒకటి. ఇటీవలి కాలంలో క్యాన్సర్ వాధితులు గణనీయ ంగా పెరుగుతున్నారు. వ్యాధికి అత్యాధునిక వైద్యం అందుబాటు లోకి వచ్చినా.. చాలా మంది వ్యాధితో మృతిచెందుతున్నారు. ఇందుకు కారణం.. వ్యాధిని తొలి దశలోనే గుర్తించకపోవడం. ఈ తరుణంలో వైద్యరంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. ఇందుకు రష్యా కేంద్రంగా మారింది. క్యాన్సర్‌ను నయం చేసే వ్యాక్సిన్‌ను రూపొందించింది. అంతేకాదు.. దీనిని దేశంలోని రోగులకు ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. ఎంఆర్ఎన్ఏ ఆధారితంగా రూపొందించిన ఈ వ్యాక్సిన్‌ను వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామని రష్యా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తరఫున రేడియాలజీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ జనరల్ డైరెక్టర్ అంద్రే కప్రిన్ ప్రకటించారు.

కరోనా నుంచి రక్షణ కోసం ప్రస్తుతం ఉపయోగిస్తున్న కొన్ని టీకాలు మెసెంజర్ ఆర్ఎన్ఏ(ఎంఆర్ఎన్ఏ) పోగుల ఆధారంగా పనిచేస్తాయి. అవి కరోనా వైరస్‌ను గుర్తించేలా మానవ రోగ నిరోధక వ్యవస్థకు శిక్షణ ఇస్తాయి. అలాగే రష్యా తయారు చేసిన క్యాన్సర్ వ్యాక్సిన్ కూడా ఇదే తరహాలో పనిచేస్తుంది. ఆర్ఎన్ఏ(రిబో న్యూక్లియర్) అనేది ఒక పాలిమెరిక్ అణువు. ఇది జీవ కణజాలంలో చాలా జీవ సంబంధమైన విధులకు అవసరం. మెసెంజర్ ఆర్ఎన్ఏ పీస్‌ను వ్యాక్సిన్ ద్వారా శరీరంలోకి ప్రవేశపెడతారు. తద్వారా కణాను ఒక నిర్దిష్టమైన ప్రొటీన్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రేరేపిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ ఈ ప్రొటీన్‌ను గుర్తిస్తుంది. దానితో పోరాడడానికి ప్రతినిరోధకాలను ఉత్పత్తి చేస్తుంది.

# పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి?

విజయవాడ, : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీకి తలనొప్పిగా తయారైన ఎమ్మెల్యేల్లో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఒకరు. పార్టీ నేతలతో వివాదాలు, కక్ర పెత్తనం, దూషణలతో తీరు మార్చుకోమని పార్టీ పెద్దలు పదేపదే చెబుతున్నా ఆయనలో మాత్రం మార్పురావడంలేదు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బెల్ట్‌షాపులపై దాడుల పేరుతో చేసిన హడావుడితో టీడీపీ ఇరకాటంలో పడింది. రాష్ట్రంలో ఎక్కడా బెల్ట్‌షాపులే లేవని ఓ పక్కన ఎక్సైజ్ మంత్రి మొదలుకుని ముఖ్యమంత్రి వరకు గొప్పలు చెబుతుంటే అధికార పార్టీ ఎమ్మెల్యే రోడ్లపై పరుగులు తీస్తూ బెల్టు దుకాణాల్లో తనిఖీలు చేస్తూ, అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకోవడం కలకలం రేపింది. ఎమ్మెల్యే ఇలా ఎందుకు చేశారనే దానిపై రకరకాల వాదనలు ఉన్నా టీడీపీ నేతలు మాత్రం ఎమ్మెల్యే తీరును తప్పు పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే కొలికపూడి కంత్ర వర్సీకి కేరాఫ్ అడ్రస్ అయ్యారు. అధ్యాపక వృత్తి నుంచి అమరావతి ఉద్యమంలోకి అడుగుపెట్టిన కొలికపూడి శ్రీనివాసరావును ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రిజర్వుడు నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశం లభించింది. కూటమి ప్రభంజనంలో సునాయసంగానే గెలిచారు. గెలిచిన తర్వాత ఎమ్మెల్యే తీరులో ఒక్కసారిగా మార్పు వచ్చింది. నియోజక వర్గం మొత్తం తన చెప్పు చేతల్లో ఉండాలనే ధోరణిలో ఉండటంతో స్థానికంగా విభేదాలు మొదలయ్యాయి. దీనికి తోడు స్థానికంగా ఉండే కుల, వర్గ రాజకీయాలు కూడా ఎమ్మెల్యేకు మింగుడు పడలేదు.

# పథకాల జాబితాలో అర్హులకు మొండిచేయి

## డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల – ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక)**ప్రజా పాలన గ్రామ సభలో ప్రకటించిన పథకాల జాబితాలో అర్హులకు మొండిచేయి చూపారంటూ సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఈనెల 26 నుంచి అమలు చేయబోతున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా నాలుగు పథకాలను పూర్తిస్థాయిలో అర్హులైన వారికి అందించాలని ప్రభుత్వం గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా బుధవారం నరసింహాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు విడుదల చేసిన జాబితాలో అర్హులైన వారి పేర్ల కంటే అనర్హత గల వారికి ముందు ప్రాధాన్యత ఇచ్చి నిజమైన లబ్దిదారులను విస్మరించడం బాధాకరమని అర్హత కలిగిన వారిని మళ్లీ దరఖాస్తు చేసుకోమనడం కాలయాపన చేయడమేనని గతంలో ప్రజా పాలన దరఖాస్తులను ప్రామాణికంగా తీసుకుని అర్హత గల ప్రతి ఒక్కరికి ఆయా పథకాలు పారదర్శకంగా అందించాలని ఆయన కోరారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక...

**జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్ర్రాలలో దరఖాస్తు చేసుకోవాలి.**
**అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
**పిట్లం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న.**
**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:**రదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పిట్లం మండలం గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ తేజస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.

## 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్

# అరచేతిలో వైకుంఠమా?




**అమరావతి,:** గత వారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్–2047' డాక్యుమెంట్ .. నియో లిబరల్ విధానాలు మరింత త్వరితగతి అమలుకు రోడ్ మ్యాప్. అడ్డూ అదుపు లేని కార్పొరేట్ దోపిడీకి రెడ్ కార్పెట్. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్–2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ–కార్పొరేట్ విధానాల కలబోత కాగా.. అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలంద రికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి– ఉద్యోగ కల్పన, నైపుణ్యం–మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి–4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు? పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)? నాలుగు 'పి' ల ఫార్ములా తెర మీదికి తెచ్చారు. అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చిన ట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర పి–4 సిద్ధాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది.

## నారాయణపూర్ గ్రామ సభలో

# పాల్గొన్న మంత్రి ఉత్తమ్ ,పొన్నం

గంగాధర జనవరి 22 (తెలంగాణ పత్రిక) : కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన నారాయణపూర్ గ్రామ సభకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపూర్ ప్రాజెక్ట్ రాష్ట్రంలో ఉన్న ప్రాధాన్య ప్రాజెక్ట్ కింద నిధులు విడుదల చేసి ఈ ప్రాజెక్టుని ఒక సంవత్సరం లోపల పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం వేల లక్షలతో ఖర్చు పెట్టి నామ మాత్రంగా ఆయకట్టు నిర్మించింది అని మన ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు అయ్యేలా నిర్మిస్తుందని తెలిపారు. అదేవిధం గా నారాయణపూర్ లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. అందరికీ ఇందిరమ్మ ఇళ్ళకి ఐదు లక్షల రూపాయలు ఎస్సీ ఎస్టీలకు అదనంగా మరో లక్ష రూపాయలు కలిపి ఆరు లక్షలు ఇస్తామని పేర్కొన్నారు. ఒకేసారి రైతు భరోసా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రైతు భరోసా కింద గత ప్రభుత్వం పదివేల రూపాయలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 20% పెంచి 12 వేల రూపాయలు ఇస్తుందని తెలిపారు పంట వేసిన వెయ్యకున్న వ్యవసాయ యోగ్యమైన భూమి మొత్తానికి సంవత్సరానికి 12,000 రూపాయలను ఇవ్వనున్నామని తెలిపారు భూమిలేని వ్యవసాయ కూలీల కూడా 26 నుండి ప్రతి కుటుంబానికి



12 వేల రూపాయలు ఇస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఆరు కిలోల సన్న బియ్యం ఇస్తామని సభాముఖంగా తెలియజేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో ఉన్నా రైతులకు గత ప్రభుత్వం చాలా సార్లు రోడ్డెక్కిన తర్వాతనే నీటిని విడుదల చేసిందని కానీ మన ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడకూడదని జనవరి మాసంలోనే నీటిని విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది అని తెలిపారు. అదేవిధంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఎమ్మార్వో అనుపమరావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హస్పటల్లో

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 22:ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నకిరేకల్ మండలం, ఓగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రతినెల చికిత్సలు నిర్వహించే ఏ ఎన్ సి రిజిస్టర్ సైతం పరిశీలించారు. పి హెచ్ సి లో ప్రసవాలు లేక పోవడంపై ఆమె మాట్లాడుతూ జీరో డెలివరీలు ఎందుకు ఉన్నాయని అడిగారు. ఇక్కడ డెలివరీలు నిర్వహిస్తున్నారా? సి సెక్షన్ చేస్తున్నారా? డాక్టర్లందరూ విధులకు హాజరవుతున్నారా అని వైద్య అధికారిని ప్రశ్నించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుండి పేద ప్రజలే ఎక్కువగా వస్తారని ,వారికి సరైన వైద్య సేవలనందించి వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ డాక్టర్ల పైనే ఉందని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం డాక్టర్లు, సిబ్బందితోపాటు, లక్షల రూపాయలు వెచ్చించి సౌకర్యాలను సైతం కల్పిస్తున్నదని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించినట్లయితే మాత, శిశు సంరక్షణతో పాటు, మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని, జిల్లా స్థాయి ఆస్పత్రులపై భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఏలాంటి సమస్య లేకున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను కావాలని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించినట్లు తమ దృష్టికి వస్తే అలాంటి డాక్టర్ల లైసెన్సు రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప సమస్య ఉన్న కేసుల విషయంలోనే పై ఆసుపత్రులకు రెఫర్ చేయాలని చెప్పారు.

# గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 22:ప్రజా పాలనలో భాగంగా మండల కేంద్రంలోని కేరూర్ గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి ఎంపీడీవో శశి ప్రభ మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ కాంగ్రెస్ నాయకులు దర్శి వినయ్ గౌడ్ వీరన్న పటేల్ మరియు చిన్న గౌడ్ మరియు గ్రామ ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ కార్మికులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు గ్రామ సభలో 261 ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు ఉన్నట్టు గ్రామపంచాయతీ సెక్రటరీ చెప్పుకొచ్చారు అలాగే రేషన్ కార్డులకు 31 రేషన్ కార్డులు యాడ్ అయినట్టు పంచాయతీ కార్యదర్శి చెప్పవచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎమ్మార్వో పలువురు పాల్గొన్నారు రేషన్ కార్డులో పేరు రాని వారి నుండి నూతనంగా రేషన్ కార్డుల అప్లికేషన్లు స్వీకరించడం జరిగింది అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను



అందజేసే ప్రయత్నం చేస్తామని ఎంపీడీవో శశి ప్రభ చెప్పుకొచ్చారు రేషన్ కార్డులో లిస్టులో పేరు రానివారు ఎవరు కూడా చెందొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా రేషన్ కార్డు వచ్చే విధంగా చేస్తాం

## సమాజం లో జర్నలిస్టులది కీలకమైన పాత్ర- సిఐ ఈ హరికృష్ణ
## - తెలంగాణ వాణి క్యాలెండర్ ఆవిష్కరించిన మండల అధికారులు



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జనవరి 22 ) ప్రజల సమస్యలపై నిరంతరం వార్తలు రాసే జర్నలిస్టులు ముఖ్యపాత్ర వహిస్తున్నారని అని కమలాపూర్ సిఐ ఈ హరి కృష్ణ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలంగాణ వాణి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను కమలాపూర్ సిఐ ఈ హరికృష్ణ, ఎంపీడీవో గుండె బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో ప్రజా సమస్యలను అధికారుల మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వాళ్లే జర్నలిస్టులని వారు అన్నారు. కమలాపూర్ మండలంలోని తెలంగాణ వాణి రిపోర్టర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయు ) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పని చూస్తున్నారని రమాకాంత్ ని మండల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఈ హరికృష్ణ, ఎంపీడీవో గుండె బాబు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) రాష్ట్ర కార్యదర్శి కమలాపూర్ మండల గౌరవ అధ్యక్షులు మౌటం కుమార్ స్వామి, మాజీ ఎంపీపీలు మాట్ల రమేష్,తడక శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, మరియు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) మండల సహాయ కార్యదర్శి ఎండీ సందాని, సభ్యులు డాకూరి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు విష్ణు దాసు వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ఆవిష్కరణ

చెన్నూర్/జనవరి 22 (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంట శ్రీశైలం, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనుగుల బీరయ్య, మందమర్రి ఆరో వార్డ్ ఇన్చార్జి అంకం రాజకుమార్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు చేగొండ రాజయ్య, మందమర్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేగొండ శంకరయ్య, కడారి జీవన్ కుమార్, వ్యాపారవేత్త రావికంటి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గుంట శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ పత్రికలు సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నయి అన్నారు. ముఖ్యంగా తెలంగాణ పత్రిక ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో పత్రిక మరింత అభివృద్ధి చెంది సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభిమానాలను చూరగొనాలని



ఆయన ఆకాంక్షించారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రజల్లోకి వాస్తవాలను తెలియజేస్తూ కీలక పాత్ర పోషిస్తున్నటువంటి పాత్రికేయులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

### - ఆర్టిజన్స్ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్-జిల్లా జేఏసీ చైర్మన్ మేడె మారయ్య-సూర్యాపేట లో మూడో రోజుకు చేరిన ఆర్టిజన్ ల రిలే నిరాహార దీక్షలు

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22 :విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్, జిల్లా జేఏసీ చైర్మన్ మేడే మారయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను జూనియర్ లైన్ మెన్ లు గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం,యాకయ్య, జిల్లా వైస్ చైర్మన్ తిరపయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దాసోజు రవీంద్ర చారి, డివిజన్ ప్రెసిడెంట్ సంకేపల్లి దయాకర్ రెడ్డి, మహిళా నాయకులు నిమ్మనగోటి నాగమణి, జి, దీప్తి, పి, లక్ష్మమ్మ, జి, శివలీల, ఎండీ సఫియా, ఈశ్వరమ్మ, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

## అరగంటలో ముగిసిన గ్రామసభ

# -పట్టుమని 20 మందిలేరు..!?

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 22:- అధికారులు గ్రామ సభలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించినందున గ్రామస్థాయిలో అందుబాటులో ఉండే మండల మరియు గ్రామ స్థాయి అధికారులు పర్యవేక్షణ కొరకు వచ్చిన సూపర్వైజర్లు సైతం తూతూ మంత్రంగా వచ్చామా..! విన్నమా..! చూసామా..! అనేలా వ్యహరించి పైస్థాయి అధికారులకి గ్రామసభ నిర్వహించియినట్లు ఐపోనిస్తున్నారు. అలా వచ్చిన గ్రామ ప్రజలకి వినిపించినా వినిపించకపోయినా పేపర్లో రాసింది చదివేసి పది నిమిషాల్లో గ్రామ సభ రిజిస్టర్ లో వచ్చినవారి సంతకాలు తీసుకుని మమ: అనిపించేశారు. ఇంతకీ ఎవరికి అర్ధమయ్యింది. ఏ అంశాలు అనేవి స్పష్టంగా చెప్పలేకపోయారు. కేవలం రేషన్ కార్డ్ ల కోసం అప్లికేషన్లు తీసుకుంటామని చెప్పడంతో జిరాక్స్ సెంటర్ల వద్ద తెలిసి తెలియని సమాచారంతో నకలు పాత్రలను తీసుకెళ్లి ఇచ్చే ప్రయత్నం చేశారు.





# ధీవీస్ సౌజన్యంతో. అంగన్వాడి భవనం శంకుస్థాపన
# పంట కాలువలో ఉన్న గుర్రపుడెక్క ఆకు తొలగింపు.

### రైతు సంఘం మండల అధ్యక్షులు
### మామిడి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 22: యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని గోకారం చెరువు కత్వ నుండి నెమలి కాల్వ వరకు కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగించాలని దివిస్ కంపెనీ యజమాన్యానికి రైతు సంఘం మండల అధ్యక్షుడు మామిడి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో. జాలు కాలువ రైతులు విజ్ఞప్తి చేశారు ఆ విజ్ఞప్తి మేరకు దివిస్ కంపెనీ సౌజన్యంతో ఇటాచీలను ఏర్పాటు చేశారు కాల్వలో నీరు వెళ్లకుండా అవరోధంగా ఉన్న గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను ప్రారంభించారు మరియు జాలు కాలువ గ్రామంలో దివిస్



సహకారంతో అంగన్వాడి భవనానికి 20 లక్షలు ఇచ్చిన సందర్భంగా దివిస్ కంపెనీ యజమాన్య దాతృత్వానికి రైతులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారుఎస్ కృష్ణ ఎం మల్లయ్య కె వెంకటేష్ ఏ నరేందర్ పి శ్రీనివాస్ రెడ్డి ఎస్ సుమన్ రెడ్డి ఎం రాజ్ కుమార్ ఎస్ హుస్సేన్ ఉన్నారు

## సంగం .గ్రామసభ ప్రజాపాలనలో ప్రజలు పెట్టుకున్న
## దరఖాస్తుల వివరాలు, చదివినిపించడం తప్ప మరేమీ లేదు.

### యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా
### కార్యదర్శి కందుల తానేష్ గౌడ్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 22. మీడియా ద్వారా మాట్లాడుతూ అధికారులు గ్రామ సభలలో కనీస సమాచారం లేకుండా, లబ్ధి దారుల వివరాలను అడిగి ఎవరిని ఎంపిక చేయలేదని.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెబుతుంటే గ్రామ సభలలో అధికారులు లబ్ధిదారులను గుర్తించకపోవడం వెనుక మతలబ్ ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని.,సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో లబ్ధి దారుల జాబితా తయారు అవుతదనే విమర్శలు వినిపిస్తూస్తున్నాయని. ఆ విధంగా జరిగితే ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.గ్రామంలో మళ్లీ గ్రామ సభ జరిపైనా ప్రజలందరి సమక్షంలోనె లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని,అధికారులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన నిరుపేద ప్రజలను గుర్తించి వారికి



మొదటి విడుతలోనే న్యాయం చేయాలని అన్నారు.పేరుకు గ్రామ సభ జరిపాము అని చెప్పుకోవడానికి తప్ప మరొకటి ఏమీ లేదని అన్నారు.

## బేటి బచావో బేటి పడావో"

# పోస్టర్స్ ఆవిష్కరించిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 22 (తెలంగాణ పత్రిక): జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయం లోని కలెక్టర్ చాంబర్ లో "బేటి బచావో బేటి పడావో" పోస్టర్స్ ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆవిష్కరించారు. జనవరి 22 నుండి మార్చి 8, మహిళా దినోత్సవం నాటి వరకు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేయడానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించడం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం (పిసిపిఎన్డిటీ ఆక్ట్ 2004) గురించి అవ గాహన కార్యక్రమాలు, ఆడపిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం, జెండర్ సమానత్వం గురించి అవగాహన కార్యక్రమాలు, గత సంవత్సరం ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన మొదటి 10 మంది విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవం జనవరి 26 సందర్భంగా సన్మాన కార్యక్రమం, కళాశాలల్లో విద్యార్థులకు, గ్రామ స్థాయి నుండి మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం.ఆడపిల్లల్ని పుట్టనిద్దాం-ఆడపిల్లల్ని రక్షిద్దాం-ఆడపిల్లల్ని చదవనిద్దాం-ఆడపిల్లల్ని అన్ని రంగాలలో ప్రోత్సహిద్దాం...అనే నినాదంతోని వివిధకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమఅధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, సూపరింటెండెంట్ విజిత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ వాసవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ - ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం - అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు - పంట వేసినా, వేయకున్నా రైతు భరోసా - భూమిలేని కూలీకి 12,000 - ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి






కరీంనగర్ జనవరి 22 (తెలంగాణ పత్రిక) :అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లే కుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు. సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతు న్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు.మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయం లో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## గ్రామసభ లో పాల్గొన్న మండల అధ్యక్షుడు



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 22వట్ పల్లి మండల కేంద్రము లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు గ్రామపంచాయతీ కార్మికులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు మరియు మండల అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ పాటిల్ గ్రామ అధ్యక్షులు దిగంబర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగారెడ్డి గోపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి దశరథ్ యువజన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఇట్టి గ్రామ సభలో ఇంద్రమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని మండల అధ్యక్షులు రమేష్ జోషి చెప్పుకొచ్చారు ఈ ఇందిరమ్మ ఇల్లు అనేది ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఎంత తొందరలో వీలైతే అంత తొందరగా వచ్చే విధంగా అర్హులందరికీ అందిస్తాం

## వేయ్యి గొంతులు, లక్ష డప్పుల మహాసభకు, మాదిగలంత సిద్ధం కావాలి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 22:తెలంగాణ రాష్ట్రం లో,ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని, అమలు చేయించుకోవడం కోసం మాదిగల తో పాటు అన్ని సామాజిక వర్గాలు మనకు మద్దతుగా, తోడుగా కదిలాయని,ఇక మిగిలింది జర్నలిస్టులు మాత్రమేనని అయితే ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో, నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల నినాదం తో, మాదిగ కులస్తులందరు ఈ సమావేశానికి రావాలని, మాడుగులపల్లి మండల జర్నలిస్టు సోదరులందరు కూడా మాదిగలకు, అండగా, తోడుగా, నిలిచేందుకు ఎస్ సి వర్గీకరణ జరిగే వరకు, వర్గీకరణ కోసం పోరాడుతున్న అన్న, మందకృష్ణ మాదిగకు తోడుగా నిలవాలని, (ఎమ్ జె ఎఫ్) మాడుగులపల్లి మండల ఉపాధ్యక్షుడు చిట్యాల సురేందర్ మాదిగ కోరారు.

## లారీ డ్రైవర్ లకు రోడ్డు భద్రత పై అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 22 ( తెలంగాణ పత్రిక) రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా ట్రాఫిక్, రూల్స్ పై, లారీ డ్రైవర్స్, అవగాహన కల్పిస్తున్న ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రవీందర్ రెడ్డి, ఏఎంవి ఐ, శ్రీనివాస్, ఏ ఎం బి ఐ కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## మర్పడగలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ




కొండపాక, జనవరి 22, (తెలంగాణ పత్రిక):డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కొండపాక మండలం మర్పడగలో జిల్లా ఉపాధ్యక్షులు బాకి చంద్రభాను, రాష్ట్ర కౌన్సిలర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మర్పడగ ప్రధానోపాధ్యాయులు బైరయ్య, ఉపాధ్యాయులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేసేటటువంటి సంఘంగా అభివర్ణించారు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తుందని అన్నారు.డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యల పట్ల సామాజిక సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావలసిన పెండింగ్ డీఏలను పిఆర్సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 317 జీవోను సవరించి ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లేపల్లి శ్రీనివాస్, అంజయ్య, రంగారావు, బాలయ్య, కనకయ్య, గీత, మమత తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభలో పాల్గొన్న వార్డు ఇన్చార్జి బైరి నాగమణి

సిద్దిపేట, జనవరి22(తెలంగాణ పత్రిక):సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో బుధవారం ప్రజాపాలన వార్డు సభ నిర్వహించారు.వార్డు సభలో కాంగ్రెస్ పార్టీ స్థానిక వార్డు ఇన్చార్జి బైరి నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడు తూ రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ప్రభుత్వము గుర్తించిందన్నారు.అర్హులై ఉండి వారి పేర్లు

జాబితాలో రానట్లయితే దిగులు చెందవద్దన్నారు.మళ్ళీ దరఖాస్తులు తీసుకుని అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతదన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెండాలపాడు గ్రామ సభలో గంధరగోళం

- గ్రామ సభలలో పాల్గొన్న అధికారులను నిలదీసిన నిజమైన లబ్ధిదారులు- సభలో పాల్గొన్న ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు- ఆత్మీయ భరోసాలో అనేకమంది పేర్లు గల్లంతు కావడంతోమండిపడుతున్న ప్రజలు-రేషన్ కార్డ్ ఎంపిక ప్రక్రియలో అర్హులకు అన్యాయం జరుగుతుందంటూ అధికారులను నిలదీసిన గ్రామ ప్రజలు







చంద్రుగొండ మండలం, జనవరి 21( తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు కట్టిస్తామని ఆనాడు ప్రజాపాలన సభలలో ప్రజలకు ఇచ్చిన మాట కానీ నేడు ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు చెందకుండా ఇల్లు ఉన్న వారికే ఇల్లు కేటాయింపు ప్రక్రియ జరుగుతుందని ఇల్లు రాని పేద ప్రజలు అధికారులను, నాయకులను నిలదిశారు. ఇల్లు కలగానే మిగిలిందని గత ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని ఈ ప్రభుత్వంతోనైనా మా కల నెరవేరుతుందని మేము ఎంతగానో మార్పు కోరుకొని ఈ ప్రభుత్వానికి పట్టం కట్టామని ఈ ప్రభుత్వం తోనైనా మా బ్రతుకులు బాగుపడతాయని ఎంతగానో ఆశించామని కానీ మా ఆశ ఆడియసలై ఆవిరైపోయాయని ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేద లబ్ధిదారులు నిరాశకు గురై అధికారులను నిలదీశారు. నిజమైన ఇల్లులేని పేద ప్రజల జాబితా కాదని ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యం గానే కనిపిస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లు ఉన్న వారికి ఒకే కుటుంబంలో చెందిన రెండు నుంచి మూడు ఇండ్లు మంజూరు చేశారని ఈ ఎంపిక ప్రక్రియలో చాలా అవకతవకలు చోటుచేసుకుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నాయకులు ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారులను పేద ప్రజలకు చెందాల్సిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సర్వే చేసి మొదట పేద ప్రజలకే చెందేలా ప్రక్రియ చేపట్టాలని కోరారు. మొదటగా కార్యక్రమంలో పాల్గొన్న చంద్రుగొండ ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ అర్హత ఉన్న, పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని , పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, దరఖాస్తులు సమర్పణకు చివరి తేదీ ఏమీ లేదని, అపోహాలు తప్పుడు వార్తలు నమ్మవద్దు అని అన్నారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని కేవలం దరఖాస్తుల స్వీకరణ జా బితా మాత్రమే అని అన్నారు. ఎంపీడీవో అశోక్, స్పెషల్ ఆఫీసర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి రోహిత్, భద్రాద్రి దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామదాసు, భూక్య రమేష్, పద్దం సీత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి మంజూరు చేయాలని ఎంపికి వినతి శ్రీకాంత్.



దుబ్బాక ప్రతినిధి, జనవరి22(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట నుండి దుబ్బాక మీదుగా సిరిసిల్లకు జాతీయ రహదారి మంజూరు చేయించాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకి బుదవారం దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గ పరిధిలో జాతీయ రహదా రులు ఎక్కువగా లేవని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యంకు మంచి రహదారులు అవసరమన్నారు. చేగుంట నుండి దుబ్బాక, ముస్తాబాద్ మీదుగా సిరిసిల్ల సమీపంలోని వెంకటాపూర్ వరకు 80 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా మార్పిడి చేయించి, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ రహదారి నిర్మాణం చేసేలా చొరవ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం ప్రతినిధు లు రాజు, చంద్రశేఖర్, వెంకటేష్, బిజేపినాయకులు ఉపేందర్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



దుబ్బాక ప్రతినిధి, జనవరి22(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి పరిధి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను బుదవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి దయతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే జాతరకు ఉమ్మడి మెదక్ జిల్లా, వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు భక్తులకు లోటు లేకుండా జాతర ఏర్పాట్లు చేసి తగు జాగ్రత్తలు తీసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

- అర్హులకు పథకాలను అందించేందుకే ఈ వార్డు సభలు - కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మోహన్ అన్నగారి రాజిరెడ్డి, వార్డు ఇంచార్జ్ మామిడి కృష్ణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి, వార్డ్ ఇంచార్జ్ మామిడి కృష్ణలు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్వహించిన వార్డు సభలో రాజిరెడ్డి, కృష్ణలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ అభివృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరాలు గడిచిన ప్రజలకు రేషన్ కార్డులు అందించకుండా వారిని మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చెర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా, కమీషనర్ గోల్కొండ నరసయ్య, అధికారులు, వార్డు కౌన్సిలర్ మామిడి విద్య రాణి శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యువతరం క్యాలెండర్ ఆవిష్కరించిన వాజేడు ఎంఈఓవెంకటేశ్వరరావు



వాజేడు తెలంగాణ పత్రిక జనవరి 22:వాజేడు ఎంఈఓ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వాజేడు ప్రాథమిక ఉన్నత పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో యువతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు వెతికి వెలికి తీసే అస్త్రంలా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..!?

## - అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణం-అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్



కొండపాక జనవరి 22, (తెలంగాణ పత్రిక):పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం దారుణమని, రేషన్ కార్డులపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను అర్హులకు వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని విజయ్ కుమార్ తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు, పట్టణాలలో వార్డు సభలు జరుగుతున్నాయని ఆయా పథకాలకు అర్హులైన వారు సభల వద్దకు వెళ్లి అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అన్ని పథకాల కోసం లబ్ధిదారులను గ్రామసభల్లోనే ఎంపిక చేస్తారని, అర్హత ఉండి జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నాయకుల విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్, ఐదు నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచుకున్నామని విజయ్ కుమార్ గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికాలంలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందజేసి ఎప్పుడూ లేనివిధంగా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ప్రభుత్వం డబ్బులను జమ చేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ నాలుగు పథకాలను కూడా ప్రభుత్వం అర్హులకు అందజేసి విజయవంతంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు.

## సిఎం, మంత్రులు మల్లన్న సాగర్ నిర్వాసిత

# కాలనీలలో పర్యటించి వారి గోస వినాలి

## భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయకపోవడం అన్యాయం

### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మల్లన్నసాగర్ భూనిర్వాసిత కాలనీలలో పర్యటించి వారి గోస వినాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో ఆర్అండ్ఆర్ ఎర్రవళ్ళి నిర్వాసిత కాలనీలో వివిధ నిర్వాసిత కాలని బాధితులతో సమావేశం అనంతరం అంబేద్కర్ విగ్ర ముందు ధర్నా చేశారు.



ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు దామోదర్, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ లు భూనిర్వాసిత కాలనీలలో పర్యటించి నిర్వాసితుల బాధలు విని పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు నిర్వాసితుల సమస్యలకు కారకులన్నారు. రాష్ట్రంలో వివిధ సమస్యలపై ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించక పోవడం దారుణమన్నారు. మల్లన్న సాగర్ లో 5,212 కుటుంబాలలో ఉపాధి హామీ జాబ్ కార్డులు వున్నప్పటికి పనులు చూపలేదన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు భూములు స్వాధీనం చేసుకోవడంతో వారు భూమిలేని వారుగా మారారన్నారు. ఉపాధి హామీ పనులు చూపించక పోవడంతో పని లేక పస్తులు వుండాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. భూములు లేనందున ఉపాధి హామీ పనిదినాల షరతును తొలగించి నిర్వాసితులందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని అన్నారు. పెండింగ్ లో వున్న ఒంటరి మహిళలకు, యువజనులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజిని అమలు చేయాలన్నారు.జనవరి 26 నాడు భూ నిర్వాసితులకు ఇందిరమ్మ అత్మీయ భరోసా అమలు చేయకుంటే ఈ నెల 27 నుండి

ఎర్రవల్లి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన దీక్షలు చెస్తామని డిబిఎఫ్ నేతలు పెద్దలింగ న్నగారి శంకర్, దాసరి ఏగొండ స్వామి, బ్యాగరి వేణులు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టులలో రాష్ట్ర వ్యాప్తంగా భూములు వున్న వారి పేర్లు వస్తుండటం సిగ్గు చెటన్నారు. సర్వం కొల్పోయిన నిర్వాసితులకు మాత్రం అత్మీయ భరోసా అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు ముత్యాలమ్మ, లక్ష్మీ, నర్సవ్వ, శివకుమార్, కిషన్, నర్సిములు, అకారం మల్లయ్య, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకే ఈ సభలు

### - మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గజ్వేల్ పట్టణంలో తొమ్మిదవ పదవ వార్డులలో నిర్వహిస్తున్న వార్డు సభలలో పాల్గొని మాట్లాడారు. జనవరి 26 నుండి అమలు చేసే ఇం దిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆయా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేయబడతారని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలో పట్టణంలో వార్డు సభలో ప్రారంభం అయ్యాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రానివారు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషిచేస్తున్నారని, అర్హులైన ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతాయని నర్సారెడ్డి తెలిపారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక రేషన్ కార్డు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందని, దేశంలోనే మొదటిసారి గా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12000 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నర్సారెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని నర్సారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి గుప్తా, కమిషనర్ గోల్కొండ నరసయ్య, అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, అజ్గర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి మండలంలో రెండో రోజు కొనసాగిన గ్రామ సభలు

## - అసలైన లబ్ధిదారునికి పథకాలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యం- జాబితాలో పేరు లేని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దు -తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి - జాబితాలో పేర్లు లేనివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు-జగదేవపూర్ ఎంపీవో ఖాజా మొయినొద్దీన్

కుకునూరుపల్లి, జనవరి 22,(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు కుకునూరుపల్లి మండలం కేంద్రంలో బుధ వారం పలు గ్రామాల్లో ప్రశాంతంగా జరిగాయి. మెదినీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన గ్రామ సభలో కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సభా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంగా ముందుకు పోతుంది అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12000 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అందించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించే దిశగా గతంలో సర్వే చేపట్టి లబ్ధిదారులను కూడా గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కడన్నా ఎవరి పేరన్న జాబితాలో లేనట్టయితే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పుడు ప్రకటించిన జాబితానే ప్రామాణికం కాదని, అర్హులైన వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా పథకాలు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ప్రచారాలు నమ్మవద్దని ఆయన తెలిపారు. రేషన్ కార్డు లేనివారు కొంతమంది జాబితా తమ వద్ద పరిశీలనలో ఉ ందని త్వరలో దానిని కూడా ప్రకటిస్తామని ఆయన అన్నారు. రామచంద్ర పురం గ్రామంలో జరిగిన గ్రామసభలో జగదేవపూర్ ఎంపీవో ఖాజా మొయినోద్దీన్ ప్రారంభ ఉపన్యాసం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేస్కోవచ్చని ఆయన తెలిపారు. ఇల్లు లేకుండా అద్దెకు ఉండేవారు కూడా ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేస్కోవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో పేర్లు లేనిచో ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇంది రమ్మ ఇళ్ళకు సంబందించిన దరఖాస్తుల కౌంటర్ లు ఆయా గ్రామ పంచాయతీలలో, మండల కార్యాలయాల్లో తెరిచి ఉంటాయని లబ్ధిదారులు అక్కడ కూడా దరఖాస్తు చేస్కోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు జరిగిన కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి, జగదేవపూర్ ఎంపీవో ఖాజా మొయినొద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి గోవిందరాజు, పంచాయతి కార్యదర్శులు నాగరాజు, రాంప్రసాద్, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు తాడెం దశరథం, రెడ్డమైన కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లం లక్ష్మణ్, యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న గ్రామసభలు ఎలాంటి గొడవలు లేకుండా రెండవరోజు ప్రశాంతంగా కొనసాగాయి.

# మెగా ఉచిత గుండె, కిడ్నీ ఎముకల వైద్య శిబిరం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 22చేయూత పాస్టర్స్ ఫెలోషిప్, హుజూర్నగర్ నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో బుధవారం టౌన్ హాల్ లో ఐఎన్టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు సౌజన్యంతో ఏర్పాటుచేసిన మెగా వైద్య ఉ చిత శిబిరంలో అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ కు చెందిన డాక్టర్స్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కరుణాకర్ రాపోల్ , ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ జి సత్యనారాయణ ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ వర్మ ఉద్దరాజు మరియు హైదరాబాద్ నుండి వచ్చిన మహిళ వైద్యులు వైద్య శిబిరానికి ఆరోగ్య సంబంధిత ఇబ్బందులతో పాల్గొన్న 300 మందిలో అవసరమైన వారికి ఈసీజీ, 2ఎకో, యూరిన్ ఎగ్జామినేషన్, క్రియాటినం పరీక్షలు ఉచితంగా నిర్వహించి హాజరైన ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి సంబంధించిన ఇబ్బందు లను పరిశీలించి ఉచితంగా వైద్య సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం పాస్టర్ కె జె ఉదయ బాబు, అధ్యక్షత నా టి కృపానందం, కే సతీష్, ఆర్ ఫిలిప్స్, యోహాన, పి సుందర్ రావు, జి సామేలు, ఎల్ జాన్ వెస్లీ కార్యక్రమాన్ని పరిశీలించగాఅతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ నేరేడుచర్ల మాజీ జడ్పీటీసీ రాపోలు నరసయ్య



హుజూర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ ఎస్సై ముత్తయ్య , కోడి ఉపేందర్ యాదవ్, మేళ్లచెరువు ముక్కంటి. వైద్య శిబిరాన్ని ప్రారంభించి,ప్రజలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి. వైద్య శిబిరానికి ఉచితంగా సేవలందించడానికి హైదరాబాద్ నుంచి వచ్చినటువంటి డాక్టర్స్ బృందానికి శాలువా పూలబుకేలతో ఘనంగా సన్మానించడం జరిగింది. స్థానిక పాస్టర్స్ డేవిడ్, పాల్, సుధాకర్,గండు సామెల్, దేవ సాయం, రవికాంత్, రాజు, అనోక్, తదితరులు పాల్గొన్నారు వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉ చితంగా వైద్య సాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో:కేశంపేట మండలంలోని లింగం ధన్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్పెషల్ అఫీసర్ నర్సింగరావు, ఎంపీ ఓ. కిష్టప్ప, రెవెన్యూ ఇంచార్జ్ జగదీశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలమ్, సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండేల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఏ నిమిషం ఆలస్యం చేయకూడదని అధికారులను సూచించారు.ప్రజా పాలనలో ప్రతి పథకానికి పారదర్శకత ముఖ్యమని, నిస్వార్థ సేవే తమ విధేయత అని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ లింగం ధన అధ్యక్షులు చిన్న రామస్వామి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బండేల తిరుపతిరెడ్డి, నాయకులు నాగిళ్ళ జంగిలయ్య, ఎన్. బాలయ్య, కోలా గుమ్మడయ్య, కావలి యాదయ్య, పి. నాగులు, మంగలి బాలకృష్ణయ్య, గ్రామ సిబ్బంది, మరియు పలు పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.

# సుదినం రోజున శ్రీరాముని కళ్యాణం..

## -అయోధ్య శ్రీ రాముని ప్రతిష్ట రోజున సిద్దిపేటలో కళ్యాణం జరగడం సంతోషం - సిద్దిపేటలో శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యానోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు







నంగునూరు/ సిద్దిపేట, జనవరి 22 (తెలంగాణ పత్రిక) :సిద్దిపేట సుభాష్ రోడ్డు లో గల హనుమాన్ దేవాలయంలో బుధవారం జరిగిన శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణో త్సవంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాము ని కళ్యాణం వైభవంగా నిర్వహించారని, ఈరోజు గొప్ప సుదినం అయోధ్య శ్రీ బాల రాముని ప్రతిష్ట జరిగిన రోజని సిద్దిపేటలో శ్రీరాముని కళ్యాణం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో పుణ్యంగా భావిస్తున్నానన్నారు. శ్రీ రాముని కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరాముని దయ దీవెన ప్రజలందరిపై ఉండాలని సీతా రామచంద్ర స్వామిని వేడుకున్నానని తెలిపారు. గొప్ప గా అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.



# బాలికలకు ఆత్మ రక్షణ పై 'సమగ్ర శిక్ష 'ణ

## - ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ఆత్మ రక్షణ పై శిక్షణ





నంగునూరు, జనవరి 22 (తెలంగాణ పత్రిక): మహిళలు తమను తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉండేందుకు తగిన తర్ఫీదును ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీని కోసం వారికి వారి చిన్న వయస్సు నుండే ఆత్మరక్షణ విద్యను అందించాలి. పాఠశాలలు కళాశాలల్లో ఆత్మరక్షణ విద్య తప్పనిసరి చేయాలి. తద్వారా వారు తమపై ఏదైనా అనుకోని దాడి జరిగినప్పుడు ఎవరి సహాయం కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. ఆత్మ రక్షణ విద్యను నేర్చుకున్న మహిళ స్వీయ రక్షణతో పాటు ఆపద సమయంలో ఇతరులను కాపాడుతుంది. యువతులకు జూడో, కరాటే, మార్షల్ ఆర్ట్స్, బేసిక్ డిఫెన్స్ టెక్నిక్‌ల శిక్షణతో సహా స్వీయ-రక్షణ పద్ధతుల్లో అధికారిక శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. వారి చిన్న వయస్సు నుండే (6-14 సంవత్సరాలు) ఈ శిక్షణ ఇవ్వడం సముచితం. ఈ వయసులో వారి శరీరం వీటిని నేర్చుకునేందుకు అనువుగా ఉంటుంది. దీనివల్ల వారు ఆత్మ రక్షణ విద్యను సులభంగా ఈ వయసులో నేర్చుకోగలుగుతారు. ఆత్మరక్షణ వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. మహిళలపై పెరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని ఈ డిమాండ్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. ఇందుకు అనుగుణంగానే విద్యావ్యవస్థలో బాలికల ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా చేర్చాలని నిర్ణయించారు.

దీంట్లో భాగంగానే బాలికలకు స్వీయ రక్షణ శిక్షణను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ(డీఓఎస్ఈఎల్), సమగ్ర శిక్షా పథకాన్ని అమలు చేస్తోంది. దీని కింద సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుండి 12 తరగతుల బాలికలకు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలతోపాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాలకు చెందిన ఆరు నుండి 12 తరగతి బాలికల కోసం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీల)లో స్వీయ రక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. సమగ్ర శిక్ష కింద బాలికలకు స్వీయ రక్షణ కోసం 2019-20 వ సంవత్సరంలో దేశంలో 1,80,160 ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.15,346.257 లక్షలు మంజూరి చేయగా 1,24,287 పాఠశాలల్లో మాత్రమే విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. ఇందుకు గానూ రూ.7,684.411 లక్షలు ఖర్చు పెట్టారు. మొత్తం 81,800 సెకండరీ పాఠశాలకు రూ.6,656.358లక్షలు కేటాయించగా, 42,241 పాఠశాలల్లో శిక్షణ ఇచ్చారు. దీనికి రూ.3,071.113లక్షలు ఖర్చు అయ్యాయి. 2020-21 విద్యా సంవత్సరంలో 1,47,784 ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.13,300.56లక్షలు మంజూరు చేయగా 44,721పాఠశాలల్లో విద్యార్థినులు శిక్షణ పొందారు. ఇందుకు గాను రూ.1,486.846 లక్షలు ఖర్చు చేశారు. 81,438 సెకండరీ పాఠశాలలకు రూ.7329.42లక్షలు కేటాయించగా 38,300పాఠశాలల్లో అమలు జరిగి రూ.2120.902లక్షలు ఖర్చు అయ్యాయి. 2021-22 సంవత్సరంలో, కొవిడ్-19 మహమ్మారి కారణంగా నిధులు ఒక నెలకు మాత్రమే మంజూరయ్యాయి. 1,63,045 ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.8,320.49 లక్షలు కేటాయించగా 36,381 పాఠశాలల్లో విద్యార్థినులు శిక్షణ పొందారు. ఇందుకు రూ.1,125.521లక్షలు ఖర్చు చేశారు. 56,869 సెకండరీ పాఠశాలలకు రూ.3,337.27లక్షలు కేటాయించారు. కేవలం 8,457 పాఠశాలల్లో అమలు జరిగి రూ.350.338లక్షలు ఖర్చు చేశారు. 2022-23 సంవత్సరంలో 1,88,005 ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలు కావడంతో రూ.23,106.85లక్షలు ఖర్చు అయ్యాయి. 83,031 సెకండరీ పాఠశాలల్లో రూ.9,082.63లక్షలు ఖర్చు చేశారు. శిక్షణకు ఎంపికైన ప్రతి పాఠశాలలో వారానికి మూడు సెషన్ ల చొప్పున నెలకు 12 సెషన్ లలో శిక్షణ ఇస్తారు. ఒక సెషన్ సుమారు 50 నిమిషాలు ఉంటుంది. ఇలా మూడు నెలల కాలంలో మొత్తం 36 సెషన్ లలో విద్యార్థినులకు ఆత్మ రక్షణ శిక్షణ ఇస్తారు. దీనిలో ఆపద సమయంలో ఎలా స్పందించి తమను తాము రక్షించుకోవాలని మెళకువలు నేర్పిస్తారు. శిక్షణ ఇచ్చే శిక్షకుడికి నెలకు రూ.మూడు వేల గౌరవ వేతనాన్ని ఇస్తున్నారు. సమగ్ర శిక్షా పథకం గడువు ముగియడంతో 2025-26 వరకు పొడిగించారు. స్వీయ రక్షణ శిక్షణ పేరును 'రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షా శిక్షణ'గా మార్చారు. శిక్షకుడి గౌరవ వేతనాన్ని రూ.3,000ల నుండి రూ.5,000 లకు పెంచారు. దీంట్లో భాగంగానే 2024-25 విద్యా సంవత్సరంలో సిద్దిపేట జిల్లాలోని 258 పాఠశాలలను రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షా శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేశారు. వీటిలో 203 ఉన్నత, 13 ప్రాథమికోన్నత, 16 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, నాలుగు తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, 22 కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయాలు ఉన్నాయి. ఇందుకోసం సమగ్ర శిక్షా పథకం కింద రూ.38.7లక్షలు మంజూరు చేశారు. శిక్షకులను ఎంపిక చేసి 2024 నవంబర్ మూడోవారంలో శిక్షణను ప్రారంభించారు. ఈ శిక్షణ వచ్చే నెలాఖరు వరకు సాగుతుంది. ఈ శిక్షణలో కరాటేలో నిష్ణాతులైన వారిచే ఆత్మ రక్షణ మెళకువలు నేర్పిస్తున్నారు. ఆపద సమయంలో ఎవరి నుండి అయినా, ముఖ్యంగా ఎవరైనా నేరస్తులు దాడి చేసినప్పుడు ఎలా తమను తాము రక్షించుకోవాలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో బి. అనిత బాలికలకు ఆత్మ రక్షణపై శిక్షణ ఇస్తున్నారు. నంగునూరు, రాజగోపాలపేట, పాలమాకుల, బద్దిపడగ, నర్మెట, గట్లమల్యాల, మఖ్దూంపూర్, అంక్షాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో కరాటే శిక్షకుడు ఎల్లదాసు బాలికలకు ఆత్మ రక్షణ విద్యలో మెళకువలు నేర్పిస్తున్నారు.

**బాలికల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుంది**
**- ఎల్లదాసు, కరాటే శిక్షకుడు**

ఆత్మ రక్షణ శిక్షణ ద్వారా బాలికల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుంది. ఈ శిక్షణ వల్ల వారిలో బెరుకు తనం తొలగి పోయి, ఒంటరిగా ఉన్నప్పుడు, ఆపద సమయంలో ఏదైనా ప్రమాదం ఎదురైనపుడు ఎలా స్పందించాలో మెళకువలను నేర్పిస్తున్నాం. దీనివల్ల తమను తాము రక్షించుకోవడంతో పాటు సాటి బాలికలకు రక్షణగా నిలుస్తామనే ధైర్యం వారిలో పెరుగుతుంది.

**జిల్లాలో 25వేల మంది బాలికలకు శిక్షణ**
**- ఎల్లంకి శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి, సిద్దిపేట జిల్లా**

జిల్లాలోని 258 పాఠశాలల్లో సమగ్ర శిక్ష ద్వారా బాలికలకు ఆత్మ రక్షణ విద్య అమలు అవుతోంది. వీటిలో మొత్తం 25,148 మంది బాలికలు ప్రస్తుత విద్యాసంత్సరంలో ఆత్మ రక్షణ శిక్షణ పొందుతున్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.ఈనెల తేదీ 19.01.2025 రోజు ఉదయం రామారెడ్డి పిఎస్ పరిధిలోని అన్నారం గ్రామంలో ఒక మగ వ్యక్తి అతడి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో చనిపోయి నాడు అని సమాచారం రాగా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడు అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి రవి ( 41 ) ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెప్పినట్లు గుర్తించి కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. బుధవారం కామారెడ్డి రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామారెడ్డి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కేసులో కామారెడ్డి ఎస్పీ ఉత్తర్వుల మేరకు, ఏఎస్పి కామారెడ్డి టీమ్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి అయిదుగురు నిందితులను పట్టుకొని విచారించగా వారు చేసిన నేరమును ఒప్పుకున్నారు. మృతుని అన్న పొక్కిలి కిష్టయ్య భూ తగదాల విషయంలో కిరాయి అంతకుల ను తీసుకొని హత్య చేసినట్లు వారు తాము జరిపిన విచారణలో ఒప్పుకున్నట్లు ఆమె తెలిపారు. అట్టి అయిదుగురు నిందితులను బుధవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక సుత్తె, ఒక కర్ర, రెండు మోటార్ సైకల్ లు, ఒక గొలుసు, 5 ఫోన్ లు 15వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిం



దితుల వివరములు: రామారెడ్డి మండలం, అన్నారం గ్రామానికి చెందిన మృతుని అన్న పొక్కిలి కిష్టయ్య ,అదే గ్రామానికి చెందిన పొక్కిలి కిషన్, కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన షేక్ ఆఫీజ్, మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్ గ్రామం, నివాసం దోమకొండ కు చెందిన ( చాకలి ) నర్సోల్ల రాకేశ్, అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి సత్తెవ్వ నిందితులనీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొని మర్డర్ కేసుని చేదించిన కామారెడ్డి రూరల్ సి.ఐ. ఏస్.రామన్, రామారెడ్డి ఎస్సై వై.నరేష్, ఏ ఎస్ కే.రవీందర్ , క్రైమ్ టీం సిబ్బంది రవికిరణ్, సాయిలు, రాజు, బి. రమేశ్ లను జిల్లా ఎస్పీ, కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీసు అధికారి చైతన్య రెడ్డి అభినందించరు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణీకి ప్లేట్లెట్స్ దానం చేసిన యువశక్తి ఫౌండేషన్

పెబ్బేరు జనవరి 22( తెలంగాణ పత్రిక) ప్రాణాన్ని రక్షించేందుకు యువశక్తి ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి తెల్ల రక్తకణాలు దానం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కాగితాల మధు మాట్లాడుతూ పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందినఅనిత డెలివరీ కోసం పాలమూరు జిల్లా ఏరియా హాస్పటల్ లో అడ్మిట్ చేశారు అని తెలిపారు.పరీక్షించిన వైద్యులు తెల్ల రక్తకణాలు చాలా తక్కువ ఉన్నాయి . వెంటనే ఎక్కించాలి అని వైద్యులు చెప్పడంతో ఓ పాజిటివ్ కోసం ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో మొత్తం వెతికి దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో పడ్డారు.ఎవరు ముందుకు రాకపోవడంతో కనిపించిన వారందరిని అడగడంతో యువశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందనే విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు తెలిపారు.మానవతా దృక్పథంతో సాటి గర్భిణీ ప్రాణాల్ని కాపాడాలని నిర్ణయించుకున్న ఫౌండేషన్ సభ్యులు వెంటనే ఫౌండేషన్ మెంబెర్ రవి తో ప్లేట్లెట్స్ దానం చేసి గర్భిణీ స్త్రీ కి అండగా నిలబడ్డారు.అదే విధంగా




ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు.ఎంతోమంది గర్భిణీ స్రీలు, క్యాన్సర్, డయాలసిస్, డెంగ్యూ, రక రకాల ఆపరేషన్ కోసం రక్తం దొరకక ఇబంది పడుతున్న సమయంలో యువత ముందుండాలని తెలిపారు.యొక్కఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,ఫౌండేషన్ శ్రీను ,రాజేష్, శివ, నటరాజ్, మహేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రమాదాలకు నిలియంగా జాతీయ రోడ్డు



వాజేడు తెలంగాణ పత్రిక జనవరి 22 :వాజేడు మండల కేంద్రంలోని జగన్నాధపురం వై జంక్షన్ నుండి చెరుకూరు వరకు రోడ్డు విస్తరణ పనులు అరకోరగా నడుస్తున్నాయి విస్తరణ కోసం రోడ్ సైడ్ ఇరువైపులా ఒక అడుగు వరకు గుత్తేదారు తవ్వి వాహనదారు లు ప్రమాదాల బారిన పడకుండా సిగ్నల్ తాడు సిమెంట్ బస్తాలు ఏర్పాటు చేశారు అంతా బాగానే ఉన్నా చీకుపల్లి గొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుక వాగు దగ్గర గోదావరి వరదల కారణంగా రోడ్డు కొంతమేర కుంగి రహదారి ఎగుడుదిగుడు గతుకులు ఏర్పడింది వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకుని ప్రమాదపుటంచన ప్రయాణించేవారు ప్రస్తుతం విస్తరణ పనులు చేపట్టిన గుత్తేదారు ఏ గుడుదిగుడు రోడ్డును కట్ చేసి కంకర వేయకుండా అలానే వదిలేయడంతో ప్రమాదాలకు నిలయంగా తయారయింది రెండు రోజుల క్రితం ఒక ప్రమాదం జరిగి ఒక వివాహిత మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది రోడ్డు కట్ చేసి కంకర సన్న కంకర తీయకుండా ఉండడం వలన వాహనం బైకులు స్కిడ్ డై వాజేడుకు చెందిన వాసం నాగలక్ష్మి బైక్ పై నుండి కింద పడి చనిపోయినారు, అలానే వదిలేయడంతో అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నేషనల్ హైవే అథారిటీ ఉన్నతాధికారులు తక్షణ స్పందించి ప్రజల భద్రత దృశ్య చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుత్తేదారు ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు

## చక్రు తండా ప్రజాపాలన

# సభలో అధికారులను నిలదీసిన గ్రామ ప్రజలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, చక్ర తండా గ్రామపంచాయతీ ప్రజా పాలన సభలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, మలిదశగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ నాలుగు పథకాలకు అనర్హులను ఎంపిక చేశారు. అంటూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో పాటు, ప్రభుత్వ ఉన్నతాధికారులను నిలదీసిన చక్ర తండా గ్రామ ప్రజలు. ఎన్నికల ముందు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలనుంటిని నిరుపేదలకు అందే విధంగా చేయడమే నా లక్ష్యం అన్న, నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాటలు నమ్మి పార్టీలకు అతీతంగా మేము ఓట్లను వేసి గెలిపించామని అన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తరహాలోనే, నిరుపేదల సంక్షేమ పథకాలన్నింటిని, ధనికుల పరం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారులపై కఠినమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికైనా నిరుపేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను, నిరుపేదలందరి దరి చేరే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్ని పథకాలకు అర్హతే

# ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక

### - శంషాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి

### -అర్హులందరికీ సంక్షేమ పథకాలుసీనియర్ నాయకులు తోకల మురళీకృష్ణ



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఎనిమిదో వార్డు ఆఫీసర్ జ్యోతి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు పారదర్శకంగా, నిబద్ధతతో అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రుణ మాఫీ, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరియు ?500కు గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు ఇప్పటికే అమలులో ఉన్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలు ఈ నెలలోపే అర్హులందరికీ అందజేస్తామంటూ హామీ ఇచ్చారు. అదనంగా, అన్నారెడ్డి చెరువు నుండి సుఖ్యా తండా వరకు మట్టి రోడ్డుపనులు మంజూరు చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకల మురళీ కృష్ణ మాట్లాడుతూ, ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. పథకాలకు అర్హత కలిగిన కొత్తవారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, గ్రామ పెద్దలు, యువనాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఎవరు ఎవరిని శాసిస్తున్నారు..!?

# దరఖాస్తుల ప్రక్రియ ఇంత ఘోరంగానా!?

### పారిశుధ్య కార్మికులతో దరఖాస్తుల స్వీకరణ చేయిస్తున్న అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 22:- ముధోల్ మండలం ఎడ్ బిడ్ గ్రామంలో ఈ నెల 21 న కొన్ని అనివార్య కారణాల వల్ల గ్రామసభ సజావుగా జరగలేదు. ఇరు వర్గాల ఘర్షణలో అమాయక ప్రజల దరఖాస్తులు స్వీకరించే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ నెల 24 వరకు ఆయా సంక్షేమ పథకాల కొరకు పేరు రాని వారు దరఖాస్తులు స్థానిక గ్రామ సెక్రటరీ కి ఇవ్వొచ్చని తెలిపారు. ఇక్కడివరకు బాగానే ఉన్నా.. దరఖాస్తుల స్వీకారం గ్రామ పారిశుద్ధ్య కార్మికులు పేదల నుండి పేపర్లు తీసుకుని కోడి గెలికినట్లు ఎవరికి పడితే వారు రాస్తూ స్థానికంగా ఉన్న మల్టీపర్పస్ ఉద్యోగికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం చిత్రంగా అనిపించింది. ఒకానొక సమయంలో మాత్రం దరఖాస్తు దారులే స్వయంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నింపి వారికి అందిస్తున్నారు. ఇలా ఎందుకని "తెలంగాణ పత్రిక" ప్రతినిధి అడగగా సెక్రటరీ పక్క ఊరికి వెళ్లడం, మరియు అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల ఆ పని మేమే చేస్తున్నాం అన్నారు. ఒకరైతే ఏకంగా తన ఇంటికి తీసుకెళ్లి పూర్తి చేసుకొస్తానని అనడం విడ్డూరంగా అనిపించింది. కేవలం అది గ్రామ పంచాయతీ కార్యాలయం అయినా సెంట్రల్ జైల్ లోకి ఎవరైనా వస్తారేమో అన్నట్టు కార్యాలయ తలుపుల వద్ద అడ్డంగా టేబుల్ పెట్టేసారు. అదే సమయంలో వచ్చిన ఓ వ్యక్తి పార్టీల పరంగా, రాగద్వేషాలతో తప్పుల తడకగా తమ దరఖాస్తు నింపవద్దు అంటూ కరొబారిగా పనులు చేసే వ్యక్తికి ముక్కుసూటిగా చెప్పేసాడు. ఏది ఏమైనా ఇచ్చిన దరఖాస్తు ల్లో సగానికి పైగా తిరస్కరణకు గురయ్యే ప్రమాదం లేకపోలేదు అని దరఖాస్తు దారులు కార్యాలయ సిబ్బందిని చూసి అన్న మాటలివి.








## బంజేపల్లి గ్రామంలో మినీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని బంజేపల్లి గ్రామంలో మినీ హెల్త్ సెంటర్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారనీ బుధవారం బిఎస్పి పార్టీ నాయకులు గ్రామ కార్యదర్శి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజేపల్లిలో దాదాపు 2000 పై జనాభా కలిగి ఉంటుందనీ, ప్రజలందరూ మాచారెడ్డి వెళ్లాలంటే 16 కిలోమీటర్ దూరం ఉంటుందనీ, కాబట్టి ప్రజలందరూ కలిసి మీనీ హెల్త్ సెంటర్ మంజూరు చేయించలని గ్రామపంచాయతీ కార్యదర్శి స్రవంతి కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఇందులో బహుజ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సంజీవ్ నాయక్, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు.. తహసిల్దార్,ఎంపీడీవో.



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు: అరకులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తహసిల్దార్ కోని చింతల రాజు,ఎంపీడీవో బాలరాజు, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు అన్నారు.బుధవారం మండలంలోని నైనాల,రత్తి రామ్ తండ,రావిరాల,బ్రాహ్మణ కొత్తపల్లి,వావిలాల ,మదనతుర్తి,పార్వతమ్మ గూడెం,పెద్దతండ (ఎంఆర్పి) లలో జరిగాయి. పార్వతమ్మ గూడెం,బ్రాహ్మణ కొత్త పెల్లి లలో తహసిల్దార్,ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ జాబితాలో లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయలేదని నైనాల రత్తిరామ్ తండాలతోపాటు కొన్ని గ్రామాలలో ఆయా గ్రామస్తులు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సంబంధిత అధికారులు స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఏ ఈ ఓ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సాందీపని డిగ్రీ కళాశాలలో టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో జాబ్ మేళా




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాల లో ప్రముఖ కంపెనీ పిరామాల్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు వివిధ ఉద్యోగాలకు బుధవారం క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 255 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 51 మంది విద్యార్థులు ఎంపిక కాబడ్డారనీ కళాశాల డైరెక్టర్ హరిస్మరణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లోటాస్క్ ఆర్ఎం శ్రీనాథ్ రెడ్డి , ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, టాస్క్ ఇన్చార్జ్ గణేష్ తదితరులు పాల్గొని ఎంపిక కాబడ్డ విద్యార్థులని అభినందించారు..

## ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న ఎంబరి గంగాధర్

నిర్మల్ మండలము ముజ్గి గ్రామములో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎంబరి గంగాధర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ,ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేర్లు లేని వారు భయపడనవసరం లేదని ఈ గ్రామ సభలో పేరు లేని వారు అప్లై చేసుకోవాలని కోరడం జరిగింది.





## కమ్యూనిటీ హాల్ షెడ్ ప్రారంభం, సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 22 ( తెలంగాణ పత్రిక) :మీర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలనీ గుర్తుల సైన్ బోర్డులను కమ్యూనిటీ హాల్ షెడ్ ను ప్రారంభోత్సవం చేసి, సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని ప్రధాన సర్కిలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన కాలనీ కమ్యూనిటీ హాల్, పాఠశాలలు, గృహాలు, అపార్ట్మెంట్లు, దేవాలయాలు తదితర చిరునామాలు సులువుగా గుర్తించే విధంగా ఉపయోగపడతాయని మిగతా కాలనీలలో కూడా ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సులభతరమైన పద్ధతులు అవలంబిస్తే చిరునామాలు గుర్తించవచ్చని, అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రారంభోత్సవానంతరం కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ ప్రభుదాస్ ను శాలువాలతో సన్మానించారు అనంతరం సంక్రాంతి పురస్కరించుకొని జరిపిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే కార్పొరేటర్ తో కలిసి సంక్షేమ సంఘం సమక్షంలో అందజేశారు. అనంతరం కాలనీకి సంబంధించిన ఐడి కార్డులను కాలనీవాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి ఆర్. వి.సాంబశివరావు, కోశాధికారి టి.నరేందర్ రెడ్డి, సలహాదారులు కె.చంద్రమోహన్ ఉపాధ్యక్షులు పిఎన్. జగదీశ్వర్, ఎస్. భువనచంద్ర, సంయుక్తకార్యదర్శులు పి.వెంకటేశం, ఈ.రామచంద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ బాబు, కే.మధుబాబు, డి సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాందాస్, రవీందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాద్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, బాలయ్య గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమత ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆత్రం సుగుణక్క...

### - పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి)-లోకేశ్వరం జనవరి 22 (తెలంగాణ పత్రిక): నర్సాపూర్ (జి )మండల కేంద్రంలో బుధవారం సమత ఫౌండేషన్ క్యాంప్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ లతో కలిసి సమత ఫౌండేషన్ కార్యాలయంలో సుగుణక్క ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ పేదవారికి, అట్టడుగు వర్గాల వారికి సేవ చేయటం అభినందనీయమని కొనియాడారు. రాబోవు రోజుల్లో సమతా సుదర్శన్ మరింత మంది పేదలకు సేవ చేయాలని, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమ అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ నూతన గృహప్రవేశానికి సుగుణక్క హాజరై ప్రత్యేకంగా పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## రిమ్మనగూడ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో బుదవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, లబ్ధిదారుల ఎంపిక అర్హుల జాబితా గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి గజ్వేల్ మండల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లిస్టులో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనల చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, విడతల వారీగా వస్తాయని నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని అన్నారు. ప్రతిపక్షాలు చెబుతున్నటువంటి పుకార్లను ప్రజలు ఎవరు నమ్మరని, పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని వాళ్లు కాళీ స్థలం ఉన్నవారికి ఏ ఒక్కరికి కూడా రూపాయి సాయం చేయని వారు ఈ రోజు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంచి కార్యక్రమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు నాయకులు వార్డులలో అల్లరి చేయడానికి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కృష్ణ, ఏఓ నాగరాజు, ఏఈఓ మాధవి, గ్రామ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, టి ఏ రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సరళ రఘు, కవిత నాగరాజు, మాధవరావు, నారాయణస్వామి, ఎస్ రాజు, శ్రీనివాసరావు, వేణు, అడ్వకేట్ స్వామి, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువురాని నేతల మాటలు నమ్మొద్దు..!?

### - పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియ..!
### - రాజకీయ లబ్ధి కోసమే రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
### - మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అయితే చదువు రాని నేతల మాటలు నమ్మి రెచ్చిపోవద్దని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆయన మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలు రాగా, పదేండ్ల వ్యవధిలో కేసీఆర్ ను నమ్మి మోసపోయినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయగా, ఆ డబ్బంతా వారి జేబుల్లోకి వెళ్లిందని తెలిపారు. గజ్వేల్ తో సంబంధంలేని ఇతర ప్రాంతాల నేతలు ఇక్కడ పెత్తనం చేయడంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు. అయితే పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేసే బాధ్యత తనపై ఉందని తెలిపారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుండగా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు అర్హులకు చేర్చనున్నట్లు పేర్కొన్నారు. అలాగే జాబితాలలో లేని పేదలు తిరిగి తమ పేర్లు అధికారుల వద్ద నమోదు చేయించుకోవచ్చని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. దృష్టికి పలు సమస్యలు రాగా, పదేండ్ల వ్యవధిలో కేసీఆర్ ను నమ్మి మోసపోయినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేయగా, ఆ డబ్బంతా ప్రతిక్షణం గజ్వేల్ ప్రజలకు తాను అందుబాటులో ఉండనుండగా, గతంలో జరిగిన తప్పిదాల ఫలితంగానే గజ్వేల్ లోని పేద వర్గాలకు డబల్ బెడ్ రూమ్ లు అందలేదని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పటికీ అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వకపోగా, ఆ తప్పిదాన్ని కొంతమంది సిగ్గులేని నేతలు తమపై నెట్టుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. రేషన్ కార్డులపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న మాటలను చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు కనిపిస్తుందని నర్సారెడ్డి ఎద్దేవా చేశారు.

## నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈ తాప రాములు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 22, మీడియా ద్వారా మాట్లాడుతూ ,తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని.తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీల ను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలులి చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని జిల్లా నాయకులు ఈతాప రాములు కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:22( తెలంగాణ దినపత్రిక )వైద్య,ఆరోగ్యశాఖ,ప్రభుత్వ ఆసుపత్రులపై అసత్య వార్తలు ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఉపేక్షించబోమని,సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు.ముందుగా ఆస్పత్రి మొత్తం అన్ని వార్డులు పరిశీలించి,సిబ్బంది హాజరు పట్టికలు,స్టాక్ రిజిస్టర్లు,రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మందులు లేక రోగుల అవస్థలు అని కొందరు అవాస్తవ వార్తలు వ్యాప్తి చేయడం వీటిపై స్పందించి ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎటువంటి లోటుపాట్లు లేవని రోగులు తమంతట తాము చెప్పడం చూస్తే ఆసుపత్రి సిబ్బంది చాలా బాగా పనిచేస్తున్నారని అర్థమవుతుందని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది విధి నిర్వహణపై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు.ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను అభినందించారు.డాక్టర్ల మనోధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారుల సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 22 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్య నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు గ్రామంలో గ్రామ సభ

తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 23)ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం కోడూరు గ్రామంలోతెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వివిధ పథకాల గురించి రాయికోడ్ మండలం కోడూర్ గ్రామం లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది వికలాంగుల వద్దకే వెళ్లి దరఖాస్తులు తీసుకోవడం జరింగింది ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ షరీఫ్ రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ప్రభాకర్ సీనియర్ నాయకులు రఫిక్ కోడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్ అంజి నరసింహారెడ్డి దానియల్ రాములు అశోక్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది



## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రెడ్ అలర్ట్ ప్రకటించిన నిఘా వర్గాలు



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 22 తెలంగాణ పత్రిక.. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా వర్గాలు రెడ్ అలర్ట్ ప్రకటించారు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సెక్యూరిటీ అధికారులు నిఘా పెంచారు.ఎయిర్ పోర్ట్ కు వచ్చే ప్రతి ప్రయాణికుని క్షుణ్ణంగా తనికి చేసిన తరువాతే లోనికి అనుమతిస్తున్నట్లు తెలిపారు.ఎయిర్ పోర్ట్ కు వచ్చె సందర్శకులకు అనుమతిని అదికారులు నిరాకరించారు. అనుమానితు లు, అనుమానిత వస్తువులు, అనుమానిత వాహనాలు కనిపిస్తే క్షుణ్ణంగా పరిశీలన చేపడుతున్నట్లు తెలిపారు.జనవరి 30 వరకు ఎయిర్ పోర్ట్ కు సందర్శకులు ఎవరు రావద్దని అదేశాలు జారీ చేశారు.

## పశువుల రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:ఎమ్మార్పీఎస్



వాజేడు తెలంగాణ పత్రిక జనవరి 22. వాజేడు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారిని చంపుతామని పేపర్ ప్రకటన ద్వారా మాట్లాడిన మరియు ఎమ్మార్పీఎస్ పోరాటానికి గత 30ఏళ్లగ వర్గీకరణ ఉద్యమానికి మద్దతిస్తున్న. ఈ రాష్ట్రంలో ఉన్న మేధావులంతా ఈ దేశం నుంచి బహిష్కరించాలని అవమానపరిచిన పశువుల రామ్మూర్తిని వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నాయకులు వాజేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఇకనుండి ఎవరైనా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి విఘాతం కలిగించే విధంగా మాట్లాడిన అవాకు చవాకులు పేలిన వారిపై ఎమ్మార్పీఎస్ నాయకత్వం ప్రజాస్వామికంగా పోరాటాలకు దిగుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పేట సమ్మాలు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు లేగల రవి మాదిగ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు








తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 22) ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలంలో గల కంకోల్ టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు ప్రత్యేక సూచనలు అందించారు వాహనం ఓవర్ స్పీడ్ తో నడప కూడదు అని సూచించారు మరియు మద్యం సేవించి వాహనాల్ని నడపకూడదని సూచించారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు మరియు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండి నియమ నిబంధన పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు

## సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలో గ్రీన్‌వుడ్ స్కూల్‌లో విద్యార్థులకు విద్యార్థిదశనుడి డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కనిపిస్తూ సైబర్ నేరాలు, నేరాల నుండి కూడా తగిన జాగ్రత్తలను మెలుకులను తెలియపరుస్తూ రోడ్డు భద్రతపై ట్రాఫిక్ రూల్స్ పాటించే విధానమును హుజూర్ నగర్ ఎస్ ఐ నిర్వహించాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై బలరాంరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగ చేసుకోవాలి

### అనిశెట్టిపల్లి గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 22 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించు గ్రామసభలలో రెండవ రోజు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభ తీరు, దరఖాస్తు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను సభకు చదివి వినిపించారు. అర్హుల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయి అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం



లేదని గ్రామ సభలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను, అనర్హులను గుర్తించడానికి మరియు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలలో కానీ ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ చలపతిరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు -గడ్డమల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి 22 (తెలంగాణ పత్రిక):–రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన వార్డు,గ్రామ సభలకు విశేష స్పందన లభిస్తోందని అన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.అర్హులు ఎవరైనా గతంలో దరఖాస్తు చేసుకోకున్నా,ఏదేని కారణం వల్ల జాబితాలో వారి పేర్లు రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,రేపు కూడా సమయం ఉందనీ,మరోసారి దరఖాస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని తెలిపారు.

## శేషగిరి నగర్ గ్రామ సభలో అధికారులను నిలదీసి అడిగిన గ్రామ ప్రజలు

కొత్తగూడెం ఆర్సి జనవరి 22 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో గ్రామసభ రసబసగా సాగింది.ఈ గ్రామ సభలో అధికారులు నిలదీసి అడిగిన గ్రామ ప్రజలు. అయోమయంలో పడ్డ అధికారులు గతంలో ప్రజాపాలనలో పెట్టుకున్న దరఖాస్తులు పేర్లు కాకుండా. వేరే పేర్లు వచ్చినాయి మేం పెట్టిన దరఖాస్తులు ఏమైనా అని అధికారులను నిలదీసి అడిగినారు. స్పందించని ఇందిరమ్మ కమిటీ సభ్యులు. ప్రజా పాలన ఇచ్చిన దరఖాస్తులు కాకుండా ఇందిరమ్మ కమిటీ ఒక లిస్టు తయారుచేసి ఉన్నంత అధికారులకు అందజేయడం జరిగింది అని. అదే లిస్టును ఈరోజు గ్రామసభలో చదివి వినిపించినారు.అసలు ప్రజాపాల పెట్టిన దరఖాస్తులు ఎటు పోయినాయి.వాటిలో రావాల్సిన పేరు రాకుండా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రాసిన పేర్లు వచ్చినాయి. అని ప్రజలు వాపోయారు. వి పునరావతం కాకుండా గ్రామ సభ పెట్టి గ్రామసభలోనే.



తీసుకోవాలని.గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి ఎంపీడీవో చలపతిరావు.స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు. సెక్రెటరీ సంజీవని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహార భోజనంతో పాటు నాణ్యమైన విద్య అందించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 22:మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహార భోజనం తో పాటు నాణ్యమైన విద్య అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం రోజు అనంతారంలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలుర (ఎస్. సి ) పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు.వంటశాలను పరిశీలించి, వంట చేసిన భోజనాన్ని పరిశీలించారు.భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వంట సరుకులలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా హాస్టల్ సరుకులు మరియు కూరగాయలు సప్లై చేస్తే



వారి పై మరియు సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యతలేని కూరగాయలను సప్లై చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత అవార్డు అందుకున్న సునీత రెడ్డి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియంలో సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు 2025 కార్యక్రమం బుదవారం అట్టహాసంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షురాలు సునీత రెడ్డి ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళలకు సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డు 2025 శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, సినీనటి కవిత, మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి గజ్వేల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అందుకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నాకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆపదలో ఆదుకున్న "సబ్బని వెంకట్"



హుజురాబాద్ జనవరి 22 (తెలంగాణ పత్రిక): హుజురాబాద్ నియోజకవర్గం , బోర్నపల్లి గ్రామం 14 వ వార్డుకు చెందిన సమ్మెట సాయి రాం ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ,త్వరగా గుండెకి సర్జరీ చేయాల్సిన పరిస్థితిలో ఉన్నాడని తెలిసి , చిన్నప్పుడే తండ్రిని కోల్పోయి ఆర్థిక పరిస్థితి బాగాలేదని లేదని వెంకట్ అనుచరుడు బోర్నపల్లి కి అర్జున్ మేడుదుల ద్వారా తెలిసిన వెంటనే ప్రముఖ సామాజికవేత్త " సబ్బని వెంకట్ " స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గంటల వ్యవధిలోనే వైద్యఖర్చుల కోసం కావాల్సిన 1,25,000/- రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి తో పాటు సర్జరీ కి కావాల్సిన రక్తం కూడా ఏర్పాటు చేసారు.

## బర్ల. మల్లారమ్మ దశదినకర్మల్లో పాల్గొని ఘనమైన నివాళులర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు : పూల.రవీందర్..



కొత్తగూడెం ఆర్చి జనవరి 22 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం: పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం ముసలమడుగులోని మాల మహానాడు అశ్వాపురం మండల అధ్యక్షులు బర్ల. కిరణ్ గారి మాతృమూర్తి కీర్తిశేషులు మల్లారమ్మ దశదినకర్మలో పాల్గొని పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అశ్వాపురం మండల అధ్యక్షులు బర్ల. కిరణ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా గౌరవ అధ్యక్షురాలు రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు గంధం. కల్పన, ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టి. శ్రీనివాస్, పినపాక నియోజకవర్గం అధ్యక్షులు పిల్లి.రవివర్మ తదితర మాలమహా నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 23) ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల పరిధిలో పీపడ్ పల్లి గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా పీపడ్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు మరియు కార్యకర్తల సమక్షంలో లబ్ది దారులు చెక్కులు అందజేశారు1.పుండేపల్లి వెంకట్ రావు 2.గాండ్ల వీరన్న3.పాలడుగు నాగమ్మ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సిలారపు దామోదర్ రాజా నరసింహ ఆదేశాల మేరకు లబ్ది దారులకు చెక్కుల పంపిణి చేయడం జరిగింది

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆటల పోటీల నిర్వహణ

పాలకుర్తి,జనవరి 22(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించుటకు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈ యొక్క ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుంది. నిర్వహించే క్రీడలు యువకులకు వాలీబాల్, గ్రూప్ రన్నింగ్, షెటిల్ (సింగిల్స్) పోటీలను నిర్వహించడం జరుగుతుంది. యువతులకు కబడ్డీ, గ్రూప్ షటిల్( సింగిల్స్) ,రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క ఆటలు ఆడే క్రీడాకారుల వయస్సు 18 నుండి 29 వయసు గల యువతి యువకులు పాల్గొనవచ్చని తెలియజేయడం జరుగింది .కావున తొర్రూరు మండల పరిధిలో యువతీ యువకులు పాల్గొనవచ్చు . గెలుపొందిన విన్నర్స్ కి సర్టిఫికెట్, మెడల్స్ మరియు మెమొంటోను ఇవ్వడం జరుగుతుంది. కావున క్రీడాకారులు ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి కింది నెంబర్లను సంప్రదించగలరు.

## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి.

రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 22,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని, 23 వ వార్డ్ మధురనగర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన,"ప్రజా పాలన వార్డ్ సభ "కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ సుమన్ రావు, కో ఆప్షన్ సభ్యులు కవిత ప్రసాద్, పవన్ గౌడ్, నర్సింహా గౌడ్,జెల్లపల్లి శ్రీనివాస్,శ్రీశైలం, అశోక్ గౌడ్, రామావత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ గడ్డలో ప్రజా పాలన వార్డ్ సభ



తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ పోచమ్మ గడ్డలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన "ప్రజా పాలన వార్డ్ సభ" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యువ నాయకులు తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ వార్డ్ సభలు ప్రజల సమస్యలను సమీక్షించి, వాటికి సరైన పరిష్కారాలు కనుగొనే మంచి వేదికగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మురళీకృష్ణ రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రాధాన్యతతో ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ప్రతీ వినతిని పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే సంక్షేమ కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో వాటర్ ఆఫీసర్ జ్యోతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందన పొందడం విశేషం.

# ఎన్నికలకు ముందు పరమాన్నం...అధికారంలోకి వచ్చాక పంగనామం

### - ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తీరు-మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట, జనవరి 22 (తెలంగాణ పత్రిక): ఎన్నికల ముందు అందరికీ పరమాన్నమని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన తరువాత అందరికీ పంగనామాలు పెడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15 వ వార్డ్ లో బుధవారం నిర్వహించిన వార్డ్ సభలో (గ్రామ సభలో) హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాల మధ్య గ్రామ సభలు నిర్వహిస్తున్నదని ఆరోపించారు. దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు, ప్రజల డబ్బులు ఎందుకు వృథా చేస్తున్నారు, ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు ప్రజలు పెట్టాలని ప్రశ్నించారు. దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయడంలో విఫలమైందన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండు చేశారు. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని అంటున్నారని, చిన్న గ్రామం అయిన గాడిచర్లపల్లిలో రుణమాఫీ కానీ రైతులే ఎక్కువ ఉన్నారని చెప్పారు. "గాడిచర్లపల్లిలోఆకుల రాజుకు రూ. 1.35 లక్షలు,కుసుంబ నగేష్ కు రూ.లక్ష, బాగమ్మగారి పూజకు రూ.లక్ష , నర్సింగ రావుకు రూ.47 వేలు, ఏర్పుల రాములుకు రూ.42 వేలు, పంట రుణాలు ఉన్నాయి. వీళ్లంతా లక్షలోపు రుణమున్నవారే ఇంకా ఇప్పటివరకు రుణమాఫీ కాలేదని గ్రామసభలు దరఖాస్తు పెట్టుకున్నారు. రాధ రూ.లక్ష రుణమాఫీ కాలేదని దరఖాస్తు పెట్టుకున్నారు. కె యాదయ్య రూ. 1.6లక్ష పంట రుణం తీసుకుంటే ఇంకా రుణమాఫీ కాలేదని దరఖాస్తు చేసుకున్నారు. ఊత బాలయ్య కు రూ. 1.6 లక్షల అప్పు ఉంది. రుణమాఫీ కోసం అడుగుతే దీనికి మిత్తి రూ. 13వేలు కట్టుమని బ్యాంకు అధికారులు చెప్పారు. మిత్తి కట్టాడు. మిత్తి కట్టినాక కూడా రుణమాఫీ కాలేదు. మరిగే సుధాకర్ రూ. 1.9రుణం తీసుకుంటే మిత్తి కడితేనే రుణమాఫీ జరుగుతుందని చెప్పారట. రూ. 25వేల రూపాయలు బ్యాంకుకు మిత్తి కట్టాడు. అయినా ఇంకా రుణమాఫీ కాలేదు. సత్తయ్య అనే రైతు దగ్గర రూ.68 వేల రూపాయలు కట్టించుకొని రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయలేదు" అని గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రూ.2 లక్షల పైనున్న రుణాన్ని కడితే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాడు. ముఖ్యమంత్రి అబద్ధం చెప్తారని ఎవరూ అనుకోరు. ముఖ్యమంత్రి మాటలు విని 68 వేల రూపాయలు అప్పు తెచ్చి కడితే ఇప్పటి వరకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు అయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. 2024 నవంబర్ 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రూ. 2,750 కోట్లకు రుణమాఫీ చెక్కు ముఖ్యమంత్రి ఇస్తే ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కే బౌన్స్ అయితే ప్రభుత్వ పరువు పోయినట్టేనన్నారు. ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి రైతుల కోసం ఇచ్చిన చెక్కు రాకపోతే ఇచ్చే బాధ్యత లేదా? అని నిలదీశారు. రూ. 15,000 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్, రూ. 5,000 కోట్లతో ముఖ్యమంత్రి ఊరికి ఆరు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటికి డబ్బులు ఉంటాయి, మూసి సుందరీకరణకూ ఉంటాయి, కానీ రైతులకి ఇవ్వడానికి డబ్బులు ఉండవా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి రైతులంటే ప్రేమ లేదని, వారిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రచారంలో కోతలు కోసిన ఎన్నికల తర్వాత ఎగవేతలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం నిజాయితీ ఉన్నా, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్నా యాసంగితో పాటు వానాకాలానికి కలిపి రైతు భరోసా ఇవ్వాలని డిమాండు చేశారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.



రూ. 60,000 ఆదాయ పరిమితి కే సీ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ. 1,50,000లకు, పట్టణ ప్రాంతాలలో రూ. 75,000లను రూ. 2.55లక్షలకు పెంచారని తెలిపారు. 2014లో పెంచిన ఆదాయ పరిమితి తోనే 2024 లో కూడా అదే రేషన్ కార్డులు మంజూరు చేయడం దుర్మార్గం అన్నారు.. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చి, ఏడాది పూర్తయినా కనీసం ఒక్క ఇల్లు కూడా కట్ట లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇండ్లు తప్ప కట్టిన ఇళ్ళు లేవన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ఎస్టీలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. పోలీస్ పహారాల మధ్య గ్రామసభలు నిర్వహించి మాట్లాడితే అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు.

## ప్రజాపాలనలో పాత్రికేయులకు సహాయం చేయండి

### ఎమ్మెల్యే లు పెద్దమనుసుతో జర్నలిస్ట్ లకు ఇందిరమ్మఇండ్లు ఇవ్వాలి

### సిహెచ్ శ్రీనివాస్ టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో, ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పెద్దమనుసుతో సహకరించాలని, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు. మహబూబాబాద్ జిల్లాలో ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు ఉన్నాయని.., మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లు తమ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కుంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ.., మండలాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆ..మండలంలోని వేరు.., వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ..గ్రామంలోనైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి, రెండు గృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఎమ్మెల్యే లను, అధికారులను కోరారు. మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, సమాచారప్రసారశాఖల మంత్రి కూడా అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ.. అంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్ట్ ల న్యాయమైన డిమాండ్ నెరవేర్చే విధంగా సూచన చేయాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు.

## ఒక కాంగ్రెస్ నాయకుడిపై కాంగ్రెస్ వారు

# కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వైనం

### - ఒక కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ - గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న - కొత్తగా వచ్చిన వారికి పదవులు, వారు చెప్పిన వారికి గ్యారెంటీ లు అమలు.- ఆ నాయకులతో కలిసి అధికారులు కుమ్మక్కు.

కొత్తగూడెం ఆర్సి జనవరి 22 (తెలంగాణ పత్రిక ): కొత్తగూడెం నియోజకవర్గం నిను అనగా నా పేరు ఏలూరి రాజేష్ కుమార్ కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా మూడు సంవత్సరాలుగా పని చేస్తున్న అంతకు ముందు ఏడు సం గా ఒక సామాన్య కార్యకర్తగా పార్టీలో కొనసాగాను,ఈ పది సంవత్సరాల కాలంలో పార్టీ అధికారంలో లేక ముందు పార్టీ కార్యక్రమాలలో నా మీద అనేక కేసులు కూడా అయినవి,అయిన కానీ ఏ రోజు ఏ పార్టీ నాయకులకు భయపడలేదు,పార్టీ కోసం పాటుపడ్డ నిను లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉంటాను ఈ మండలంలో కొందరు కాంగ్రెస్ నాయకులు నా మీద కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు,కనీసం మండల పరిధిలో ఏమైనా పార్టీ కార్యక్రమాలు జరిగిన కానీ వారు మాత్రమే కాంగ్రెస్ వారి లాగా సమాచారం ఇవ్వకపోవడం నాకు ఒకటే ఒకటి అర్ధం అవుతుంది. వారు అగ్ర కులాల వారు? నిను దళితున్ని? ఎంత వికక్షత కక్ష సాధింపు చర్యలు చేశారంటే ఈ రోజు మీము ఉంటున్న ఏరియా లో గ్రామ సభ ఏర్పాటు చేశారు మా కుటుంబం ఒక సామాన్యమైన మధ్యతరగతి కుటుంబం మాకు మా ఇంటిలో ఎవరికి గవర్నమెంట్ ఉద్యోగాలు లేవు, మీము ఉంటున్న ఇల్లు కూడా రెంట్ మాకు ఒకె ఒక ల్యాండ్ ఉంది,సమగ్ర జరిగే సమయంలో మాకు ఇల్లు లేదు అని తెలిపి అధికారులు వచ్చినప్పుడు మా ఇంటి స్థలం యందు మా అమ్మ గారి ఫోటో తీసుకొని పూర్తి వివరాలు తెలుసుకొని వెళ్ళారు విచిత్రం ఏమిటి అంటే మా ఏరియాలో సర్వే కోసం మొట్ట మొదటిగా మా ఇంటికి వచ్చారు కానీ ఈ రోజు సభ లో ఇందిరమ్మ ఇల్లు విషయంలో మా పేరు రాలేదు అధికారుల దగ్గరికి వెళ్లి మీము అర్హులం కానీ మా పేరు ఎందుకు రాలేదు అని వివరణ



కోరగా ఏమో మాకు ఏమి తెలుసు ఎక్కడ ఏమి జరిగిందో అని అంటున్నారు ఇట్టి విషయంలో నిను లోతుగా ఆరా తీయగా ఇందిరమ్మ ఇండ్ల కి సంబంధించి సర్వే అధికారం సెక్రటరీ గారిది తను లిస్ట్ ఫైనల్ చెసి మండల నాయకులకు సమర్పించారు వారు దానిలో ఫిల్టర్ చేసి మా పేరు తీసివేయడం జరిగింది......

ఒకటాండి నిను పార్టీ వాడిగా పక్కన పెడదాం మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చుటకు పూర్తిగా అర్హుడుని గమ్మత్తైన విషయం ఇల్లు ఉన్నవారికి మళ్ళీ రావడం జరిగింది కక్ష సాధింపు ఉండాలి కానీ మరి ఈ విధంగా ఉ ఒడటం కరెక్ట్ కాదు నాకు ఇల్లు రాలేదు అని పెట్టడం లేదు కనీసం కాంగ్రెస్ వాడు అని గుర్తించడం లేదు,ఇట్టి విషయంలో పార్టీ పెద్దలు జోక్యం చేసుకోకపోతే పార్టీ క్యాడర్ తీవ్రంగా ఖండిస్తున్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

### మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని, అందుకోసమే ఈ గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ప్రజా పాలన వాడు సభను బుధవారం నిర్వహించారు. కమిషనర్ నరసయ్య తో పాటు, మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి గుప్తాలు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కావలసిన అర్హతలను ప్రజలకు వివరించారు. ఆయా పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వాటిని మంజూరు చేస్తామని పేర్కొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, దశలవారీగా ఇవ్వడం జరుగుతుందని గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్ తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు షామీర్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిపల్లిలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గ్రామ సభల ద్వారా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక అర్హుల జాబితా కోసం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మండల అధికారులు హాజరై వారి ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కర్కల సులోచన సుఖేందర్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెల్దె నర్సింలుగౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఓలాద్రి దేవేందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ లిస్టులో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళనల చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, విడతల వారీగా వస్తాయని ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని గ్రామస్తులకు వివరించారు. ప్రతిపక్షాలు చెబుతున్నటువంటి పుకార్లను ప్రజలు ఎవరు నమ్మరని పేర్కొన్నారు. 10 సంవత్సరాలలో ఏ ఒక్కరి కూడా రేషన్ కార్డు ఇవ్వని



వాళ్లు కాళీ స్థలం ఉన్నవారికి ఏ ఒక్కరికి కూడా రూపాయి సాయం చేయని వారు ఈరోజు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడంతో జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు, నాయకులు వార్డులలో అల్లరి చేయడానికి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ దయాకర్, ప్రత్యేకాధికారి అజయ్‌కుమార్, గ్రామ కార్యదర్శి పరమేశ్వర్‌గౌడ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఓలాద్రి, జగన్ రెడ్డి, పిట్ల నర్సింలు, కాసమోళ్ల నాగమణి, రాచకొండ లవకుమార్, సుంచు రమ్య, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అన్ని విధాల

# అండగా ఉంటా - బోస్లే మోహన్రావు పటేల్

### - తీర్థయాత్రలకు వెళ్లి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో మరణించిన శీలం దురుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



నిర్మల్ జిల్లా కుబీర్ (లోకేశ్వరం) జనవరి 22 (తెలంగాణ పత్రిక):ఇటీవల కుబీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన శీలం దురుపతి ఆయన సతీమణి ఎల్లుబాయి తో కలిసి కాశీ యాత్రకు వెళ్లడం జరిగింది. 15 రోజులపాటు పుణ్యక్షేత్రాలు దర్శించుకుని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వృందావన్ కు చేరుకున్నారు. దైవ దర్శనం కోసం శీలం దురుపతి భార్య వెళ్లగా అనారోగ్యం కారణంగా దురపతి బస్సులోనే ఉండిపోయాడు. ఇంతలో అకస్మాత్తుగా బస్సులో మంటలు చెలరేగి బస్సు దగ్ధమైంది. బస్సులోనే ఉన్న శీలం దురుపతి పూర్తిగా శరీరమంతా కాలిపోయి మరణించడం జరిగింది. మరియు బస్సులో వెళ్లిన యాత్రికుల సామగ్రి పూర్తిగా దగ్ధం కావడంతో అక్కడి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు ,విశ్వహిందూపరిషత్ సభ్యులు వారికి ఉండడానికి వసతి కల్పించి వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. శీలం దురుపతి యొక్క అంత్యక్రియలు కూడా అక్కడే నిర్వహించడం జరిగింది. ఈ విషయం వివిధ మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మోహన్ రావ్ పటేల్ ప్రజాట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ పల్సి గ్రామస్థుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యుల నివాసానికి వెళ్లివారి సతీమణి ఎల్లుబాయిని పరామర్శించారు. భర్త మరణంతో ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. భర్త కడసారి చూపు కూడా చూడలేదని తెలిపారు. అమ్మ అధైర్య పడవద్దు మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని పటేల్ ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో 10000 రూపాయల చెక్కును దురుపతి సతీమణి ఎల్లుబాయి కి గ్రామస్థుల సమక్షంలో అందించారు. యాత్రికులు క్షేమంగా తిరిగి వారి వారి స్వస్థలాలకు రావడానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ కి మరియు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## జాబితాలో అర్హుల పేర్లు లేవని గ్రామస్తులు ఆగ్రహం

### -కాంగ్రెస్ కార్యకర్తలకే జాబితా తయారు చేశారు

### -గ్రామ సభను బహిష్కరిస్తున్నట్లు అధికారులకు వినతి పత్రం




నంగునూరు, జనవరి 22 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రకటించిన వివిధ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో నిరుపేదల పేర్లు ఎందుకు లేవని మాకు అన్యాయం జరిగిందంటూ అధికారులను నిలదీస్తూ గ్రామ సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి అధికారులకు వినతిపత్రం అందించిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో జరిగింది. వివిధ పథకాలలో లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు నిర్వహిస్తున్న గ్రామసభలు రెండవ రోజున కొనసాగుతున్నాయి.... ఇందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు మాకు అన్యాయం జరిగింది, మాకు జాబితాలో పేర్లు లేవని అధికారులు నిలదీశారు. పెద్ద ఎత్తున రాజగోపాల్ పేటలో గ్రామస్తులు అధికారులపై ఆరోపణలు చేస్తూ మాకు అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు గ్రామసభలు నిర్వహించకుండా నిరుపేదలకు అన్యాయం చేశారని ప్రస్తుతం నిరుపేదలకు న్యాయం చేస్తే ఇలాంటి గొడవలు చేయవద్దని ఆందోళన చేస్తున్న వారిని గ్రామ కాంగ్రెస్ నేతలు వారించారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతిని విజయవంతం చేద్దాం

### తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు విజయ వంతం చేయాలని తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో బుదవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు విలేఖరులతో మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళి అర్పించే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, అందరూ పాల్గొని ఆయన జయంతి వేడుకలు విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి అంబర్పేట గ్రామంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించే వాహనాలను నడపాలి : ములుగు ఎస్సై విజయ్ కుమార్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలను నడపాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని ములుగు ఎస్సై విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎస్సై సిబ్బందితో కలిసి అన్నా సాగర్ గ్రామంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభను సందర్శించిన ఏసీపీ పురోషోత్తం రెడ్డి

కుకునూరుపల్లి, జనవరి 22,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోలు గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభను గజ్వేల్ ఏసీపీ పురోషోత్తం రెడ్డి, తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి ప్రశాంత వాతావరణంలో సభను నిర్వహించాలని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూడాలని పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేసారు.



## కోటగిరిలో ప్రజా పాలన

# గ్రామసభ నిర్వహించిన తహసిల్దార్



కోటగిరి. తెలంగాణా పత్రిక జనవరి 22:అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని. పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని కోటగిరి ఎమ్మార్వో గంగాధర్ గ్రామసభలో అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో ప్రజా పాలన గ్రామ సభ ప్రజా పాలన సభ సజావుగా సాగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడంతో పాటుగా ప్రజలందరి అభిప్రాయాలను సేకరించడానికి గ్రామసభలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందజేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. .... వ్యవసాయ అభివృద్ధి రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరా నికి పెట్టుబడి సాయంగా 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.కోటగిరి గ్రామ సెక్టార్లోని సాగుచేయని 50 ఎకరాలు సంబధిత వ్యవసాయ సిబ్బంది సర్వే చేసి గుర్తించడం జరిగిందని.ఆ భూమికి రైతు భరోసా పథకం వర్తించదని, మరిన్ని వినతుల మేరకు వచ్చేటటువంటి అబ్జెక్షన్లను పరిధిలోకి తీసుకొని కమర్షియల్, వ్యవసాయానికి యోగ్యత గాని భూములు,వెంచర్ భూములను గుర్తించడం జరుగుతుందన్నారు.నేడు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో రైతు భరోసా పథకం కొరకు 40 దరఖాస్తులు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 30 దరఖాస్తులు.కొత్త రేషన్ కార్డులు 110 దరిఖాస్తులు.ఇందిరమ్మ ఇండ్ల కొరకు 71 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తర్వాత అర్హులను గుర్తిస్తామని ఈ సందర్భంగా ఎంఆర్ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ ఏఈవోలు మండల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్

# క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22:- స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి క్యాలెండర్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం అధికారులు మాట్లాడుతూ అన్ని అవయవాలు ఉన్నా మనుషుల కంటే దివ్యాంగులే భారత్ కి ఈ మధ్య జరిగిన ప్రపంచ స్థాయి పోటీల్లో పథకాలను సంపాదించారు అంటే వారిలో ధైర్యంతో పాటు మేము ఉన్నాం అనే భరోసాను కల్పిస్తూ వారిలో మనోస్థర్యాన్ని నింపాల్సిన బాధ్యత బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వాలు ఎప్పుడు అండగా ఉంటాయని ఎవరు నిరుచాపడాల్సిన అవసరం లేదని అటు కలెక్టర్ కోర్టు జడ్జి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్, ఎస్. జ్యోతి. జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి దివ్యంగా బాలలు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు

# అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి,తెలంగాణ పత్రిక, జనవరి 22 మండల పరిధిలోని కాట్నపల్లి, సాంబయ్య పల్లి గ్రామాలలో ప్రభుత్వ అధికారులు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు.కాట్నపల్లి గ్రామ సభకు మాజీ ఉపసర్పంచ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజాపాలనలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యమని, అర్హులై ఉండి దరఖాస్తు చేసుకున్న పథకాలకు గ్రామ సభలో పేర్లు రాని యెడల ఎవరు కూడ ఆందోళన చెందకుండ నేటి రోజు నుండి సంబందిత అధికారుల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నియోజకవర్గ శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆశీస్సులతో సంక్షేమ ఫలాలు, గ్రామ అభివృద్ధి పూర్తి స్థాయిలో అవుతుందని భరోసా ఇచ్చారు. అనంతరం మండల తహసీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామసభ జాబితాలో పేర్లు లేని అర్హులైన లబ్ధిదారులు నేటి నుండి దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. ఆర్ ఐ త్రిపాల్ సింగ్ రేషన్ కార్డుల జాబితా,గ్రామ కార్యదర్శి స్వరూప ఇందిరమ్మ ఇళ్ళ జాబితా చదివి వినిపించారు. వ్యవసాయ విస్తరణ అధికారిణి దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారి జగదీశ్,మార్కెట్ చైర్మన్ మహేష్, మాజీ ఎం పి టి సి లు కట్టేకోల తార లక్ష్మణ్, గ్యాజంగి రాములు, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ సభలు ద్వారా పథకాలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 22 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులు ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలు మండలంలో సాద సీదాగా సాగుతున్నాయి .బుధవారం నర్సాపురం పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి షేక్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ జగదీష్ ప్రసాద్ హాజరు అయి ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి పేర్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన వారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది అని అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోస,తెల్ల రేషన్ కార్డులు మంజూరు అర్హులైన ప్రతి ఒక్కరికీ వస్తాయి అని ఎవరైనా పేరు రాకపోయినట్లు అయితే దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమానికి డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ హాజరై గ్రామ సభలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏమైనా అభ్యంతరాలు వుంటే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా కావలని గొడవలు చేసినట్లు అయితే వారిపై చట్టరీత్య చర్యలు వుంటాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,ఏఈఓ ప్రశాంత్ గ్రామస్థులు దుబాకుల రాము,భీమిరెడ్డి వెంట్రామిరెడ్డి,శ్రీనివాసరెడ్డి,గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు -జిల్లా రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో

మహబూబాబాద్ జిల్లా, జనవరి 22. (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):- రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని, డిఎఫ్ ఓ. జంక్షన్ స్కూల్ ఆటో డ్రైవర్స్, విద్యార్థులకు, రోడ్ వద్ద సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై, జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ పిల్లలు ప్రయాణిస్తున్న ఆటోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తే కేసులకు గురికావలసి వస్తుందని హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రతీఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు.



## పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, బేగంపేట పోలీసుల దాడి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంటూరు గ్రామ శివారు వ్యవసాయ షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై బుధవారం సాయంత్రం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, బేగంపేట పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుండి 10,680 వేల రూపాయలు, ఆరు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్ళుస్వాధీనం చేసుకున్నారు. బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ మండలంలోని నెమటూరు గ్రామానికి చెందిన మాసంపల్లి నరేష్, కిచిగారి స్వామి, ఎర్రోళ్ల స్వామి, నాగులపల్లి మాధవరెడ్డి, మాసంపల్లి అశోక్, కిచిగారి రాజులుగా గుర్తించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, బేగంపేట పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667 447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## గ్రామసభలకు విశేష స్పందన



పినపాక నియోజకవర్గ ఆర్ సి , జనవరి 22, (తెలంగాణ పత్రిక):పినపాక మండలంలో చేపట్టిన గ్రామ, వార్డు సభలకు దరఖాస్తుదారుల నుంచి విశేష స్పందన కనిపించింది. బుధవారం 8 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించగా అన్నిచోట్ల అధికారులు వెల్లడించిన లబ్ధిదారుల జాబితాకు గ్రామసభలు ఆమోదం తెలిపాయి. గ్రామసభల్లో 'రైతు భరోసా', 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా', కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరించారు. ఒకటి రెండు గ్రామపంచాయతీలలో లబ్ధిదారులు తమ పేరు రాకపోవడంతో తమకు అర్హత ఉందంటూ తమను లబ్ధిదారులుగా చేర్చాలంటూ అధికారులను కోరారు. కొత్తగా దరఖాస్తులను అందజేశారు. జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జాబితాలో లేని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించటంతో గ్రామస్తులు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏపీవో వీరభద్ర స్వామి, ఐకెపి ఎపిఎం జ్యోతి, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కెనపల్లిలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



నంగునూరు, జనవరి 22 (తెలంగాణ పత్రిక):అయోధ్య బాలరాముడి ప్రతిష్టా మహోత్సవ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అక్కెనపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. హనుమాన్ ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో పలువురు దంపతులు పాల్గొని స్వామి వారికి ఓడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటయ్య, రామచంద్రం, ఇంద్రసేనారెడ్డి, మల్లయ్య, శివ, మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ.

దుబ్బాక ప్రతినిధి, జనవరి22(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం పద్మ నాభునిపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్, కన్స్యూమర్ ఫోరం జిల్లా కార్యదర్శి భాస్కర్ రెడ్డి తల్లిదండ్రులు ఫుడ్ పాయిజన్, కిడ్నీ సంబంధిత వ్యాధికి గురై డిసెంబర్ 9న సూరారం మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాల్టి ఆసుపత్రిలో నెల రోజులకు పైగా చికిత్సపొంది ఇటీవలే గ్రామానికి వచ్చారు.ఈ విషయం తెలుసుకుని బుధవారం అంబేద్కర్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్, కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కలిసి భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు.అధైర్య పడద్దని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## కుకునూరుపల్లి మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక



కుకునూరుపల్లి, జనవరి 22,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల ఎమ్మార్పిస్ అధ్యక్షునిగా చిన్నరాజీగాని కిషన్ మాదిగ నియామకం అయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా ఏలేశ్వరం నాగరాజు, సోమి కర్ణాకర్ నియామకం అయినట్టు జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేయి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేస్తామని తెలిపారు. మాదిగల అభివృద్ధి కోసం పనిచేస్తామని వారు పేర్కొన్నారు

## తెలంగాణ సీఎం కప్ 2025



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:22( తెలంగాణ దినపత్రిక )లి నర్సాపూర్ టౌన్ గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్ లో 26 తేదీన జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ గ్రౌండ్ పనులను పరిశీలిస్తున్ననర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ గారు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది మాజీ జడ్పిటీసి హత్నూర మండల్ ఆంజనేయులు టౌన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ అశోక్ గుర్రాల మరియు పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ రషీద్ అజ్మత్ సాగర్ రవి నరేందర్ రెడ్డి, అన్నం అశోక్ దుర్గేష్ నర్సింగ్ నాయక్ కార్యకర్తలు వెళ్లడం జరిగింది.

## 540 భూముల సమస్యలు పరిష్కరించాలి



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి జనవరి 22 మఠంపల్లి మండలంలోని గుర్రంపోడు తండాలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో బుధవారం గుర్రంపోడు తండా కు చెందిన 540 భూముల సమస్య మీద,ఆ భూముల యొక్క రైతు భరోసా,పట్టాలు లేని రైతుల గురించి ప్రజా పాలన గ్రామసభకు వచ్చినటువంటి మండల స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఏడి రవి కి వివరించి 540 భూముల యొక్క సమస్యను పరిష్కరించాలి దరఖాస్తు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు లిఫ్ట్ చైర్మన్ రమావత్ హనుమా నాయక్, గుర్రంపోడు తండా భూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ నాయక్, గ్రామ పెద్దలు రమావత్ బొడక్కా నాయక్, ఇస్లావత్ చెన్న నాయక్, కేతావత్ భగవాన్ నాయక్, మూడవత్ యాంకు నాయక్, కేతావత్ మోహన్ నాయక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం



తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 22) ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం లో నూతనంగా నియమితులైన రాయికోడ్ వీరబద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మెన్ సతీష్ కులకర్ణి కి సభ్యుడు భీమన్న కు రాయికోడ్ రేషన్ డీలర్ బక్కప్పకు జంబిగి గ్రామ నాయకులు శ్రీకాంత్ పాండు శ్రీశైలం విట్టల్ రెడ్డి శ్రీనివాస్ లాలప్ప తదితరులు సన్మానించారు

## మున్నూరుకాపు యూత్ కమిటి

ఇనుగుర్తి అధ్యక్షులుగా ప్రవీణ్..(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 22: మండల కేంద్రం ఇనుగుర్తి మున్నూరు కాపు సంఘం యూత్ కమిటీని గాయత్రి గ్రూప్స్ వద్దిరాజు కిషన్– సోదరుల సలహా మేరకు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బండి ప్రవీణ్,ఉపాధ్యక్షులు మట్టపల్లి అశోక్,వెంపటి సందీప్,ప్రధాన కార్యదర్శి కొణతం ప్రభాకర్,కోశాధికారి కొణతం రాజేష్,సహాయ కార్యదర్శి మదన ప్రశాంత్,గౌరవ సలహాదారులుగా పింగిలి శ్రీను,శ్రీరామచందర్ లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొణతం నరేందర్,గ్రామమున్నూరు కాపులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం

# పలికిన వెలిచాల రాజేందర్ రావు

చొప్పదండి,తెలంగాణ పత్రిక, జనవరి 22 కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగ లేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన



పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతుభరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

## మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగను అవమానించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అధ్యక్షుడు తోకల శివ మాదిగ

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి. 22 వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయమే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే పసువుల రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మందకృష్ణ మాదిగను కించపరిచే విధంగా అవమానకరంగా మాట్లాడుతూ, అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు మద్దతుగా ఉండే మేధావులను కుల సంఘాలను ఇతర వర్గ ప్రజలను దేశం నుండి బహిష్కరించాలని మాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసువుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని, రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి అని ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రం పరిధిలో



గల పోలీస్ స్టేషన్లో ఎస్సై కొప్పుల తిరుపతి కి మండల ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులతో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షులు మరియు నూగురు వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి మాదిగ, సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ మాదిగ, నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా

# సేవా కార్యక్రమాలు చేపట్టాలి


### - సిద్దిపేట లయన్స్ క్లబ్ కార్యక్రమాలు ఆదర్శనీయం-లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి-12 పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




సిద్దిపేట, జనవరి 22 (తెలంగాణ పత్రిక): ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నగేష్ పంపాటి అన్నారు. మంగళవారం రాత్రి సిద్దిపేట లయన్స్ క్లబ్ 52వ వార్షికోత్సవం లయన్స్ భవన్ లో నిర్వహించుకున్నారు. ఈ సంవత్సరంలో చేపట్టిన 548 కార్యక్రమాలను ద్వారా 32,446 మందికి లబ్ధి చేకూర్చడం అభినందనీయమన్నారు. వినూత్న తరహాలో సిద్దిపేట లయన్స్ క్లబ్ చేపట్టిన సేవ కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ అమర్నాథ్, విజయలక్ష్మి, పూర్వ గవర్నర్ గంప రమేష్ లు సిద్దిపేట లైన్స్ క్లబ్ లో 52 సంవత్సరాలుగా సేవలందిస్తున్న పెద్దల ఆశీస్సులు క్లబ్ కు నిరంతరం ఉండటం వల్ల ఈ క్లబ్ సేవలు నీ ప్రాంతాల్లో విస్తరించాయన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జోజి, వైవి సురేష్ కుమార్, ఆర్థిక కార్యదర్శి నరసింహారెడ్డిలను వారు అభినందించారు. ఉత్తమ సేవలందించిన సీనియర్ సభ్యులు ఈశ్వరయ్య, కొమురవెల్లి శేఖర్, నల్లనాగరాజు, గంప రమేష్ లకు ప్రత్యేక బ్యాడ్జీని అలంకరించారు. 12 పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు 380 మందికి 16 వేల విలువగల పరీక్ష ప్యాడ్, స్కేల్, పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతిని ధులు వైకుంఠం, నారాయణ, వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, చందు, జ్యోతి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

### -ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ జనవరి 22 (తెలంగాణ పత్రిక):–ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తాం అని ఇబ్రహీం పట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపాలనలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరై ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి,గ్యాస్ సబ్సిడీ,రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. అంతేకాకుండా గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు,భూమి లేని పేదవాళ్ళకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు,భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు,ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని తెలియజేశారు. అనాజ్ పూర్ గ్రామంలో నివసించే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని,సామాజిక భవనాలు నిర్మిస్తామని,ఇల్లు కట్టుకోవడానికి భూమిలేని పేరు పేదలకు



ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామని తెలియజేసారు. ఇట్టి సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించడం జరిగింది. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోలేదని పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక రేషన్ కార్డు గానీ, పేద వాడికి ఇండ్ల స్థలం గాని,ఇల్లు గాని నిర్మించిన దాఖలు లేవన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతసంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రజాపాలన లక్ష్యం అని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలోగడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి,మండల రెవిన్యూ అధికారి సుదర్శన్ రెడ్డి,మండల అభివృద్ధి అధికారి శ్రీవాణి,మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్, ఎం ఆర్ ఆర్ యువసేన ప్రెసిడెంట్ బుర్ర మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్లు,గ్రామ కార్యదర్శి సూరిబాబు,విద్యుత్ ఎ ఈ నరేందర్ పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,మహిళా సోదరీమణులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ..



హుజురాబాద్/ జనవరి 22 (తెలంగాణ పత్రిక) మండలంలోని చేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేసి సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. సిబ్బంది అందరూ సమయ పాలన పాటించాలని, రోగుల సంఖ్య పెంచాలని, అందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అసంక్రమిక వ్యాధులైన బిపి, డయాబెటిస్ వ్యాధులకు సకాలంలో పరీక్షలు చేసి వైద్య చికిత్సలు అందించాలని కోరారు. ఓరల్ క్యాన్సర్స్ గుర్తించి సకాలంలో చికిత్స జరిగేలా చూడాలని చెప్పారు. అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అన్నిటిని అమలు చేసి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా చేయాలని సూచించారు. హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మధు సిబ్బంది పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

### సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ డిమాండ్



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : కేశంపేట: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023–2024 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికే "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం కింద రూ. 12,000 అందజేస్తామని ప్రకటించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామ సభల ద్వారా కూడా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు హామీల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని మధుసూదన్ గౌడ్ డిమాండ్ చేశారు.


## దగ్ధమైన సబ్ స్టేషన్ తనిఖీ..

### -మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22.కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి లోని సిరిసిల్ల రోడ్లు గల 33/11కేవీ సబ్ స్టేషన్ లో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫారంలో సాంకేతిక సమస్యలతో ఒకసారిగా పేలుడు సంభవించడంతో భారీగా మంటలు చెలరేగడంతో ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా స్థలానికి చేరుకొని పరిశీలించి మాట్లాడుతూ,విషయాన్ని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్తాము,త్వరలోనే దీని గురించి చర్చిస్తామని జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఆర్.వో గోపాల్ రెడ్డి, అశోక్ కుమార్ చీఫ్ ఇంజనీర్ (ఎం ఆర్ టి) వరంగల్.శ్రవణ్ కుమార్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కామారెడ్డి జిల్లా బి. ఎన్.కి చక్రవర్తి డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి .కిరణ్ చైతన్య అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి టౌన్విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



ఇబ్రహీంపట్నం జనవరి 22 (తెలంగాణ పత్రిక):–ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో నేడు ఉదయం 10 గంటలకు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు,మాజీప్రజాప్రతినిధులు,కౌన్సిలర్లు,పి ఎసి ఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## అకస్మాత్తుగా రోడ్ పైన పడిపోయిన చెట్టును తొలగించిన ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22: సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో గ్లామర్ సర్కిల్ వద్ద ఒక చెట్టు అకస్మాత్తుగా రోడ్ పైన పడిపోయి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగగా విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మరియు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కట్టర్ సహాయంతో చెట్టును కట్ చేయించి ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తొలగించారు, ఇట్టి సందర్భముగా ట్రాఫిక్ పోలీసును ప్రజలు అభినందించినారు.

## గ్రామసభలో గందరగోళం ఉద్రిక్తత



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:22( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభ గందరగోళంగా మారింది. గ్రామసభ వద్దకు వచ్చిన ప్రజలు గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించలేదని, మళ్లీ ప్రజాపాలన కార్యక్రమం పేరిట కాలయాపన ఎందుకని అధికారులను ప్రశ్నించారు. టెంట్ను పీకేసి, కుర్చీలు ఎత్తేయడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకుంది.

## తిమ్మాపూర్ గ్రామంలో గ్రామసభ బహిష్కరించిన గ్రామస్థులు



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:22( తెలంగాణ దినపత్రిక )కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభను గ్రామస్థులు బహిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదంటూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీ నియామకం



వీర్నపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,22) రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం, ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది. వీర్నపల్లి మండల అధ్యక్షుడుగా పరమల్ల మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులుగా శీర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల సంతోష్, నియమిస్తూ ఈ రోజు నియామక పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్, అర్బన్ మండల కార్యదర్శి సామల రమేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22:ఐదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన నవీపేట పోలీస్? స్టేషన్? పరిధిలో చోటు చేసుకున్నట్లు సమాచారం. నవీపేటకు చెందిన ఓ బాలిక మంగళవారం సాయంత్రం ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో ఇద్దరు మైనర్లు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలిసింది. బాలిక కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సమాచారం.



# అర్హులైన అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### - భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 22అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని భువనగిరి జిల్లా శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం భువనగిరి మండలం అనంతారం లో నిర్వహించిన ప్రజా పాలన జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నందున ఆయా పథకాల క్రింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమస్యలను చదివి వినిపించారు.గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారుఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక



సంవత్సరంలోకనీసం 20రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.ప్రజా పాలన గ్రామ సభ లో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు.కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

### -సత్తెమ్మ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు- మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు






తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 22:వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన పత్తిపాటి సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆమనగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం నాడు శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు సత్తెమ్మ పెద్దకర్మలో పాల్గొని ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు పత్తిపాటి స్వరాజలక్ష్మి వేములపల్లి వ2ండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు, మాజీ మండల యూత్ అధ్యక్షులు పేరుమళ్ళ నగేష్, ఆమనగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్,మాజీ కాంగ్రెస్ పార్టీ వార్డ్ నెంబర్ మెరుగు వెంకన్న,సీనియర్ నాయకులు బిక్ష మాచారి,నార్ల అజయ్, మాజీ వార్డ్ నెంబర్ పటేల్ ఎంకన్న, కోల జానకి రాములు, సూర్యసేన రిపోర్టర్ వంగాల వెంకటేష్, కుంచం రమేష్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారంలోనే కాకుండా సేవలోను ముందుంటాం




సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22:ప్రమాదవశాత్తు గాయపడి తేరుకున్న బట్టల వ్యాపారినికి ఆర్థిక సాయం అందజేసిన సూర్యాపేట పట్టణ ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ రూ 37500ల ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, పట్టణ ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తాము బట్టల వ్యాపారం లోనే కాదు సేవలోనూ ముందుంటామని మాలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకునేందుకు వెనుకాడమని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్, పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్ లు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బట్టల వ్యాపారి సంగిశెట్టి ఉమా పట్టణంలోని ప్రధాన రహదారిపై కనకదుర్గ క్లాత్ స్టోర్స్ నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మెడకు గాయమై కోమాలోకి వెళ్ళింది. ఇటీవల ఆమె తేరుకొని బట్టల షాపు ను కోల్పోయి ఆర్థికంగా చితికిపోయి కొత్త బస్టాండ్ రహదారిపై పూల బండి నిర్వహిస్తుంది. దీంతో విషయం తెలుసుకున్న పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ గండూరి కృపాకర్ జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్ గారికి విషయం తెలియజేయ డంతో బట్టల వ్యాపారులంతా కలసి 37,500 రూపాయలను సేకరించారు. అట్టి ఆర్థిక సహాయాన్ని బుధవారం బాధితురాలు సంగిశెట్టి ఉమ కు అందజేసే మాట్లాడారు. బట్టల వ్యాపారం నిర్వహిస్తూ ప్రమాదానికి గురై ఆర్థికంగా నష్టపోయిన ఉమ కుటుంబాన్ని ఆదుకునేందుకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. క్లాత్ మర్చంట్స్ వ్యాపారులంతా వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా దృక్పథంతో ఆలోచించి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు శింగిరికొండ ప్రదీప్, అనంతుల రాజేశ్వర్, మొరిశెట్టి కోటేశ్వర్ రావు, ఎలగందుల సుదర్శన్, ఎల గందుల వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల చంద్రశేఖర్, గుంటి మధుసూదన్ రావు, గంచి మహేందర్, పెండెం రామ్మూర్తి, దాసరి రమేష్, చెరుకు కరుణాకర్, పారెపల్లి సంధ్యారాణి, అరుణ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలి

# అందరూ కలిసిమెలిసి జీవించడం సూర్యాపేట సంస్కృతి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22:సూర్యాపేట పోరాటాల పురిటిగడ్డ ఇక్కడ వ్యాపారులు ఉద్యమాలలో పాల్గొని తిరుగుబాటు చేసిన చరిత్ర ఉంది అభివృద్ధి లో అందరూ భాగస్వామ్య లు కావాలని, సూర్యాపేట పట్టణంలో శాంతియుత వాతావరణంలో ఇప్పటి మాదిరిగానే ప్రజలు మున్ముందు కూడ అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పోరాటాల గడ్డ అని, ఇక్కడ వ్యాపారులు కూడ పోరాటాలలో పాల్గొన్న చరిత్ర వుందని, ఆ చైతన్యంతోనే దళిత మహిళను మున్సిపల్ చైర్మన్ గా నియమించామని అన్నారు. గతంలో సద్దల చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేసుకున్నామని, పుల్లారెడ్డి చెరువు వద్ద పనులు పూర్తి కాలేదని, అలాగే నల్లచెరువు వద్ద కూడ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేయడానికి సూర్యాపేట ఎమ్మెల్యే గా తనవంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే మున్సిపాలిటీ కి జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు. వాడివేడిగా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంపట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరా ను మెరుగు పరచాలని, పేదలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, అనేక మార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్ లు, కౌన్సిలర్ లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.



## సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ డే సంబరాలు..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 22: ఆర్మూర్ పట్టణంలోనీ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో స్వాగత సంబరాలలో భాగంగా కళాశాల డైరెక్టర్ %ఁ% ప్రిన్సిపల్ కొయ్యల నవీన్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకొని మనం పెరిగే కొద్దీ మన అలవాట్లను మార్చుకోవాలని మరియు సమాజంలో గురువులకు గొప్ప స్థానం ఉంది. కానీ నేటి సమాజంలో గురువులకు మీరు ఆ స్థానాన్ని మీరు అగౌరవ పరచకుండా మీ గురువులకు మంచి గుర్తింపు తేవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ నవీన్ యాదవ్, పరిపాలన అధికారి రాకేష్ మరియు కళాశాల అధ్యాపకులు బాలరాజు, రజనీకాంత్, అర్చన, అరవింద, రజిత, పూజిత, నవనీత, నిఖిత, అపూర్వ, ప్రమోద్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన నిరుపేద గుండె ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 22 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం బరిగెలగూడెం కాలనీకి చెందిన ఎర్రోల్ల బాలనర్సు అనే వ్యక్తి గత వారం రోజులుగా హైబిపి తో హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు అతనికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు ఆర్థిక ఇబ్బంది వల్ల కార్పొరేట్ హాస్పిటల్ లలో చూపించుకోలేక ఒక నిండు ప్రాణాన్ని కోల్పోయారు అంటూ స్థానికులు కన్నీటి పర్వతం అయ్యారు చిన్న కూతురు తలకొరివి పెట్టడం చూస్తూ కాలనీవాసులు శోకసముద్రంలో మునిగిపోయారు వీరి కుటుంబానికి ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు

## ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొన్న తాటి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 22 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డి పల్లి మండలం తొట్టిపంపు గ్రామంలో ఊకె ముక్తేశ్వరావు అన్న కుమార్తెలు మేఘన,అక్షిత,రిసత ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో చెల్లా రమేష్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## రసవత్తంగా సాగిన కోడూర్ ప్రజాపాలన గ్రామ సభ

### గ్రామ ప్రత్యేక అధికారి ఎక్కడ..?

### కోడూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణా







తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 22)

ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలము రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభ సమావేశాలు రాయికోడ్ మండలంలో మొదటి రోజు సాజావుగా సాగాయి రెండవ రోజున మండల కేద్రమైన కోడూర్ గ్రామంలో జరిగిన గ్రామ సభ రసవత్తరంగా సాగింది ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమానికి కోడూర్ గ్రామానికి ప్రత్యేక అధికారి మండల డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్ ను నియమంచారు కదా మా గ్రామ ప్రత్యేక అధికారి ఎక్కడ అని కోడూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కృష్ణా ఎంపీడీవో షరీఫ్ ను ప్రశ్నించారు దానికి మి గ్రామ ప్రత్యేక అధికారి రాలేరు అని బదులిచ్చారు

# కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ ను సందర్శించిన మంత్రులు...





జగిత్యాల జనవరి 22(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి) కథలాపూర్ మండలంలోని కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ ను నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. ప్రాజెక్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ మంత్రులు తిలకించారు. ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలు మరియు ధర్నాలను మంత్రులకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ వివరించారు.

ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని చెప్పామని అందుకు తగ్గట్లుగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టు ను సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కథలపూర్, మేడిపల్లి మరియు భీమారం మండలాల్లోని 43 వేల ఎకరాలు సాగునీరు అందుతుందని చెప్పారు. గతంలో పాలకులు 204 కొట్లతో భూమి పూజ నిర్వహించి ప్రాజెక్ట్ ను ఏ మాత్రం కూడా పట్టించుకోలేదని, రెండు సంవత్సరాలు గడిచిన తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు.

కేవలం ఎన్నికలలో నన్ను ఒడగొట్టానికి మాత్రమే శంకుస్థాపన చేశారని హెద్దేవా చేశారు. 2020 సంవత్సరం నుండి నేను మరియు ఈ ప్రాంత నాయకులు అనేక రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పిసిసి హోదాలో రేవంత్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతా కూడా వచ్చి ఈ ప్రాంత ప్రజలకు సంఘీభావం తెలియజేశారన్నారు. మరో నాలుగు నెలల్లో ప్రా జెక్టులో నీరు ఆగే విధంగా నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయిస్తాం

### -మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి



మంచాల జనవరి 22(తెలంగాణ పత్రిక):-అర్హులైన వారందరికీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరు గ్యారంటీ ల సంక్షేమ పథకాలు మంజూరు చేయిస్తాం అని మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి అన్నారు.బుధవారం మంచాల మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ ఆరుట్ల,కాగజ్ ఘట్ గ్రామంలో జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అమలు జరిగేలా చూస్తాం అని అన్నారు.ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హులైన లబ్ధి దారులను గుర్తించి ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేయటానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని,ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషిచేస్తాం అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల మండలం తహశీల్దార్ ప్రసాద్ రావ్,ఎంపీడీవో బాల శంకర్,గ్రామ కార్యదర్శులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న పాఠశాల పూర్వ విద్యార్థి మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పూర్వ విద్యార్థి సహకారం



జగిత్యాల జనవరి 22(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి) : రాయికల్ మండలం భూపతిపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన త్రాగు నీటి సౌకర్యంకై పూర్వ విద్యార్థి తన స్వంత ఊరిలోని పాఠశాలలో తన వంతుగా సహాయం చేయాలి భూపతిపూర్ వాసి అమెరికాలో ఉంటున్నటువంటి పునుగోటి భరత్ రావు వారి తండ్రి భాస్కర్ రావు జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా సహాయం చేయాలి అనే మానవతా దృక్పథంతో విధ్యార్తులకై 32000/- ముప్పై రెండు వేలతో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా పునుగోటీ భరత్ రావు ని ప్రధానోపాధ్యాయుడు తిరుక్కోవెల వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుర్రం మారుతి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, పాఠశాల యాజమాన్య కమిటీ మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, మరియు గ్రామ ప్రజలు అభినందించారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా

# కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది

### మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి




తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 22, మీడియా ద్వారా మాట్లాడుతూ ,తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని.తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీల ను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విధ్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలులి చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి కోరారు.

# జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి పటిష్ట పోలీస్ భద్రతా ఏర్పాట్లు

### - 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ-సోదరభావంతో ఉర్సు ఉత్సవాలు జరుపుకోవాలి-సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో 24వ తేదీన నిర్వహించనున్న జానపాహడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఉత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. దర్గాను సందర్శించి ప్రార్ధనలో పాల్గొన్నారు.ప్రజలు సోదరభావంతో కలిసి మెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరారు. దర్గా పరిసరాలు, క్యూ లైన్స్, బారికెడ్స్ ఏర్పాటు,వాహనాల పార్కింగ్ స్థలాలు, ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలను ఎస్పీ పరిశీలించారు. ఉత్సవ ప్రాంతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు వాహనాల రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసుల సూచన మేరకు వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని రోడ్ల పక్కన వాహనాలు నిలిపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని స్థానిక డీస్పీ , సీఐలను ఆదేశించారు. ఎస్పి వెంట డీస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమంద రాజు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, స్థానిక ఎస్ఐ,వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమూద్, ముజావర్ సయ్యద్ జాని మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

# ఉపాధిహామీ కూలీలకేనా... ? మాకు లేదా..!?

### - భూమిలేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మా ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలి

### - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ డిమాండ్



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 22 (తెలంగాణ పత్రిక ):ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడేమో ఉపాధి హామీ కూలీలకు మాత్రమే ఇస్తారని ప్రచారం చేయటం మోసపూరితమని ప్రభుత్వంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముమ్మాటికీ ఇది మోసపూరిత వాగ్దానం అని ఎందుకంటే పట్టణాల్లో నివసించే అడ్డ మీద కూలీలు ప్రతి రోజు పల్లెల్లోకి వెళ్లి వందలాది మంది వ్యవసాయ కూలి పనులు చేస్తున్నారు. అలాంటి వారికి ఈ స్కీమ్ ఎందుకు వర్తించదు అని ఆగ్రహం వ్యక్తం చేసారు.వెంటనే పట్టణాల్లో నివసించే కుటుంబాలకు కూడా 12 వేల రూ ఇచ్చే విధంగా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని లేని యెడల వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా వున్నాం అని తెలిపారు.

# శంషాబాద్ మునిసిపల్ పరిధిలో ప్రజా పాలన వార్డు సభలు

### - ఇంద్ర రెడ్డి కాలనీ రాళ్లగూడ చిన్న గోల్కొండలో నిర్వహణ-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు-శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో:శంషాబాద్ మునిసిపల్ పరిధిలోని 14వ వార్డ్ ఇంద్ర రెడ్డి కాలనీ మరియు రాళ్లగూడ చిన్న గోల్కొండలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన వార్డు సభలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మరియు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించబడతాయన్నా రు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గృహాలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించేందుకు, ప్రజల సమస్యలను గమనించి వాటిని పరిష్కరించేందుకు చర్చలు నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ, ప్రభుత్వ సహాయం కోరారు. ఈ కార్యక్రమాలు ప్రజల నుంచి మంచి స్పందనను పొందాయి, ఈ కార్యక్రమాల ద్వారా ప్రజా పాలన ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు నాయకులు తెలిపారు.

# గ్రామాల్లో కొనసాగుతున్న గ్రామసభలు..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 22: సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక,కొత్త దరఖాస్తుల స్వీకరణ కోసం నిర్వహిస్తున్న గ్రామసభలు కొనసాగుతున్నాయి.బుధవారం మండలంలోని మీట్యా తండ,పెద్దతండ (సీ.ఎం),పాత తండ, తార్సింగ్ తండా లలో జరిగాయి. మీట్యా తండా లో పూర్తిస్థాయి లబ్ధిదారుల జాబితా బదులు కొన్ని పేర్లే ఉన్న జాబితా పొరపాటున తీసుకురావడంతో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని తండావాసులు నిడదీశారు.అనంతరం సంబంధిత జాబితా తీసుకురావడంతో నిలదీత సద్దుమణిగింది,ప్రజలు అధికారులను నిలదీశారు.మీట్యా తండాలో తాసిల్దార్ రవి,స్పెషలాఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమ, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సత్య నారాయణ, ఆయా గ్రామాలలో సంబంధిత అధికారులు స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు,ఏ ఈ ఓ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామసభలు అంతంత మాత్రం గాని జరుగుతున్నాయి

### సిపిఎం కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 22 (తెలంగాణ పత్రిక):బూర్గంపాడు మండలంలో నకిరి పేట గ్రామ సభలో బూర్గంపాడు తాసిల్దార్ పాల్గొని లబ్ధిదారుల లిస్టు చదివి గ్రామ సభని ముగియటం అనేది జరుగుతుంది ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్ని కూడా వారి దరఖాస్తులు తీసుకున్నంత టైం కూడా ఇవ్వటం లేదు ఒక గంటలోనే గ్రామ సభలు జరుపుతున్నారు లబ్ధిదారులు యొక్క లిస్టు వచ్చిన పేర్లు ఎటువంటి ఆధారాలు ఇవ్వకుండానే వెనుతిరిగి పోతున్న అధికారులని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాసిల్దార్ ముహజాద్ లబ్ధిదారులకి ఎటువంటి రిసిప్ట్ గాని ఇవ్వలేదు

మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండానే గ్రామ సభలు ముగిస్తున్న అధికారులు వాస్తవానికి లబ్ధిదారులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉపాధి పని భూమి లింకు పెట్టి లబ్ధిదారులకు ఇస్తామని చెప్పటం ఇది సరైనది కాదని అన్నారు, రేషన్ కార్డులు ఎంపికైన వారికి ఎటువంటి ఆధారం లేకుండానే రిసిప్ట్ ఇవ్వకుండానే నోటితో చెప్పి ముగించారు గ్రామసభను వాస్తవానికి జాబు కార్డు ద్వారా 20 రోజులు పని 2023, 24 లో చేసిన వారికే 12000 ఇవ్వాలని సెంటు భూమి లేకుండా ఉన్న వారికి ఇవ్వాలని అన్నారు, ఉపాధి పనికి భూమికి

లింకు పెట్టి ఇవ్వటం చాలా దారుణం వాస్తవానికి భూమిలేని వారికి అందరికీ జాబ్ కార్డుతో సంబంధం లేకుండా 12000 ఇవ్వాలని కోరారు, ప్రభుత్వం ఇప్పుడు ఉపాధి పనికి భూమి లేని కుటుంబాలకి లింకు పెట్టి ఆ పథకాన్ని నీరు గారిచే విధంగా చేయటమే తప్ప

మరొకటి కాదని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంటక కృష్ణ, శాఖ కార్యదర్శి నర్సింగ్ లింగస్వామి, సభ్యులు బుర్ర ఎంకన్న ,దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన పేదలకు

# 6 గ్యారంటీలు అందేలా కృషిచేయాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 22సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో 11వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో పథకంలో భాగంగా మాట ఇచ్చిన ప్రభుత్వం మడమతిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పెన్నిధి ఉత్తమన్న సహకారంతో ప్రతి పేదవాడికి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాఈ పథకాలను ప్రజాపాలన ద్వారా గౌరవనీయులు ఈ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అన్ని అందబోతున్నా దానిలో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో వార్డు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ సభా అధ్యక్ష వహించిన 11వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అపర భగీరథుడు నియోజకవర్గ అభివృద్ధికెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 11వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చినారు 11వ వార్డు ప్రజలకు మరియు మున్సిపాలిటీ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంపత్ రెడ్డి వార్డ్ ఆఫీసర్ చాముండేశ్వరి రంగారావు నరసింహారావు మల్లేష్ రామకృష్ణ ఏఈఓ ప్రణయ్ కుమార్ తదితర అధికారులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు గల్లా వెంకటేశ్వర్లు అట్లూరి హరిబాబు దేవర అనిత ప్రభాకర్ రెడ్డి ఎడవల్లి వీరబాబు మేళ్లచెరువు ముక్కంటి మీసాల శరత్ సోమపంగు వీరబాబు కందుకూరి రాము పల్లె క్రాంతి కుమార్ మరియు ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.